www.ninadam.co.in
తెలుగు దినపత్రిక
# నినాదం
ANDHRAPRADESH
నిఖార్సైన జర్నలిజం
సోమవారం 3- 2 - 2025 | సంపుటి : 21 | సంచిక : 137
Published from Vijayawada Circulated from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam
పేజీలు : 12 + 8
వెల : రూ. 7/-



## చిన్నారుల మిస్సింగ్ కేసు..

6 గంటల్లోనే ఛేదించిన పోలీసులు

02

ఏపీలో రోడ్డెక్కిన

# రిజిస్ట్రేషన్లు..!

### ఛాయ్ హెూటల్‌లో కూర్చొని దస్తావేజులపై సంతకాలు చేసిన సబ్ రిజిస్ట్రార్

**ఛాయ్ హెూటల్‌లో కూర్చొని భూముల రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన ఫైళ్లపై సబ్ రిజిస్ట్రార్ సంతకాలు చేయడం ఇప్పుడు ఏపీలో దుమారం రేపుతోంది. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళ్తే..**

**శ్రీసత్యసాయి జిల్లా, (నినాదం):** ఏపీలోని భూముల మార్కెట్ విలువను రాష్ట్ర ప్రభుత్వం సవరించింది. ఆ విలువ శనివారం నుంచి అమల్లోకి వచ్చింది. ఈ నేపథ్యంలో కొత్త విలువ అమలులోకి రాకముందే రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని పెద్దసంఖ్యలో క్రయవిక్రయదారులు రిజిస్ట్రేషన్ ఆఫీసులకు రావడం మొదలుపెట్టారు. ఈ క్రమంలోనే దళారులతో కుమ్మక్కై ఎక్కువ మొత్తంలో రిజిస్ట్రేషన్లు చేసేందుకు శ్రీసత్యసాయి జిల్లా కదిరి రిజిస్ట్రార్ శ్రీనివాసులు ప్లాన్ చేసుకున్నారు. ఈ క్రమంలో కొత్త విలువలు అమల్లోకి రావడానికి ఒక్క రోజు ముందు అంటే శుక్రవారం రిజిస్ట్రార్ శ్రీనివాసులు సెలవు పెట్టారు. ఆఫీసుకు రాకుండా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీ సమీపంలో ఉన్న ఓ ఛాయ్ కొట్టులో తన దుకాణాన్ని తెరిచారు. దళారులతో కలిసి వచ్చిన అర్జీదారులను ఛాయ్ హెూటల్‌కు పిలిపించుకుని అక్కడే దస్తావేజులపై సంతకాలు చేశారు. ఇది గమనించిన స్థానికులు ఈ తతంగాన్ని వీడియో తీసి సోషల్‌మీడియాలో పోస్టు చేశారు. దీంతో ఈ వీడియో వైరల్‌గా మారింది. ఈ నిర్వాకంపై వివరణ కోరేందుకు మీడియా ప్రతినిధులు ప్రయత్నించగా.. సబ్ రిజిస్ట్రార్ శ్రీనివాసులు అందుబాటులోకి రాలేదు.



# నువ్వు అడవి దొంగ..



### పెద్దిరెడ్డిపై నాగబాబు సంచలన వ్యాఖ్యలు

త్వరలో వైసీపీ ఖాళీ... తిరుపతిలో చెరువులు ఆక్రమించారని ఆరోపణ

**అవినీతి చేసిన వైసీపీ నేతలను జైలుకు పంపిస్తామని జనసేన అగ్రనేత నాగబాబు హెచ్చరించారు. వైసీపీ ఖాళీ అయిపోతోంది.. వచ్చే ఎన్నికల్లోపు ఆ పార్టీలో ఎవరూ ఉండరని నాగబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై జనసేన అగ్రనేత నాగబాబు సంచలన ఆరోపణలు చేశారు. పెద్దిరెడ్డి రూ.2 లక్షల కోట్ల అక్రమాస్తులు సంపాదించారని ఆరోపించారు.అడవి దొంగ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అని ఆరోపించారు.**

-చిత్తూరు, (నినాదం)

పెద్దిరెడ్డి రూ.2 లక్షల కోట్ల అక్రమాస్తులు సంపాదించారని విమర్శించారు. అసెంబ్లీకి రాని పెద్దిరెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.తిరుపతిలో చెరువులు ఆక్రమించారని ఆరోపించారు. చిత్తూరు జిల్లాలోని పుంగనూరు నియోజకవర్గం సోమల దగ్గర ఆదివారం "జనంలోకి జనసేన" పేరిట జనసేన భారీ బహిరంగ సభ నిర్వహించింది. ఈసభలో నాగబాబు పాల్గొని వైసీపీ, పెద్దిరెడ్డిపై షాకింగ్ కామెంట్స్ చేశారు. అవినీతి చేసిన వైసీపీ నేతలను జైలుకు పంపిస్తామని నాగబాబు హెచ్చరించారు. వైసీపీ ఖాళీ అయిపోతోంది.. వచ్చే ఎన్నికల్లోపు వైసీపీలో ఎవరూ ఉండరని నాగబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు.

**పెద్దిరెడ్డి వారిని బెదిరించారు..**

"పెద్దిరెడ్డిని ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపిస్తే అసెంబ్లీకి ఎందుకు రాలేదు. పెద్దిరెడ్డి ఎమ్మెల్యే పదవికి వెంటనే రాజీనామా చేయాలి. జగన్ రెడ్డితో పాటు 11మంది వైసీపీ

➤ 2వ పేజిలో..



## ఏ ఒక్క మురికివాడను కూల్చం: మోదీ

-న్యూఢిల్లీ, (నినాదం)

అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తే ఢిల్లీలోని ఒక్క మురికివాడను కూడా కూల్చమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భరోసా ఇచ్చారు. బీజేపీ అధికారంలోకి వస్తే మురికివాడలను లక్ష్యంగా చేసుకుందంటూ ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ చేసిన ఆరోపణలను ప్రధాని కొట్టివేశారు. ఒక్క మురికివాడను కూడా తాము కూల్చే ప్రసక్తి లేదన్నారు. ఆప్ తమ ప్రకటనతో ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని, తాము ప్రచారం కోసం ప్రకటనలు చేయమని, చేసిన వాగ్దానాలను నిలబెట్టుకునేందుకు బడ్జెట్‌లో వెసులుబాట్లు కల్పిస్తామని ఢిల్లీలోని ఆర్కే పురంలో ఆదివారంనాడు జరిగిన ర్యాలీలో మోదీ పేర్కొన్నారు.

తెలుగు బిడ్డ సంచలనం..

వరల్డ్ కప్ విన్నర్‌గా

# భారత్



U19 Women's T20 World Cup:

క్రికెట్‌లో భారత్ సూపర్‌పవర్ అని మరోమారు రుజువైంది. తిరుగులేని శక్తిగా ఇంటర్నేషనల్ క్రికెట్‌లో రచ్చ చేస్తోంది టీమిండియా. తాజా విజయంతో మన బలం మరింత పెరిగింది. భారత అమ్మాయిలు అద్భుతం చేసి చూపించారు. అండర్ 19 టీ20 పపంచ కప్ విజేతగా భారత్ ఆవిర్భవించింది. ఫైనల్ ఫైట్‌లో సౌతాఫ్రికా నిర్దేశించిన 83 పరుగుల లక్ష్యాన్ని కేవలం ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి చేజ్ చేసింది. తెలుగు బిడ్డ గొంగడి త్రిష బ్యాటింగ్‌లో 44 పరుగులు అద్వితీయ ఇన్నింగ్స్ ఆడటమే గాక బౌలింగ్‌లో 15 పరుగులు ఇచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టి సంచలన ప్రదర్శన చేసింది. భారత్ చాంపియన్‌గా నిలవడంలో త్రిష కీలక పాత్ర పోషించింది. దీంతో అంతా ఆమెను మెచ్చుకుంటున్నారు. సూపర్బ్‌గా ఆడావని ప్రశంసిస్తున్నారు. ఇదీ టీమిండియా రేంజ్ అని సోషల్ మీడియాలో నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

# చిన్నారులపై చిత్రహింసలు


### వీరిని ఏం చేయాలో మీరే చెప్పండి..

కూతురికి అట్లకాడతో వాతలు..ఒకరు .. గాయాలపై కారం చల్లి మరొకరు

**అమరావతి:**

చిన్నారులపై దాడులు పెరిగిపోతున్నాయి. ఓ పక్కన కామాంధుల చేతుల్లో లైంగిక దాడులకు బలవుతుండగా.. మరోపక్క కుటుంబసభ్యులే చిత్రహింసలకు గురి చేస్తున్నారు. ఇప్పటికే బాలల రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చట్టాలు తీసుకువచ్చినా సమాజంలో మాత్రం మార్పు కనిపించడం లేదు. కోపంతో ఒకరు, వివాహేతర సంబంధాలతో మరొకరు ఇలా తమ పిల్లలనే చిత్రహింసలకు గురి చేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో వారి ప్రాణాలను సైతం తీసేస్తున్నారు. తాజాగా పల్నాడు, ఏలూరు జిల్లాలో అలాంటి హృదయవిదారకర ఘటనలు కలకలం సృష్టిస్తున్నాయి.

### కూతురికి అట్లకాడతో వాతలు..



పల్నాడు జిల్లా సత్తెనపల్లి రైల్వే స్టేషన్ దగ్గర నివాసం ఉంటున్న మాధవికి నాలుగేళ్ల క్రితం భర్త చనిపోయాడు. ఆమెకు ఆరేళ్ల కుమార్తె ఉంది. శివ పార్వతి అనే మహిళ ఇంట్లో అద్దెకు ఉంటుంది. ఈ నేపథ్యంలో మాధవి ఓ వ్యక్తితో వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తుండగా ఆమెకు శివపార్వతి సహకరిస్తుంది. వివాహేతర సంబంధానికి బిడ్డ అడ్డు వస్తుందని భావించిన మాధవి శివ పార్వతి ఇద్దరు బాలికను చిత్రహింసలకు గురి చేస్తున్నారు. ఐదు రోజులుగా అన్నం పెట్టకుండా అట్లకాడతో తల్లి మాధవి బాలిక శరీరం పై వాతలు పెట్టింది. అన్నం లేక కాలిన గాయాలతో ఉన్న బాలిక ఆకలిని తట్టుకోలేక పక్కింటి వారు పడేసిన అన్న ఎరుకొని తింటుంది.

### గాయాలపై కారం చల్లి



ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలోనూ మరో దారుణ ఘటన వెలుగు చూసింది. ఓ చిన్నారిపై మారుతండ్రి విచక్షణారహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. కొన్ని నెలలుగా బాలుడిపై దాడి చేస్తున్న నిందితుడు గాయాలపై కారం చల్లి చిన్నారిని చిత్రహింసలకు గురి చేస్తున్నాడు. ప్రతి చిన్న విషయానికి కొడుతూ ఒళ్లంతా వాతలు తేలి రక్తమ్మెచ్చేలా దాడి చేస్తున్నాడు. తాజాగా ఆదివారం ఉదయం సైతం బాలుడిపై దాడి చేశాడు

➤ 2వ పేజిలో..





## ఈసీకి రోజా ట్వీట్

తిరుపతిలో రేపు ఎన్నికలు..



Roja Tweet

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ప్రధాన అధికారి నీలమ్ సాహ్నికి రోజా ట్వీట్ చేశారు. తిరుపతి నగర పాలక సంస్థ ఉప మేయర్ ఎన్నికలు ఈ నెల 3న జరగుతున్నాయని, వైసీపీ అభ్యర్థి శేఖర్ రెడ్డిని మున్సిపల్ సిబ్బంది భయభ్రాంతులకు గురి చేసేలా వ్యవహరిస్తున్నారని తెలిపారు. పై స్థాయి అధికారుల ప్రమేయం లేకుండా కింది స్థాయి సిబ్బంది అలా వ్యవహరించలేదని తెలిపారు. ఈ పరిణామం ప్రజ్వామ్యానికి గొడ్డలి పెట్టు అని, ఒక పార్టీ కున్న హక్కును కోల్పోవడమే అవుతుందని రోజా అభిప్రాయం వ్యక్తం చేశారు.

➤ 2లో..

## చివరకు ప్రాణం తీసుకున్నాడు!



**విజయనగరం, (నినాదం):** పక్కింటి యువతి స్నానం చేస్తుండగా ఓ యువకుడు వీడియో తీయడం పెను విషాదానికి దారి తీసింది. తనను వీడియో తీయడం గమనించిన యువతి.. కుటుంబసభ్యులకు చెప్పడంతో సదరు యువకుడిని చితకబాదారు. అతన్ని ఇంట్లోనే బంధించారు. దీంతో పరువు పోయిందని భావించిన సదరు యువకుడు అదే ఇంట్లో కేబుల్ వైర్లతో ఉరేసుకున్నాడు. ఏపీలోని విశాఖలో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది.

➤ 2వ పేజిలో..

బీజేపీ గెలుపు కోసం

## హస్తినలో సీఎం ప్రచారం

టీడీపీ ఎంపీలు, ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు



**న్యూఢిల్లీ, (నినాదం):** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం ఎంపీలు, ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు పాల్గొన్నారు. షాద్రా బీజేపీ అభ్యర్థి సంజయ్ గోయల్‌కు మద్దతుగా బీజేపీ బహిరంగ సభలో చంద్రబాబు, కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, మాజీ కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్, ఏపీ బీజేపీ నేతలు మాధవ్, విష్ణు వర్ధన్ రెడ్డి, రమేష్ నాయుడు పాల్గొన్నారు. చంద్రబాబు ఎన్నికల ర్యాలీకి భారీగా ఢిల్లీలోని తెలుగు ప్రజలు తరలివచ్చారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని ఢిల్లీలోని తెలుగు ప్రజలకు చంద్రబాబు పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడు కాళ్లు మొక్కి షాద్రా బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్ గోయల్ ఆశీర్వాదం తీసుకున్నారు. తెలుగులో కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ మాట్లాడారు. సీఎం చంద్రబాబు నాయుడుకు స్వాగతం పలికారు. తెలుగు ప్రజల హృదయాల్లో చంద్రబాబు నిలిచిపోయారని కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ అన్నారు.

జగన్ చేసిన పాపం..

## రాష్ట్రానికి శాపం



**అమరావతి, (నినాదం):** డబుల్ ఇంజన్ సర్కార్ వల్లే రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్ట్, స్టీల్ ప్లాంట్, జల జీవన్ మిషన్ పొడిగింపు తదితర ప్రయోజనాలు రాష్ట్రా నికి కలిగాయని ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఆదివారం అమరావతిలో మంత్రి నిమ్మల రామానాయుడు విలేకర్లతో మాట్లాడుతూ.. గతంలో పోలవరం ప్రాజెక్టులో ఎప్పుడూ లేని పేజ్-1, పేజ్-2 లు లేవనీ.. కానీ 2019 అనంతరం గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీసుకురావడం ద్వారా తీవ్రమైన తప్పిదం చేశారని విమర్శించారు. పోలవరం ప్రాజెక్ట్ చరిత్రలో 41.15 మీటర్లు.. 45.72 మీటర్లు అంటూ రెండు పేజ్‌లను కేంద్రానికి పంపి వైస్ జగన్ చేసిన పాపం నేడు రాష్ట్రానికి శాపంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

➤ 2వ పేజిలో..

## బడ్జెట్‌పై నమ్మకం ఉంది


### బడ్జెట్‌పై వరుస ట్వీట్లు..

voice



ఇటీవలే రాజ్యసభ సభ్యత్వానికి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా చేసిన విజయసాయి రెడ్డి కేంద్ర బడ్జెట్ పై వరుస ట్వీట్లు పెడుతున్నారు. కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ 2025 సంవత్సరానికి సంబంధించి కేంద్ర బడ్జెట్‌ను పార్లమెంట్లో ప్రవేశ పెట్టారు. దీనిపై ట్విట్టర్ వేదికగా స్పందిస్తున్న మాజీ ఎంపీ కేంద్రంపై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన 2025 బడ్జెట్‌పై తనకు నమ్మకం ఉందని, సాధారణ పౌరుల ఆర్థిక భద్రతను బలోపేతం చేయడమే కాకుండా, దేశ ఆర్థిక వ్యవస్థను కొత్త శిఖరాలకు తీసుకెళ్లడంలో కూడా బడ్జెట్ సహాయపడుతుందని తెలిపారు.

### షర్మిలతో విజయసాయిరెడ్డి భేటీ!



ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో విజయసాయిరెడ్డి వ్యవహారశైలీ ఇప్పుడు హాట్ టాపిక్గా మారింది. మాజీ సీఎం, వైసీపీ అధ్యక్షుడు వైఎస్. జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడైన విజయసాయిరెడ్డి తాజాగా కాంగ్రెస్ ఏపీ అధ్యక్షురాలు షర్మిలతో భేటీ అయిన వ్యవహారం ఏపీ రాజకీయాల్లో వైరల్‌గా మారింది. ఇటీవల రాజకీయాల నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించి, రాజ్యసభ పదవికి రాజీనామా చేసి..అనంతరం వైసీపీ పార్టీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేసి వ్యవసాయం చేసుకుంటానని ప్రకటించిన విజయసాయిరెడ్డి అనూహ్యంగా వైఎస్.షర్మిలతో భేటీ కావడం ఏపీ రాజకీయాల్లో..ముఖ్యంగా వైసీపీ శ్రేణుల్లో చర్చనీయాంశమైంది.

➤ 2లో..



## ఏపీలో అంతుచిక్కని వైరస్..

### లక్షల్లో కోళ్లు మృతి

-అమరావతి, (నినాదం)

ఏపీలో కోళ్లకు అంతుచిక్కని వైరస్ కలవరపెడుతున్నది. సాయంత్రానికి ఆరోగ్యంగా కనిపించే కోళ్లు.. ఉదయం వరకు అనారోగ్యంతో మృత్యువాతపడుతున్నాయి. అలా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో రోజుకు వేల సంఖ్యలో కోళ్లు మృత్యువాత పడుతున్నాయి. దీంతో లక్షల రూపాయల నష్టం వస్తుందని కోళ్ల ఫారాల నిర్వాహకులు ఆందోళన చెందుతున్నారు.

వైరస్ లక్షణాలతోనే ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో రోజుకు వేల సంఖ్యలో కోళ్లు మరణిస్తున్నాయని తెలుస్తోంది. డిసెంబర్‌లోనే ఈ వైరస్ మొదలైంది. సంక్రాంతి సమయంలో అంటే జనవరి 13 వరకు ఈ వైరస్ విజృంభించింది. ఈ వైరస్ కారణంగా ఇప్పటికే 40 లక్షల కోళ్లు చనిపోయి ఉంటాయని ఒక అంచనా. దీంతో పౌల్ట్రీ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

➤ 2వ పేజిలో..

02


ముద్రగడ ఇంటిపై దాడి

## ఆ వ్యక్తి.. పిఠాపురం ఎమ్మెల్యే తాలుకా అంట..



అంబటి రాంబాబు ఫైర్

# మళ్లీ పరీక్షే..?




- విలేజ్ లెవల్ ఆఫీసర్ పోస్టుపై డైలమా
- పూర్వ వీఆర్ఏ, వీఆర్వోలు సతమతం
- వీఎల్ఏ పోస్టులు ఫుల్.. దరఖాస్తులు కరువు
- ఉద్యోగుల్లో కొత్త, పాత పోస్టుల గందరగోళం
- ఎగ్జామ్ వద్దంటున్న పలువురు సీనియర్లు
- ప్రభుత్వం ముందుకు ప్రతిపాదనలు

**కోదాడ, ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్):** ప్రభుత్వం త్వరలో అందుబాటులోకి తీసుకు రానున్న వీఆర్వో వ్యవస్థలోకి వెళ్లామా? వద్దా? అని పూర్వపు వీఆర్ఏ, వీఆర్వోలు డైలమాలో ఉన్నారు. రెవెన్యూ శాఖలోని వీఆర్వో వ్యవస్థ పునరుద్ధరణలో భాగంగా ప్రభుత్వం విలేజ్ లెవల్ ఆఫీసర్ పేరుతో పోస్టులను తెర మీదకు తీసుకొచ్చింది. దాదాపు 10,911 వీఎల్ ఏ పోస్టును భర్తీ చేయాలని సర్కార్ భావిస్తున్నది. కానీ ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో అప్లికేషన్లు రాకపోవడం గమనార్హం. అంటే ప్రభుత్వం భర్తీ చేయాలనుకుంటున్న పోస్టుల కంటే అప్లికేషన్ల తక్కువగావచ్చాయి.ఇందుకు కొత్తగా క్రియేట్ చేసిన వీఎల్ ఏ పోస్టుపై స్పష్టత, అవగాహన లేకపోవడమే కారణం అని ఉద్యోగులు చెప్తున్నారు. దీంతో గ్రామస్థాయి రెవెన్యూ అధికారులుగా వెళ్లాలో వద్దో తేల్చుకోలేక పూర్వ వీఆర్ఎలు. వీఆర్వోలు సతమతమవుతున్నారు. కొత్త పోస్టుల నియమ, నిబంధనలను కూడా ప్రభుత్వం ఇప్పటి వరకు వెల్లడించలేదు. దీంతో వీఎల్ ఏ విధులు ఏమిటీ? పే స్కేల్ వర్తిస్తుందా? ప్రమోషన్లు లభిస్తాయా? పాత సర్వీస్ కలుస్తుందా? మళ్లీ జీరో నుంచి మొదలు పెట్టాలా? అని పూర్వ వీఆర్ఓ, వీఆర్వోలు మెదళ్లలో ప్రశ్నలు తొలిచివేస్తున్నాయి. ప్రభుత్వం నుంచి ఉన్నతాధికారులకూ సరైన కమ్యూనికేషన్ లేనందున, హెచ్వోడీ స్థాయిలోని ఆఫీసర్లు కూడా వీఎల్ విధులపై స్పష్టత ఇవ్వడం లేదు. దీంతో కొత్త పోస్టుకు పోదామా? పాత పోస్టులోనే కంటిన్యూ అవుదామా? అని ఉద్యోగులు మల్లగుల్లాలు పడుతున్నారు.

**ఎగ్జామ్ వద్దని వాదన..?**

వీఆర్వో వ్యవస్థ రద్దైన సమయంలో వీఆర్ఎ, వీఆర్వోలను ఇతర శాఖల్లోకి మెర్జ్ చేశారు. డిగ్రీ, ఇంటర్, టెన్త్ క్వాలిఫికేషన్ల ప్రకారం జూనియర్ అసిస్టెంట్, రికార్డు అసిస్టెంట్. అటెండర్లు తదితర పోస్టులు కేటాయించారు. హెల్త్, ఎడ్యుకేషన్, తదితర శాఖల్లోకి ఆయా ఉద్యోగులను ఎలాంటి ఎగ్జామ్ లేకుండానే పంపించారు. కానీ ఇప్పుడు మళ్లీ తమ సొంత శాఖల్లోని తీసుకునేందుకు పరీక్ష ఎందుకని ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు. పరీక్ష లేకుండానే తమను భర్తీచేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేసుకుంటున్నారు. ఈ సమయంలో తాము పరీక్ష రాయలేమంటూ సీనియర్ ఉద్యోగు ల్లో కొందరు ప్రభుత్వానికి ప్రతిపాదన పెట్టారు. కానీసర్కార్ ఇప్పటి వరకు ఈ అంశంపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఎగ్జామ్ పెట్టేందుకే మొగ్గు చూపుతున్నట్లు సమాచారం.

**ధరఖాస్తుల లెక్క ఇలా..?**

వీఎల్ ఏ పోస్టుల భర్తీకి 11,783 అప్లి కేషన్లు రాగా, ఇందులో 2,107 దరఖా స్తులను సరైన పత్రాలు లేనందున రిజెక్ట్ చేశారు. ప్రస్తుతం 9676 అప్లికేషన్లు ప్రభుత్వం వద్ద ఉన్నాయి. వీరిలో 3534 మంది వీఆర్వోలు ఉండగా, 1516మంది డిగ్రీ, 1347 మంది ఇంటర్, 614 మంది టెన్త్ అర్హతను కలిగి ఉన్నారు. వీఆర్ఎ కేటగిరీ నుంచి 5987 మంది వీఎల్ ఏలకు అప్లై చేయగా, ఇందులో 1926 మంది డిగ్రీ, 1280 మంది ఇంటర్. 2781 మంది టెన్త్, ఇతర అర్హత తో ఉన్నారు. ఇతర విభాగాల నుంచి 133 మంది వీఎల్ ఏలకు అప్లై చేయగా, ఇందులో 56 మంది డిగ్రీ, 37 మంది ఇంటర్, 40 మంది టెన్త్ క్వాలిఫికేషన్ ను కలిగి ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 19.344 మంది వీఆర్ఎలు, 5195 మంది వీఆర్వోలు గతంలో పనిచేసినట్లు అధికారిక లెక్కలు స్పష్టం చేస్తున్నాయి.

**అయిష్టంగానే వేరే శాఖల్లోకి..**

ఏళ్లుగా రెవెన్యూ శాఖలో వీఆర్వోలుగా పనిచేసిన వారు ఆ వ్యవస్థ రద్దు కావడంతో ఇతర శాఖలకు వెళ్లక తప్పని పరిస్థితి. అయితే వీరంతా నాలుగేళ్లు గా అయిష్టంగానే పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు ఆ శాఖల్లో సర్వీసూ రూల్స్ అందుబాటులోకి రాకపోవడంతో పాటు ఇతర అలవెన్స్ లు సైతం ఇవ్వకపోవడంతో అసంతృప్తిగా ఉన్నట్లు పలువురు పేర్కొంటున్నారు. అయితే సూర్యాపేట జిల్లాలో మాత్రం అధికంగా వైద్య విద్య శాఖలోకి విఆర్వోలు వెళ్లారు .ఆ తర్వాత వివిధ కార్పొరేషన్లు మున్సిపాలిటీలు రిజిస్ట్రేషన్ శాఖ ఇలా వివిధ రకాల 33 శాఖలలో చేరే ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు ఉండగా, 475 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి.కోదాడ ,సూర్యాపేట రెవెన్యూ డివిజన్లుగా ఉన్నాయి. గతంలో సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా సుమారు 205 మందికి పైగా విఆర్వోలు ప్రజలకు సేవలను అందించారు.

**అప్పుడూ.. ఇప్పుడూ అన్యాయమేనా..?**

వీఆర్వో వ్యవస్థ రద్దు చేసి, ఆయా ఉద్యోగుల ను ఇతర శాఖల్లోని పంపించిన సమయంలో సర్వీసును కలుపలేదు. దీనిపై ఉద్యోగులు పెద్ద ఎత్తున నిరసనలు కూడా తెలిపారు. మున్సిపల్ శాఖలోకి వెళ్లిన ఉద్యోగులకు మాత్రమే పాత సర్వీసును కూడా యాడ్ చేశారు. ఇప్పుడు మళ్లీ వీఎల్ఏలు వస్తే తమ సర్వీస్ జీరో అవు తుందేమో? అనే సందేహాలు కూడా ఉద్యోగుల్లో ఉన్నది. దీనిపై సర్కార్ ఇప్పటి వరకు స్పష్టత ఇవ్వలేదు. కేసీఆర్ ప్రభుత్వంలో అన్యాయాని కి గురైన తాము.. మళ్లీ నష్టపోవాల్సిందేనా? అంటూ కొందరు ఉద్యోగులు తలలు పట్టుకుంటున్నారు. న్యాయం చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరుతున్నారు.


## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

హోమ్ లోన్ సెంటర్ - గన్‌ఫౌండ్రీ, మెజ్జనైన్ ఫ్లోర్, గన్‌ఫౌండ్రీ బ్రాంచ్, అబిడ్స్, హైదరాబాద్ - 01.

### డిమాండ్ నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ (3)తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద నోటీసు)

ఈ నోటీసు ద్వారా క్రింద తెలిపిన రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత & హామీదారులకు తెలియజేయడమేమనగా బ్యాంకు నుండి పొందిన రుణసదుపాయముల పై అసలు మరియు వడ్డీ చెల్లించుటలో విఫలమైనందున మీ రుణాలను నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎ)గా వర్గీకరించడమైనది. కావున సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద ఆఖరిగా తెలియజేసిన చిరునామాలపై వారికి నోటీసు జారీ చేసినారు. కాని అవి బట్వాడ కాకుండానే మాకు తిరిగి వచ్చినవి. కావున ఈ బహిరంగ నోటీసు రూపములో వారికి తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీతల పేరు / నోటీసు తేది / ఎన్‌పిఎ తేది | ఆస్తుల వివరాలు/అమలు చేయబోతున్న సెక్యూర్డ్ ఆస్తుల చిరునామాలు | రావలసిన బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | 1) శ్రీమతి అల్తగాని సంతోష భర్త శ్రీ ఎ. అశోక్ కుమార్, 2) శ్రీ ఎ. అశోక్ కుమార్ తండ్రి శ్రీ ఎ. యాదయ్య, ఇ.నం. 7-3-19/18, రెడ్డి కాలనీ, బైరామల్‌గూడ, సాగర్ × రోడ్స్, రిజిస్ట్రేషన్ ఆఫీసు దగ్గర, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ - 500079. ఆఫీసు చిరునామా: శ్రీమతి అల్తగాని సంతోష భర్త శ్రీ ఎ. అశోక్ కుమార్, మెస్సర్స్ ఇన్ఫోసిస్ లిమిటెడ్, పోచారం, ఘట్‌కేసర్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ - 500088. ఖాతా నం.లు: 37897696262, 37897701331. బ్రాంచ్: గన్‌ఫౌండ్రీ (20066) డిమాండ్ నోటీసు తేదీ: 28.01.2025 ఎన్‌పిఎ తేది: 24.01.2025 | జాయింట్ సబ్ రిజిస్ట్రార్, ఎల్‌బి నగర్ వద్ద నమోదైన రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం. 24078/2016, తేది: 19.09.2016 ప్రకారం శ్రీమతి సంతోష అల్తగాని భర్త శ్రీ అశోక్ కుమార్ అల్తగాని పేరున కలిగి ఉండి, రిజిస్ట్రేషన్ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయము రంగారెడ్డి ఈస్ట్, ఎల్‌బి నగర్, ఎల్‌బి నగర్ సర్కిల్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్, బ్లాక్ నం. 7, వార్డు నం. 8 క్రింద రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ రెవెన్యూ మండలం, కర్మన్‌ఘాట్ గ్రామం, భాగ్యనగర్ కాలనీ వద్ద సర్వే నం.లు 22 & 23 భాగములలో మొత్తం 241 చ.గ.లు లేదా 201.50 చ.మీ.ల విస్తీర్ణం గల ప్లాట్ నం. 46 ఓపెన్ ల్యాండ్ యావదాస్తి. మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు, దక్షిణం: పొరుగువారి భూమి, తూర్పు: ప్లాట్ నం. 47, పడమర: ఖాళీ ప్రదేశం. | తేది: 28.01.2025 నాటికి రూ. 49,60,826/- + రూ. 40,28,961/- = రూ. 89,89,787/- ప్లస్ దానిపై వడ్డీ, వ్యయములు & అనుషంగిక ఖర్చులు అదనము. |

ఈ నోటీసుకు ప్రత్యామ్నాయ సర్వీసుల కొరకు చర్యలు చేపట్టబడినవి. కావున పైన తెలిపిన రుణగ్రహీత(లు) మరియు/లేదా వారి హామీదారు(లు) (ఏదైతే వర్తించునో)లను కోరడమేమనగా ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా బకాయి మొత్తమును చెల్లించమని కోరుతూ, విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తరువాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద తదుపరి చర్యలు చేపట్టబడును.

తేది: 01.02.2025,
ప్రదేశము: హైదరాబాద్.

అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


## ఫిజియోథెరపీ సెంటర్ ప్రారంభం




**హైదరాబాద్, ఫిబ్రవరి02(నినాదం న్యూస్):** తార్నాకలోని విజయపురి కాలనీ వెల్ఫేర్‌లో ఫిజియోథెరపీ సెంటర్‌ను గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి ప్రారంభించారు. విజయపురి కాలనీలోని మీ సేవా బిల్డింగ్ కమ్యూనిటీ హాల్-1లో ఉచిత ఆర్థోపెడిక్ కన్సల్టేషన్ల ప్రారంభోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించింది. కాలనీవాసులు డిప్యూటీ మేయర్ దృష్టికి రోడ్లు, వీధిలైట్లు, మొత్తం మౌలిక సదుపాయాలు వంటి కీలక అంశాలు దృష్టికి తీసుకువచ్చారు. ప్రస్తుతం ఉన్న మీ సేవా ప్రాంగణంలో బస్తీ దవాఖాన, సీనియర్ సిటిజన్ సెంటర్‌లో ఓపెన్ జిమ్ ఏర్పాటుకు ప్రతిపాదిస్తానని డిప్యూటీ మేయర్ హామీ ఇచ్చారు. అలాగే ఉచిత కన్సల్టేషన్ చొరవకు MBBS, D.ఆర్థో ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కృష్ణ మోహన్ రావుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ చొరవ నెలలో ప్రతి మొదటి ఆదివారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ఉచిత ఆర్థోపెడిక్ సంప్రదింపులను వాగ్దానం చేస్తుంది. ఈ కార్యక్రమానికి స్థానిక సమాజం బాగా హాజరై, ప్రశంసలు అందుకోవాలని డిప్యూటీ మేయర్ స్పష్టం చేశారు, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు కోరారు. హాజరైన ఫిజియోథెరపీ సెంటర్ కమిటీ సభ్యులు అధ్యక్షుడు వి.నాగేశ్వర్ రావు, వైస్ ప్రెసిడెంట కావూరి నరసింహారావు, కార్యదర్శి ఎన్.కె. జై సుందర్, కార్యనిర్వాహక సభ్యులు వామన్ రావు, డాక్టర్ ఇందిర, మరియు అర్జున రావు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత



**అల్వాల్, ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్):** స్వచ్ఛభారత్ భాగంగా శనివారం లోతుకుంట లోని ఓపెన్ ప్లాట్‌లో చెత్తాచెదారంతో నిండుకపోవడంతో చెత్తను తొలగించిన మున్సిపల్ సిబ్బంది. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే దోమలు దోమల ఉండవని దీనిని పరిసరాల ప్రాంతాల పరిశుభ్రత పాటించాలని సిబ్బంది కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు వెంకటేష్, భాస్కర్, తిరుమల స్వామి, కార్మికులు పాల్గొన్నారు.

# తెలంగాణపై కేంద్రం వివక్ష

- బడ్జెట్లో తెలంగాణకు తీరని అన్యాయం
- తెలంగాణ బీజేపీ ప్రజా ప్రతినిధులు కేంద్రాన్ని నిలదీయాలి
- చేవెళ్ల కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్చార్జి భీమ్ భరత్ డిమాండ్



**చేవెళ్ల ఫిబ్రవరి 02(నినాదం న్యూస్):** కేంద్రం తెలంగాణపై వివక్షత చూపుతుందని బడ్జెట్లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జి పామేన భీమ్ భరత్ మండిపడ్డారు. ఆదివారం చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలం అజీజ్ నగర్‌లోని వారి స్వగృహంలో స్థానిక నాయకులతో కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనివారం జరిగిన కేంద్ర బడ్జెట్ సమావేశాల్లో తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయించకపోవడంతో, కేంద్రం తెలంగాణపై వివక్షత చూపుతుందని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం నుంచి గెలిచిన ఎంపీలు రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని నిలదీయాలని అన్నారు. ప్రజలకు మాయమాటలు చెప్పి గెలుపొందిన 8 మంది ఎంఎల్ఏ లు, 8 మంది ఎంపీ లు, తమను నమ్మి ఓట్లు వేసి గెలిపించిన తెలంగాణ ప్రజల పక్షాన కేంద్రాన్ని నిలదీసి తమ చిత్త శుద్ధి ని నిరూపించు కోవాలని, లేని పక్షంలో సిగ్గు శరం లేని ద్రోహులుగా చరిత్ర లో మిగిలిపోతారని భీం భరత్ హెచ్చరించారు. సామాన్య రైతు మధ్యతరగతి వారు పది వేలు బ్యాంకు రుణం తీసుకుని చెల్లించక పోతే వారి ఇంట్లో వారిని అవమాన పరిచే అధికారులు, గుజరాత్ దొంగలు, దోపిడీ దారులు వ్యాపారం ముసుగులో వేల కోట్లు దోచుకొని దర్జాగా దేశం దాటి పారి పోతుంటే, వారి పై చర్యలు తీసుకోక పొగా, వారి వేల కోట్ల రుణాలను నిస్సిగ్గుగా మాఫీ చేస్తున్న అవకాశ వాద దమన నీతి ని ప్రజా క్షేత్రం లో ఎండగడతామని తెలిపారు. తమ నాయకుడు రాహుల్ గాంధీ చెప్పినట్టు గబ్బర్ సింగ్ టాక్స్ పేరుతో అంటే జి ఎస్ టి పేరుతో ఒక పక్క తెలంగాణా రాష్ట్రం నుంచి దాదాపు 26 వేలకోట్లు వసూలు చేసుకున్న కేంద్రం అందులో రాష్ట్రానికి రావాల్సిన న్యాయమైన వాటా 13 వేల కోట్లను కూడా ఇవ్వక పోవడం దుర్మార్గ మైన ఫాసిస్టు చర్య అన్నారు.తమ కుంటి ప్రభుత్వానికి ఊత కర్రలు గా ఉన్న చంద్రబాబు, నితీష్ కుమార్ లు పాలిస్తున్న ఆంధ్ర, బీహార్ రాష్ట్రాలకు నిధులు కేటాయించి, 8 మంది ఎంఎల్ఏ కను, 8 మంది ఎంపీ లను గెలిపించిన తెలంగాణా రాష్ట్రానికి మాత్రం గాడిద గుడ్డు ని కేటాయించారని ఎద్దేవా చేశారు. ఇది నూటికి నూరు శాతం భారత రత్న అంబేద్కర్ గారు రాష్ట్రాలకి కేటాయించిన హక్కులను ఉల్లంఘించ డం అని తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.ఇందుకు నిరసన గా రానున్న శని వారం నాడు రాష్ట్రం లోని అన్ని ప్రాంతాలలో ఉన్న అంబేద్కర్ విగ్రహాల వద్ద నిరసనను తెలియ చేసే కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ పిలుపు నిచ్చిన నేపథ్యం లో ప్రలందరూ పాల్గొని ,తెలంగాణా ప్రజల నిరసన సెగ ఢిల్లీ కేంద్ర పెద్దలకు చూపించాలను పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధిగౌరి సతీష్, మొయినాబాద్ మండల అధ్యక్షులు మాణయ్యా వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి కేబుల్ రాజు బి సత్యనారాయణ, మహేందర్ రెడ్డి బిక్షపతి మాజీ సర్పంచ్ వీరభద్ర యూత్ కాంగ్రెస్ నాయకులు పెంట రెడ్డి కే సంజీవరెడ్డి జి గణేష్ వీరభద్ర స్వామి కనగల రాజు సర్దార్ నగర్ మార్కెట్ డైరెక్టర్ కొత్త జైపాల్ రెడ్డి బకారం మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, జి నర్సింగ్ రావు మాజీ జడ్పీటీసీ భాస్కర్ కుమార్ యాదవ్ హిమాయత్ నగర్ రమేష్ అజీజ్ నగర్ మాజీ సర్పంచ్ రాజేందర్ యాదవ్ మండల ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు కార్యకర్తలు మాజీ సర్పంచ్లు అన్నీ సంఘాల అధ్యక్షులు వైస్ ప్రెసిడెంట్ లు మాజీ ఎం పి టి సి లు యూత్ కాంగ్రెస్ నాయకులు మాజీ చైర్మన్మ్ లు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల అరెస్టుల పర్వం..

- స్టేషన్లో కాంగ్రెస్ శ్రేణుల బైటాయింపు
- సంఘీభావంగా స్టేషన్‌కు చేరుకున్న దయానంద్
- అసత్య నిందారోపణలు చేస్తే చూస్తూ ఊరుకోం
- డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్





**సత్తుపల్లి, ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్):** 31వ తేదీ శుక్రవారం సత్తుపల్లి పట్టణ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చేసిన వ్యాఖ్యలను వారు నిరూపిస్తే రాజీనామా చేయడానికి మేము సిద్ధం, నిరూపించలేక పోతే సత్తుపల్లి నియోజకవర్గం రాజకీయాలనుంచి తప్పకుంటారా అని సూటిగా మాజీ ఎమ్మెల్యే సండ్ర కు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ సవాలు విసిరారు. గత రెండు రోజులుగా సత్తుపల్లి నియోజకవర్గంలో రాజకీయాలు పార్టీల మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరింది. సవాళ్లు ప్రతి సవాళ్లతో సత్తుపల్లి పట్టణ కేంద్రం దద్దరిల్లిపోయింది. దీనితో సత్తుపల్లి పోలీసులు ఆదివారం ఉదయం ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా కాంగ్రెస్ ముఖ్య నాయకులను, బిఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ విజయకుమార్ సత్తుపల్లి పోలీస్ స్టేషన్ కీ వెళ్లి కాంగ్రెస్ శ్రేణులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గం చరిత్ర లో ఎన్నడూ గొడవలు లేవని అన్నారు. ఈ గొడవలకు ఆజ్యం ఎవరో ప్రజలందరూ గమనిస్తున్నారని తెలిపారు. ఎలక్షన్ కోడ్ అమలలో ఉండగా బిఆర్ఎస్ నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య బహిరంగగా సభలు పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పై, మా పై వ్యక్తి గత విమర్శలు చేస్తుంటే వారిపై కేసులు పెట్టకుండా పోలీస్ శాఖ ఏం చేస్తుందని ప్రశ్నించారు. అలాగే విలేకరులతో మాట్లాడుతూ అసత్య నిందారోపణలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకి దమ్ముంటే సాక్ష్యాలతో నిరూపించాలని సవాల్ విసిరారు. గత ప్రభుత్వ హయాంలో కీలక భూమిక పోషించిన సండ్ర మట్టి మాఫియా, బెట్టింగ్ మాఫియా, లిక్కర్ మాఫియా భూమాఫియాలను ప్రోత్సహించి పబ్బం గడిపి గత ఎన్నికల్లో బొక్క బోర్లా పడ్డాడని ఆరోపించారు. ఇప్పుడు పబ్బం కడుక్కోవటానికి, ఉనికిని చాటుకోటానికి ఇలాంటి చౌకబారు విమర్శలు చేస్తే కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని అన్నారు. తాను అవినీతి ని ప్రోత్సహిస్తున్నట్లు ఆధారాలు చూస్తే తాము రాజీనామా చేస్తామని, లేదంటే సండ్ర నియోజకవర్గ ప్రజలకు క్షమాపణ చెప్పి నియోజకవర్గంలో అడుగుపెట్టకుండా ఉంటారా అని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ అధ్యక్షులు దోమ ఆనంద్ బాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సృజలరాణి, చల్లగుల్ల నరసింహారావు, మాజీ కౌన్సిలర్లు రాంబాబు, గఫార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివ వేణు, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాసరావు, ఏఎంసీ డైరెక్టర్లు వినుకొండ కృష్ణ, కమల్ పాషా, మానుకోట ప్రసాద్, ఐ శ్రీనివాసరావు, పింగుల సామ్యూల్, మట్టా చెన్నారావు, నరుకుళ్ళ రవి, జొన్నలగడ్డ వంశి, ద్రోణవల్లి గోపి, వలి, బుడేన్ పాల్గొన్నారు.

## నిజామాబాద్‌కు స్మార్ట్ సిటీ ఇవ్వాల్సిందే.!

- నార్త్ తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం ఛైర్మన్ డాక్టర్ కేశవులు



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్) :** కేంద్ర బడ్జెట్‌లో ఈసారైనా రాష్ట్రానికి అదనపు నిధులు దక్కుతాయని, తగిన తోడ్పాటు లభిస్తుందని తెలంగాణ ప్రాంత ప్రజలు ఆశించారని కానీ వారికి నిరాశే మిగిలిందని నార్త్ తెలంగాణ డెవలప్ మెంట్ ఫోరం ఫౌండర్, చైర్మన్ డాక్టర్ బి కేశవులు అన్నారు. నిన్న కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై స్పందిస్తూ జాతీయ స్థూల జాతీయోత్పత్తిలో తెలంగాణ వాటా 5.1 శాతంగా ఉందని, కానీ తాజా కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి ఎటువంటి ప్రయోజనం లేదని, గిరిజన యూనివర్సిటీకి నిధులు సహా ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం కేంద్రం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని డాక్టర్ బి కేశవులు అన్నారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణకు మరీ అన్యాయం జరిగిందని, నిజామాబాద్ లేదా అదిలాబాద్ కు కనీసం స్మార్ట్ సిటీ నైనా కేటాయించలేదని, ముగ్గురు ఎంపీలను భారీ మెజార్టీతో గెలిపించినప్పటికీ ఉత్తర తెలంగాణపై కేంద్రం ఏమాత్రం ఔధర్యము చూపించలేదని డాక్టర్ కేశవులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు, తెలంగాణ ఎంపీలు పదే పదే ఢిల్లీ పర్యటనలు చేసినా ఫలితం లేకుండా పోయిందని దుయ్యబట్టారు. తాజా బడ్జెట్ లో తెలంగాణకు హక్కుగా వచ్చే వాటాలే తప్ప ప్రత్యేక మైనా కేటాయింపులు ఏమీ లేవని. కొత్త బడ్జెట్ ప్రకారం పన్నుల్లో వాటా, కేంద్ర పథకాలు, ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్ల ద్వారా రాష్ట్రానికి వచ్చే ఆర్థిక సంవత్సరం 2025-26 లో రూ45 వేల కోట్లు అందనున్నాయని. సెంట్రల్ జీఎస్టీ, ఇన్కమ్ ట్యాక్స్, సీజీఎస్టీ, కస్టమ్స్ ట్యాక్స్, ఎక్సైజ్ డ్యూటీ, సర్వీస్ ట్యాక్స్, కార్పొరేట్ ట్యాక్స్ ద్వారా కేంద్రానికి సమకూరే ఆదాయంలో రాష్ట్రానికి నిర్ణీత వాటా ప్రకారం 2.102శాతం నిధులు అంటే రూ.29,890కోట్లు మాత్రమే తెలంగాణకు వస్తున్నాయని డాక్టర్ కేశవులు తెలిపారు.

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

- మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్



**మహేశ్వరం, ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్):** మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేఎల్ఆర్ మాట్లాడుతూ, "తెలంగాణ ప్రభుత్వం నిధులు కేటాయించాలని ఎన్నో ప్రతిపాదనలు ఇచ్చినా, కేంద్ర బడ్జెట్లో నిధులు దక్కలేదు. పలు ప్రాజెక్టులు, పథకాలకు నిధులు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ఢిల్లీకి వెళ్లి ప్రధాని మోడీకి వినతిపత్రం ఇచ్చినప్పటికీ, బడ్జెట్లో కేంద్రం తెలంగాణకు మొండి చేయి చూపించిందన్నారు. "కేటాయింపులపై రాష్ట్ర ఆర్థిక శాఖ సైతం కేంద్రానికి విడిగా వివరాలు పంపించినా, ప్రధాన ప్రాజెక్టులకు నిధులు పెద్దగా రాలేదు. గత మూడేళ్లుగా కేంద్రం నుంచి గ్రాంట్ల పద్దతి కింద పూర్తిస్థాయిలో నిధులు రావడం లేదు. నిధుల కేటాయింపులో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుంది" అని కేఎల్ఆర్ అన్నారు.8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ, తెలంగాణ అభివృద్ధిపై పైసా అదనంగా తీసుకురాకపోవడం దురదృష్టకరమన్నారు.

## సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ మంజూరు



**మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి2(నినాదం న్యూస్):** మల్కాజిగిరికి చెందిన నరహరి వైద్య సహాయం కోసం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరకాస్తు చేసుకోగా 60,000 రూపాలు మంజురైనాయి. ఆదివారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చేతుల మీదుగా కొంపల్లి లోని వారి నివాసంలో కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ జి ఎన్ వి సతీష్ కుమార్, ఎస్ ఆర్ ప్రసాద్ పివి సత్యనారాయణ, పార్థసారథి శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

## యాదవ సంఘం గ్రామ కమిటీ ఎన్నిక



**కొడంగల్, ఫిబ్రవరి 2(నినాదం న్యూస్):** దుద్యాల మండలంలోని ఆలేడు గ్రామంలో ఆదివారం అఖిలభారత యాదవ మహాసభ సంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడుగా శ్రీనివాస్ యాదవ్,ప్రధాన కార్యదర్శిగా ఆనంద్ యాదవ్, ఉపాధ్యక్షులుగా వెంకటేశ్ యాదవ్,ఆంజనేయులు యాదవ్,కోశాధికారిగా మల్లేష్ యాదవ్,కార్యదర్శులుగా రాములుయాదవ్,యాదయ్య యాదవ్,మోహన్ యాదవ్, ఇతర కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన అఖిల భారత యాదవ మహాసభ సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు జింకల యాదయ్య యాదవ్ మాట్లాడుతూ, యాదవులు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు యాదవ్,జిల్లా ఉపాధ్యక్షుడు పి.రాఘవేందర్ యాదవ్, మండల అధ్యక్షుడు కే.నర్సిములుయాదవ్,ప్రభాకర్ యాదవ్, కిష్టప్పయాదవ్,రాములు యాదవ్,మల్లప్పయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# భారత జనాభా 200 కోట్ల మార్కు దాటనుందా !

2024లో ప్రపంచ జనాభా 820 కోట్లు (8.2 బిలియన్లు) చేరిందని, మరో అర్థ శతాబ్దం తర్వాత 2080ల్లో ఈ జనాభా 1,030 కోట్లు (10.3 బిలియన్లు) చేరవచ్చని, ఆ తర్వాత ప్రపంచ జనాభా తగ్గుముఖం పట్టవచ్చని కూడా ఇటీవల విడుదలైన నివేదిక స్పష్టం చేస్తున్నది. ఐరాస జనాభా విభాగం నేతృత్వంలో "వరల్డ్ పాప్యులేషన్ ప్రాస్‌పెక్ట్స్ 2024 (ప్రపంచ జనాభా అవకాశాలు 2024)" విడుదల చేసిన 28వ జనాభా అంచనాల నివేదిక అధ్యయనానికి సంతానోత్పత్తి రేటు, మరణాల రేటు, వలసల నమూనాలను ఆధారంగా చేసుకొని పలు జనాభా సంబంధిత అవకాశాలను శాస్త్రీయంగా విశ్లేషించింది. ఆర్థిక ప్రగతి , వనరుల నిర్వహణ, వైద్య ఆరోగ్య సంరక్షణ, వాతావరణ మార్పులు, పేదరికం, లింగ అసమానతలు లాంటి ప్రధాన అంశాలు ప్రపంచ జనాభాను ప్రభావితం చేస్తుంటాయి.

**2080ల్లో 1,000 కోట్లు దాటనున్న ప్రపంచ జనాభా:**

ప్రపంచవ్యాప్తంగా 237 దేశాలు, ప్రాంతాల జనాభా వివరాలను 1950 నుంచి నేటి వరకు, ఆ తర్వాత 2100 వరకు విశ్లేషిస్తూ పలు ఆసక్తికర ఫలితాలను బయట పెట్టారు. 2024లో 820 కోట్లుగా ఉన్న ప్రపంచ జనాభా మరో 50 – 60 ఏండ్ల తర్వాత అత్యధికంగా 1,030 కోట్లు చేరే అవకాశం ఉందని తేల్చారు. ఆ తర్వాత ఈ శతాబ్దం చివరలో కొంత తగ్గి 1,020 కోట్లకు తగ్గవచ్చని తేల్చారు. నేడు ప్రపంచ సంతానోత్పత్తి రేటు ప్రతి మహిళ 2.25 పిల్లలకు జన్మనిస్తుందని, ఇది 1990లో 3.31 ఉండేదని తెలుస్తున్నది. ప్రపంచంలోని దాదాపు సగం దేశాల్లో సంతానోత్పత్తి రేటు 2.1 వరకు ఉండడం గమనించారు. 2024లో నమోదైన ఆయుర్దాయం 73.3 ఏండ్లు ఉండగా, 1995లో 68.9 మాత్రమే ఉండేదని వివరిస్తున్నారు. 2054 వరకు జనాభా ఆయుర్దాయం 77.4 వరకు చేరవచ్చని తేల్చారు. 2024లో 4.7 మిలియన్ల శిశువులు 18 ఏండ్ల లోపు మహిళలకు కలిగారని, అందులో 3.4 లక్షల శిశువులు 15 ఏండ్ల లోపు తల్లులకు జన్మించడంతో మాతాశిశు ఆరోగ్యం సంక్షోభంలో పడుతున్నదని హెచ్చరిస్తున్నారు.

**2070ల్లో 200 కోట్లు దాటనున్న భారత జనాభా:**

2024లో భారత జనాభా 145 కోట్లు ఉండగా, 2054 నాటికి ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన భారత దేశంగా 169 కోట్లకు చేరవచ్చని తెలిపారు. 2100 నాటికి 80 ఏండ్లు దాటిన ప్రపంచ వృద్ధుల జనాభా మూడు రెట్లు పెరగవచ్చని, 15 ఏండ్ల లోపు, 64 ఏండ్లు దాటిన కుటుంబంపై ఆధారపడే పిల్లలు/వృద్ధుల జనాభా 77.5 శాతం చేరే అవకాశం ఉండవచ్చని పేర్కొన్నారు. 2060ల్లో భారత దేశ జనాభా 1.7 బిలియన్లకు, 2070 నాటికి జనాభా 2 బిలియన్ల మార్కు చేరవచ్చని, 2100 వరకు 2.2 బిలియన్లకు చేరవచ్చని ఐరాస నివేదిక స్పష్టం చేస్తున్నది. భారత్‌లో లింగ నిష్పత్తి 2036 నాటికి క్రమంగా పెరుగుతూ 952 మహిళలు : 1000 పురుషులులకు చేరుతుందని వివరించారు.

**అల్ప, మధ్య ఆదాయ దేశాల్లో జనాభా పెరుగుదల:**

చైనా, దక్షిణ కొరియా, ఇటలీ, స్పెయిన్ లాంటి దేశాల సంతానోత్పత్తి అత్యల్పంగా 1.4 వరకు చేరడం గమనార్హం. చైనా, రష్యా, జర్మనీ, జపాన్ లాంటి దేశాల్లో రానున్న 30 ఏండ్లలో జనాభా 14 శాతం తగ్గుతుందని విశ్లేషించారు. ఇప్పటికే ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశంగా భారత్ నిలవడం మనకు తెలుసు. ఇదే రికార్డును 2100 వరకు భారత్ తన తొలి స్థానాన్ని నిలుపుకుంటుందని తెలిపారు. ప్రపంచ జనాభా సగటు వయస్సు క్రమంగా పెరుగుతున్నదని, రానున్న ఏండ్లలో ప్రపంచమే వృద్ధ/పిల్లల జనాభాగా మారనుంది. అభివృద్ధి చెందిన దేశాల్లో జనాభా తగ్గడం, పేద/మధ్య ఆదాయ దేశాల్లో జనాభా గణనీయంగా పెరగడం జరగవచ్చు.

రానున్న దశాబ్దాల్లో ప్రపంచ మానవాళి సగటు వయస్సు పెరగడం భవిష్యత్తు సంక్షోభంగా నిలువనుంది. అత్యధిక జనాభా కలిగిన దేశంగా భారత దేశం తన ప్రథమ స్థానాన్ని 2100 వరకు నిలుపుకుంటుందని తేల్చారు. భారత్ జనాభా 2.2 బిలియన్ల (210 కోట్లు) వరకు చేరే అవకాశం ఉండడం కూడా భారతీయులకు పెద్ద ప్రమాదంగా నిలువనుందని తేల్చడం గమనార్హం. నేటి ప్రపంచ జనాభా స్థిరీకరణ కావడమే ఉత్తమమని, జనాభా పెరిగితే అల్ప, మధ్య ఆదాయ దేశాలు మరింత ప్రమాదంలో పడకుండా వారి జనాభా పెరగకుండా చూడడమే ఏకైక మార్గమని గమనించాలి.

–డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

## సరస్వతీ దేవి మాత పూజలు - వసంత పంచమి ప్రత్యేకత

పురాణాల వివరణ ప్రకారం సర్వతీ దేవి పుట్టిన రోజును "వసంత పంచమి" పండుగను ఘనంగా జరుపుకుంటున్నాం.

హిందూ పంచాంగం ప్రకారం, ప్రతి ఏడాది మాఘ మాసంలో శుక్లపక్ష శుద్ధ పంచమి రోజున వసంత పంచమిని నిర్వహించడం ఆనవాయితీగా మారింది. సరస్వతీ మాతను కళా, జ్ఞానం, సంగీతాల దేవతగా పరిగణిస్తారు. ఆ మాత చేతిలో సంగీత వీణ, ఇంతో చేతిలో జ్ఞాన పుస్తకం, మూడవ చేతిలో మాల, నాలుగవ చేయి ఆశీర్వాదం ఇచ్చే భంగిమలో చూడముచ్చటగా, అద్వితీయ భావనను కలిగించే దివ్య రూపంగా ఉంటుంది. ప్రయాగ్‌రాజ్ కుంభమేళాలో 4వ అమృత స్నానం వసంత పంచమి నాడు వస్తున్నందున పెద్ద ఎత్తున భక్తులు త్రివేణి సంగమ క్షేత్రంలో పుణ్య స్నానాలు చేసి తరిస్తారు.

సరస్వతీ మాతకు భక్తిశ్రద్ధలతో పూజలు చేయుట ద్వారా మన మన వృత్తిల్లో ఎదురయ్యే అడ్డంకులను తొలగించి జ్ఞానం, మధురమైన వాక్కును ప్రసాధించాలని కోరుకుందాం. వాక్శుద్ధి, విజ్ఞాన వివేకాలు, తెలివి, సృజనాత్మకత అందించే సరస్వతీ మాత కరుణాకటాక్షాలు అందరిపై ఉండాలని కోరుకుందాం.



# "క్యాన్సర్ నివారణకు అవగాహనే కీలకం"


### ఫిబ్రవరి 4 ప్రపంచ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా..

**ఆధునిక జీవనశైలి, క్రమరహిత ఆహారపు అలవాట్లు, ప్రాసెస్ చేసిన జంక్ ఫుడ్ వినియోగం, కాలుష్యం తదితర కారణంగా క్యాన్సర్ కేసులు గత దశాబ్దంలో మన దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా పెరిగాయి. ప్రతి సంవత్సరం లక్షల మంది మరణాలకు కారణమయ్యే అత్యంత ముఖ్యమైన ఆరోగ్య సవాళ్లలో క్యాన్సర్ ఒకటి.**

ప్రపంచ క్యాన్సర్ అవగాహన దినోత్సవం:
పెరుగుతున్న క్యాన్సర్ ప్రభావంపై దృష్టిని ఆకర్షించడానికి, దానిని ఎదుర్కొనే చర్యలను ప్రోత్సహించడానికి, అవగాహన కల్పించడం, గుర్తింపు, నివారణ, చికిత్సను మెరుగుపరచడానికి కృషి చేసే చర్యలను బలోపేతం చేయడానికి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. 2025 యొక్క థీమ్, "యునైటెడ్ బై యూనిక్". ఈ దినోత్సవం 4 ఫిబ్రవరి 2000న ప్యారిస్‌లో యూనియన్ ఫర్ ఇంటర్నేషనల్ క్యాన్సర్ కంట్రోల్ చే నిర్వహించబడిన న్యూ మిలీనియం కోసం జరిగిన ప్రపంచ క్యాన్సర్ సదస్సులో స్థాపించబడింది.

ఈ దినోత్సవ ప్రాముఖ్యత:
క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధి ఎలా వ్యాపిస్తుంది, క్యాన్సర్ గురించి అపోహలను తొలగించడం, క్యాన్సర్ సంబంధిత ప్రచారాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం, సకాలంలో కేన్సర్ ను గుర్తిస్తే నూటికి నూరు శాతం నయం చేయొచ్చని అవగాహన కల్పించడమే ఈ రోజు లక్ష్యం.

క్యాన్సర్ – రకాలు:
క్యాన్సర్ అనేది శరీరంలోని ఏదైనా అవయవం లేదా కణజాలాన్ని ప్రభావితం చేసే వ్యాధుల యొక్క పెద్ద సమూహం. ఇది అనియంత్రితంగా విభజించే కణాల అసాధారణ పెరుగుదలను సూచిస్తుంది. క్యాన్సర్ ఒక శరీర భాగం లేదా అవయవం లేదా కణజాలం నుండి మరొకదానికి వ్యాపించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. మానవ శరీరంలోని కణాల పెరుగుదలను ఎప్పుడు ప్రారంభించాలి ? ఎప్పుడు ఆపాలి ? లాంటి సూచనలను కణాలకు వాటిలోని జన్యువులు సమాచారాన్ని పంపుతాయి. ఆరోగ్యవంతమైన కణాలు ఈ సూచనలను పాటిస్తాయి. కానీ క్యాన్సర్ కణాలు వాటిని విస్మరిస్తాయి.



సాధారణ కణాలు క్యాన్సర్ కణాలుగా మారినప్పుడు అవి అసాధారణంగా అనేక రెట్లుగా వ్యాప్తి చెందుతాయి. క్యాన్సర్లలో సుమారుగా వందకు పైగా రకాలు ఉన్నాయి. అవి ప్రభావితం చేసే కణజాల రకాన్ని బట్టి వాటిని వర్గీకరిస్తారు. వీటిలో మూడు విస్తృత క్యాన్సర్ వర్గీకరణలు ఉన్నాయి. అవి ఘన (సాలిడ్) క్యాన్సర్లు, రక్త క్యాన్సర్లు, మిశ్రమ క్యాన్సర్లు.

**లక్షణాలు:**
**క్యాన్సర్ లక్షణాలు వ్యక్తి నుండి వ్యక్తికి మారుతూ ఉంటాయి. ఇవి ఒక వ్యక్తికి ఏ రకమైన క్యాన్సర్ ఉంది? అది ఎంత అభివృద్ధి చెందింది ? అనే దానిపై ఆధారపడి ఉంటాయి.**

**కారణాలు:**
క్యాన్సర్ రావడానికి ఒకే ఒక్క కారణం లేదు. కానీ కొన్ని కారకాలు అభివృద్ధి చేసే అవకాశాన్ని పెంచుతాయి. అవి జన్యుకారకాలు, పొగాకు వినియోగం, అనారోగ్యకరమైన ఆహారం, శారీరక నిష్క్రియాత్మకత, పర్యావరణ కారకాలు, పోషకాహార లోపం, కొన్నిరకాల రేడియేషన్లు, కాలుష్యం లాంటివి ప్రధానమైనవి.

ప్రపంచ గణాంకాలు:
ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ప్రపంచవ్యాప్తంగా మరణాలకు క్యాన్సర్ రెండవ ప్రధాన కారణం. క్యాన్సర్ నిర్ధారణ తర్వాత 5 సంవత్సరాలలోపు జీవించి ఉన్న వారి సంఖ్య 5.35 కోట్లుగా అంచనా వేయబడింది. అంతర్జాతీయ క్యాన్సర్ పరిశోధనా ఏజెన్సీ ప్రపంచ క్యాన్సర్ తాజా గణాంకాల ప్రకారం 2022 సంవత్సరంలో రెండు కోట్లు కొత్త క్యాన్సర్ కేసులు, 97 లక్షల మరణాలు సంభవించాయి. సుమారు తొమ్మిది మంది పురుషులలో ఒకరు, పన్నెండు మంది మహిళల్లో ఒకరు ఈ వ్యాధితో మరణిస్తున్నారు. గ్లోబల్ క్యాన్సర్ అబ్జర్వేటరీ అంచనా ప్రకారం 2022లో ప్రపంచవ్యాప్తంగా మూడింట రెండు వంతుల కొత్త కేసులు, మరణాలలో పది రకాల క్యాన్సర్‌లను కలిగి ఉన్నాయని చూపిస్తున్నాయి. ఊపిరితిత్తుల క్యాన్సర్ ప్రపంచవ్యాప్తంగా అత్యంత సాధారణంగా సంభవించే క్యాన్సర్. ఇవి 25 లక్షలు కేసులుతో(12.4%) ప్రథమ స్థానంలోనూ, స్త్రీలలో రొమ్ము క్యాన్సర్లు 23 లక్షల (11.6%) కేసులుతో రెండవ స్థానంలో ఉన్నాయి. కొలొరెక్టల్ క్యాన్సర్ 19 లక్షల (9.6% ) కేసులతోను, ప్రోస్టేట్ క్యాన్సర్ 15 లక్షల( 7.3%) కేసులు, పొట్ట క్యాన్సర్ 9.7 లక్షల ( 4.9%) కేసులతో తరువాత స్థానాలలో ఉన్నాయి. పురుషులలో ప్రోస్టేట్, కొలొరెక్టల్ క్యాన్సర్లు సాధారణంగా సంభవించే క్యాన్సర్లలో రెండవ, మూడవ స్థానంలో ఉన్నాయి.

**మరణాలు:**
**మొత్తం క్యాన్సర్ మరణాలలో 18 లక్షల (18.7%) మరణాలు ఊపిరితిత్తుల క్యాన్సర్, కొలొరెక్టల్ క్యాన్సర్లతో 9 లక్షలు ( 9.3%), కాలేయ క్యాన్సర్లతో 7.6 లక్షలు (7.8%), బ్రెస్ట్ క్యాన్సర్లతో 6.7 లక్షలు( 6.9%), పొట్ట క్యాన్సర్లతో 6.6 లక్షలు (6.8%) మరణాలు సంభవించాయి. మహిళలలో ప్రధాన కారణం రొమ్ము క్యాన్సర్. అదే పురుషుల విషయం వచ్చేసరికి ఊపిరితిత్తుల క్యాన్సరుగా ఉంది.**

మన దేశంలో పరిస్థితి:
140 కోట్లకు పైగా జనాభా ఉన్న మన దేశంలో క్యాన్సర్ కేసులు వేగంగా పెరుగుతున్నాయి. 2023 లో మనదేశంలో 14,96,972 క్యాన్సర్ కేసులు నమోదయ్యాయని నేషనల్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ నివేదిక చూపిస్తుంది. 2040 నాటికి భారతదేశంలో క్యాన్సర్ కేసులు రెట్టింపు అవుతాయని అంచనా. ప్రతి సంవత్సరం సుమారు ఎనిమిది లక్షల కొత్త క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయి. వీటిలో నోరు, ఊపిరితిత్తులు, తల, మెడ క్యాన్సర్లతో సహా పొగాకు సంబంధిత క్యాన్సర్లు ప్రబలంగా ఉన్నాయి. ఈ క్యాన్సర్లు చాలావరకు నివారించదగినవి. ఇవి ప్రారంభ జోక్యం, జీవనశైలి మార్పు, పొగాకు విరమణ కార్యక్రమాల ప్రాముఖ్యతను నొక్కి చెబుతున్నాయి.
క్యాన్సర్ కేసుల పెరుగుదలకు చాలా మంది రోగులు స్టేజ్ 4 లో ఉండటం పేలవమైన ఫలితాలకు దారితీస్తుంది. వైవిధ్యమైన జనాభా, ఆరోగ్య సంరక్షణ అసమానతలు ఉన్న మనదేశంలో ప్రారంభ రోగ నిర్ధారణ, చికిత్సకు సమాన ప్రాప్యతను అందించడంలో సవాళ్లను ఎదుర్కొంటోంది. మెరుగైన ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలు, ప్రజా అవగాహన ప్రచారాలు, క్యాన్సర్ సంరక్షణ సౌకర్యాల విస్తరణ ద్వారా ఈ అంతరాలను పరిష్కరించే ప్రయత్నాలు ఈ నివారించదగిన వ్యాధిని తిప్పికొట్టడానికి అవసరం.

**అవగాహనే ప్రధానం :**
సాధారణ స్క్రీనింగ్‌లు, ముందస్తుగా గుర్తించడం అనేది మనుగడ రేటును మెరుగుపరచడంలో సహాయపడే రెండు ప్రధాన అంశాలు. ప్రస్తుతం శస్త్రచికిత్స, కీమోథెరపీ, రేడియేషన్ థెరపీ, ఇమ్యునోథెరపీ, టార్గెటెడ్ థెరపీ, హార్మోన్ థెరపీ, స్టెమ్ సెల్ ట్రాన్స్‌ప్లాంట్లు, ఎమ్ – ఆర్ఎన్ఎ టీకాలు లాంటి అధునాతన చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ఏదేమైనా వివిధ రకాల క్యాన్సర్లను నివారించవచ్చు. విస్తృతమైన అవగాహన, సకాలంలో జోక్యం చేసుకోవడం ద్వారా క్యాన్సర్ భారాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. అన్నింటి కంటే ప్రధానమైంది క్యాన్సర్ను ముందుగా గుర్తించడం.

జనక మోహన రావు దుంగ
ఫోన్: 8247045230

### చిత్తడి నేలల పరిరక్షణతోనే
# జీవవైవిధ్య సంరక్షణ

**నేలపై అన్ని కాలాల్లో నీరు నిలువ ఉండగల చిన్న లేదా పెద్ద ప్రాంతాలను 'చిత్తడి నేలలు' లేదా 'వెట్‌ల్యాండ్స్' అని పిలుస్తాం. చితడి నేలలు పౌర సమాజానికి, జంతు వృక్ష జాలానికి అనేక ప్రయోజనాలను కల్పిస్తూనే పలు ఇతర సేవలను అందిస్తాయి.**

సరళ మానవ జీవనానికి చిత్తడి నేలల పరిరక్షణ అతి ముఖ్యం. మానవ తప్పిదాలు, అవగాహన లోపాలతో చిత్తడి నేలల వైశాల్యం క్రమంగా తరగడంతో వాటి పరిరక్షణకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం అనే లక్ష్యాలను అధిగమించడానికి ప్రతి ఏట 02 ఫిబ్రవరి రోజున విశ్వ మానవాళి "ప్రపంచ చిత్తడి నేలల దినం (వరల్డ్ వెట్‌ల్యాండ్స్ డే)" నిర్వహించుట ఆనవాయితీగా మారింది. 1997 నుంచి ఐరాస నేతృత్వంలో నిర్వహిస్తున్న ప్రపంచ చిత్తడి నేలల దినం–2025 నినాదంగా "పౌర సమాజ భవిష్యత్తుకు చిత్తడి నేలల పరిరక్షణ" అనే అంశాన్ని ఇతివృత్తంగా తీసుకోవడం జరిగింది. మానవాళికి, భూగోళానికి అనేక ప్రయోజనాలను కలిగిస్తున్న చిత్తడి నేలల రక్షణ బాధ్యతలను తీసుకోవడం ప్రభుత్వాల, ప్రజల కనీస కర్తవ్యమని తెలపడానికి ఈ వేదికలు ఉపయోగించుకోవడం కొనసాగుతుంది.

**ప్రపంచవ్యాప్తంగా "రామ్సర్ చిత్తడి నేలల" గుర్తింపు:**

1700 సంవత్సరం నుంచి నేటి వరకు దాదాపు 90 శాతం వరకు చిత్తడి నేలలు తరిగిపోయాయని, గత 50 ఏండ్లలో 30 శాతం తగ్గాయని ఆధునిక అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. చిత్తడి నేలల ప్రయోజనాలను గుర్తించిన ప్రపంచ దేశాలు వాటి పరిరక్షణ ప్రాధాన్యతలను చర్చించడానికి 02 ఫిబ్రవరి 1971న "చిత్తడి నేలల సదస్సు" లేదా "రామ్సర్ సదస్సు" తొలిసారి నిర్వహించి పలు మార్గదర్శకాలను రూపొందించింది. దీనికి తోడుగా ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన చిత్తడి నేలలను గుర్తించి "రామ్సర్ చిత్తడి నేలలు"గా ఒక జాబితా తయారు చేయడం జరిగింది. ఇప్పటి వరకు ప్రపంచవ్యాప్తంగా 2,400 చిత్తడి నేలల ప్రాంతాలను గుర్తించారు. అందులో 85 రామ్సర్ చిత్తడి నేలలు భారత్‌లో ఉన్నారు. భారత దేశంలో అత్యధికంగా తమిళనాడులో 18, యూపీలో 10 ఉండగా, మన తెలుగు రాష్ట్రాల్లో ఆంధ్ర ప్రదేశ్‌లోని కొల్లూరు సరస్సు మాత్రమే రామ్సర్ సైట్‌గా గుర్తింపు పొందింది. అటవీ ప్రాంతాలతో పోల్చితే చిత్తడి నేలలు మూడు రెట్లు అధిక వేగంతో తరిగిపోవడం గమనించారు.

# సాగేగుణం గల టంగ్‌స్టన్
## ఆవిష్కర్త విలియం డి.కూలిడ్జ్

### ఫిబ్రవరి 3...విలియం డి.కూలిడ్జ్ వర్థంతి

**విలియం డి.కూలిడ్జ్ ( అక్టోబరు 23 1873 - ఫిబ్రవరి 3 1975 [1] అమెరికన్ భౌతిక శాస్త్రవేత్త. సాగే గుణం కలిగిన టంగ్‌స్టన్ ఆవిష్కర్త. ఆయన X-కిరణం యంత్రాలపై అనేక ప్రయోగాలు చేశారు. ఆయన జనరల్ ఎలక్ట్రిక్ రీసెర్చ్ లాబొరేటరీకి డైరక్టర్‌గా పనిచేశారు, కార్పొరేషన్ కు ఉపాధ్యక్షునిగా కూడా ఉన్నారు. ఆయన "సాగేగుణం గల టంగ్‌స్టన్"ను అభివృద్ధి చేయడంలో ప్రసిద్ధి పొందారు. ఈ టంగ్‌స్టన్ విద్యుత్ బల్బులలో ముఖ్యమైన భాగం.**

కూలిడ్జ్ మసాచుసెట్స్ యందలి హడ్సన్ సమీపంలోని ప్రదేశంలో జన్మించారు. ఆయన 1891 నుండి 1896 లో మసాచుసెట్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (MIT) లో చేరే వరకు ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ చదివారు. లాబొరేటరీ అసిస్టెంట్ గా పనిచేసిన సంవత్సరం తరువాత ఆయన జర్మనీలో ఉన్నత విద్యను అభ్యసించడానికి వెళ్లారు. అక్కడ డాక్టరేట్లను పొందారు. ఆయన 1899 నుండి 1905 వరకు ఎం.ఐ.టి వద్ద రసాయన శాస్త్ర విభాగంలో గల ఆర్థర్ ఎ నోయ్స్ వద్ద రీసెర్చ్ అసిస్టెంట్ గా పని చేశారు.

సాగే గుణం గల టంగ్‌స్టన్
కూలిడ్జ్ 1905 లో కొత్త పరిశోధనా ప్రయోగ శాలలో జనరల్ ఎలక్ట్రిక్స్ సంస్థ వద్ద పరిశోధకునిగా పని చేయుటకు వెళ్లారు. అక్కడ ఆయన అనేక ప్రయోగాలను నిర్వహించారు. ఆయన పరిశోధన విద్యుత్ బల్బులలో ఫిలమెంటుగా ఉపయోగించే లోహంగా "టంగ్‌స్టన్" ఉపయోగించుటకు దోహద పడింది. ఆయన టంగ్‌స్టన్ లో సాగేగుణం గలదానిని అభివృద్ధి చేసారు. ఈ పరిశోధన ఫలితంగా విద్యుత్ బల్బులోని ఫిలమెంటును సులువుగా తీగలుగా మలచవచ్చు. దానిని టంగ్‌స్టన్ ఆక్సైడు ద్వారా శుద్ధి చేయవచ్చు. 1911 మొదట్లో "జనరల్ ఎలక్ట్రిక్" ఈ క్రొత్త రకం ఫిలమెంట్ తో బల్బులను మార్కెట్ లో విడుదల చేసింది. దీని ఫలితంగా ఆ సంస్థకు ముఖ్యమైన అదాయ వనరుగా ఈ బల్బుల అమ్మకం దోహద పడింది. ఆయన 1913 లో ఆయన క్రొత్త ఆవిష్కరణకు పేటెంట్ (US#1,082,933) కొరకు దరఖాస్తు చేసి పొందారు. అదే విధంగా 1928 లో యు.ఎస్. లోని కోర్టు తాను తయారుచేసిన 1913 లోని పేటెంట్ విలువైన ఆవిష్కరణగా గుర్తించింది.



**X-కిరణ నాళం అభివృద్ధి**

1913 లో ఆయన కూలిడ్జ్ నాళాన్ని ఆవిష్కరణ చేసారు. అభివృద్ధి చెందిన కాథోడుతో కూడిన X–కిరణ నాళం అనేక ఎక్స్ – కిరణ యంత్రాలలో ఉపయోగించడం వలన శరీరంలో చాలా అంతర భాగాలలో ఉన్న కాన్సర్ కణతులను కూడా కచ్చితంగా గుర్తించుటకు తోడ్పడింది. ఈ కూలిడ్జ్ నాళంలో టంగ్‌స్టన్ను ఫిలమెంట్ గా ఉపయోగిస్తారు. ఇలా ఉపయోగించుట వైద్యరంగం లోని రేడియాలజీ విభాగంలో ప్రముఖ అభివృద్ధికి దోహద పడింది. ఈ నాళం సంబంధిత ప్రాథమిక డిసైన్ ను ప్రస్తుతం కూడా ఉపయోగిస్తున్నారు. ఆయన మొట్ట మొదటి భ్రమణం చేసే ఆనోడు X–కిరణ నాళాన్ని ఆవిష్కరణ చేశారు. ఆయన 1913 లో యు.ఎస్. పేటెంట్ కోసం దరఖాస్తు చేసి 1916 లో పొందారు.

1914 లో అమెరికన్ అకాడమీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ ఆయనను రమ్‌ఫోర్డ్ ప్రైజ్ తో సత్కరించింది.
1927 లో అమెరికన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్స్ ఎడిసన్ మెడల్ ను పొందారు. ఈ మెడల్ ఆయన ప్రకాశించే విద్యుత్ కాంతి, X–కిరణాలు కళ సేవల" కు పొందారు.
1926 లో హోవార్డ్ ఎన్. పోట్స్ మెడల్, 1927 లో లూయిస్ ఇ.లెవీ మెడల్1939 లో ఫారడే మెడల్, 1944 లో ఫ్రాంక్లిన్ మెడల్ ,
1975 లో నేషనల్ ఇన్వెంటర్స్ హాల్ ఆఫ్ ఫేమ్ కు ఎంపిక కాబడినారు. ఈ ఎంపిక ఆయన తన 101 వ సంవత్సరంలో మరణించుటకు కొన్ని రోజుల ముందుగా న్యూయార్క్ లోని షెనెక్టడీలో పొందారు.

– రామ కిష్టయ్య సంగనభట్ల...
9440595494

## ముద్రగడ ఇంటిపై దాడి చేసిన వ్యక్తి..

- పిఠాపురం ఎమ్మెల్యే తాలుకా అంట.. అంబటి రాంబాబు ఫైర్



**అమరావతి, ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్) :** వైసీపీ నేత ముద్రగడ పద్మనాభ రెడ్డి ఇంటిపై జనసేన కార్యకర్త దాడి ఘటనపై మాజీ మంత్రి అంబటి రాంబాబు స్పందించారు. ముద్రగడ ఇంటిపై దాడి చేసిన వ్యక్తిని అడిగితే.. నేను పిఠాపురం ఎమ్మెల్యే తాలూకా అని చెప్పుకుంటున్నాడని తెలిపారు. దీంతో దాడి చేసిన వ్యక్తి జనసేన కార్యకర్త అని స్పష్టమైందని అన్నారు. ఇలాంటి దౌర్జన్యాలను డిప్యూటీ సీఎం ప్రోత్సహించడం సమంజసం కాదని అంబటి రాంబాబు అన్నారు. దీనిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నోరు మెదపాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ఖండించకపోతే ప్రజాస్వామ్యంలో దౌర్జన్యాలను ప్రోత్సహించినవారమవుతారని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరూ ఖండించాలని అన్నారు. ఈ ఘటనకు కూటమి ప్రభుత్వం బాధ్యత వహించాలని.. దాడి చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని నూతనంగా వచ్చిన డీజీపీ కూడా కోరుతున్నానని చెప్పారు.

**పవన్ కల్యాణ్ దాడులకు వ్యతిరేకం : ముద్రగడ కుమార్తె**

మరోవైపు ముద్రగడ నివాసంపై జరిగిన దాడిని ఆయన కుమార్తె, జనసేన నాయకురాలు బార్లపూడి క్రాంతి తీవ్రంగా ఖండించారు. నాన్నగారి ఇంటిపై దాడి జరిగిందని తెలిసి చాలా బాధపడ్డానని అన్నారు. జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎటువంటి దాడులకు అయినా వ్యతిరేకమే అని స్పష్టం చేశారు. దాడి వెనుక ఎంత పెద్దవారున్నా.. బయటి తీసి చర్యలు తీసకుంటామని హామీ ఇచ్చారు. మతిస్థిమితం లేని వ్యక్తి ఈ దాడికి పాల్పడి ఉంటాడని అనుమానంగా ఉందని అన్నారు.


## ఏపీలో అంతుచిక్కని వైరస్.. లక్షల్లో కోళ్లు మృతి



**పశ్చిమ గోదావరి, ఫిబ్రవరి2 (నినాదం న్యూస్) :** ఏపీలో కోళ్లకు అంతుచిక్కని వైరస్ కలవరపెడుతున్నది. సాయంత్రానికి ఆరోగ్యంగా కనిపించే కోళ్లు.. ఉదయం వరకు అనారోగ్యంతో మృత్యువాతపడుతున్నాయి. అలా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో రోజుకు వేల సంఖ్యలో కోళ్లు మృత్యువాత పడుతున్నాయి. దీంతో లక్షల రూపాయల నష్టం వస్తుందని కోళ్ల ఫారాల నిర్వాహకులు ఆందోళన చెందుతున్నారు. వైరస్ లక్షణాలతోనే ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో రోజుకు వేల సంఖ్యలో కోళ్లు మరణిస్తున్నాయని తెలుస్తోంది. డిసెంబర్‌లోనే ఈ వైరస్ మొదలైంది. సంక్రాంతి సమయంలో అంటే జనవరి 13 వరకు ఈ వైరస్ విజృంభించింది. ఈ వైరస్ కారణంగా ఇప్పటికే 40 లక్షల కోళ్లు చనిపోయి ఉంటాయని ఒక అంచనా. దీంతో పౌల్ట్రీ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కోళ్లకు ఈ వైరస్ రావడం ఇదే తొలిసారి ఏమీ కాదు. 2012, 2020లో కూడా ఇదే తరహాలో వైరస్ వ్యాపించింది. నాలుగేళ్ల క్రితం ఈ వ్యాధి సోకిన అనేక కోళ్లు మృత్యువాతపడ్డాయి. అప్పుడు కోళ్లు ఎందుకు చనిపోతున్నాయో కూడా తెలియని అయోమయం నెలకొంది. వైరస్ సోకి కోళ్లు మరణిస్తున్నాయనే వార్త బయటకు రాగానే అమ్మకాలు కూడా గణనీయంగా తగ్గిపోయాయి. దీంతో చికెన్ ధరలు భారీగా దిగొచ్చాయి. అప్పుడు వైరస్ సోకడానికి చాలా రోజుల సమయం పట్టింది. ఇప్పుడు మళ్లీ అదే తరహా వైరస్ వ్యాపిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ వైరస్ సోకిన కోడికి లక్షణాలు ఏమీ కనిపించవు. ఎప్పటిలాగే ఆరోగ్యంగా తిరుగుతున్నట్టే కనిపించి.. ఉన్నట్టుండి చనిపోతుంది. ఈ వైరస్ సోకితే దాని ప్రభావం నేరుగా గుండెపైనే ఉంటుందని పశువైద్యులు చెబుతున్నారు. వైరస్ సోకిన కోడికి గుండెనిండా నీరు పట్టేయడం వల్ల గుండెపోటు వంటిది సంభవించి చనిపోతాయని పేర్కొంటున్నారు. వైరస్ సోకిన కోడిని గుర్తించి వ్యాక్సిన్ వేసినా ఫలితం ఏ మాత్రం ఉండదని అంటున్నారు.

## ఏపీలో నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాలి

- ఎన్నికల కమిషనర్‌కు వైసీపీ వినతి పత్రం అందజేత



**అమరావతి, ఫిబ్రవరి2 (నినాదం న్యూస్) :** ఏపీలో ఈనెల 3న జరుగనున్న పలు మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో అక్రమాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నికి వైసీపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఏపీలో వివిధ కారణాలతో ఖాళీ అయిన తిరుపతి, నెల్లూరు, ఏలూరు, పాలకొండ, హిందుపురం, తుని, నూజివీడు గురజాల, కొవ్వూరు, నందిగామకు చెందిన మున్సిపల్‌లో మేయర్, చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్ పదవులను భర్తీ చేసేందుకు సోమవారం ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం ఎన్నికలను నిర్వహిస్తుంది. ఈ ఎన్నికల్లో అధికార పార్టీకి చెందిన నాయకులు తమ అభ్యర్థులను బెదిరిస్తున్నారని, ఆస్తుల ధ్వంసానికి పాల్పడుతున్నారని పేర్కొంటూ వైసీపీ నాయకులు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా జరిపించాలని, వైసీపీ అభ్యర్థులకు తగిన రక్షణ కల్పించాలని కోరారు. ఎన్నికలు జరిగే ప్రాంతం వద్ద గట్టి పోలీస్ బందోస్తు కల్పించాలని , సీసీ కెమెరాల మధ్య ఎన్నికల నిర్వహణ జరుగాలని ఆమెను కోరారు. ఎన్నికల్లో ఇండిపెండెంట్ అబ్జర్వర్‌లను నియమించాలని విన్నవించారు. వైసీపీకి చెందిన ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ , వెస్ట్ ఇన్‌చార్జి వేలంపల్లి శ్రీనివాస్, సెంట్రల్ ఇన్‌చార్జి మల్లాది విష్ణు , ఎమ్మెల్సీ రూహుల్లా , నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి తదితరులు కమిషనర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

## వైఎస్ షర్మిలతో సీక్రెట్‌గా విజయసాయి రెడ్డి భేటీ

- వైసీపీలో మొదలైన కంగారు!

**అమరావతి, ఫిబ్రవరి2 (నినాదం న్యూస్) :** ఏపీ రాజకీయాల్లో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. రాజకీయాల నుంచి తప్పుకొని వ్యవసాయం చేస్తానని ప్రకటించిన విజయసాయిరెడ్డి.. ఏపీ కాంగ్రెస్ ఛీఫ్ వైఎస్ షర్మిలతో మూడు రోజుల క్రితం సీక్రెట్‌గా సమావేశమైనట్లు తెలుస్తోంది. జగన్‌కు అత్యంత సన్నిహితుడిగా పేరున్న విజయసాయి రెడ్డి.. షర్మిలను కలిశారనే విషయం ఇప్పుడు వైసీపీలో కలకలం రేపింది. మూడు రోజుల క్రితం విజయసాయిరెడ్డి హైదరాబాద్ వెళ్లి.. లోటస్‌పాండ్‌లోని షర్మిలను సీక్రెట్‌గా కలిశారని ఒక వార్త బయటకొచ్చింది. దాదాపు 3 గంటల పాటు రాజకీయ అంశాలపై వారిద్దరూ రాజకీయ అంశాలపై చర్చించారని సమాచారం. అంతేకాదు మధ్యాహ్నం భోజనం కూడా షర్మిల ఇంట్లోనే చేశారని తెలుస్తోంది. ఎంత సీక్రెట్‌గా వీళ్ల భేటీ జరిగినప్పటికీ.. ఏదోలా ఈ విషయం ఇప్పుడు బయటకు పొక్కింది. దీంతో ఏపీ రాజకీయాల్లో ఏం జరుగుతుందని వైసీపీ శ్రేణులతో పాటు మిగతా పార్టీలు ఆశ్చర్యపోయి చూస్తున్నాయి. జగన్‌కు అత్యంత సన్నిహితుడిగా ఉన్న విజయసాయిరెడ్డి.. అన్ని వేళలా ఆయనకు అండగా ఉన్నారు.

## ఏపీకి నిధులు సాధించడంలో టీడీపీ విఫలం

- ఎమ్మెల్సీ బొత్స



**అమరావతి, ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్) :** కేంద్రంలోని ఎన్డీయేకు కీలక భాగస్వామ్యంగా ఉన్న టీడీపీ ఎంపీలు రాష్ట్రానికి నిధులు సాధించడంలో పూర్తిగా వైఫల్యం చెందారని వైసీపీ నాయకుడు, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఆరోపించారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి కనీస కేటాయింపులు లేవని అన్నారు. బడ్జెట్‌లో బిహార్ లబ్ధి పొందింది. కానీ ఏపీకి ప్రాధాన్యత కల్పించలేదని విమర్శించారు. గురజాడ రాసిన వ్యాఖ్యలను ప్రసంగంలో పేర్కొన్న నిర్మలా సీతారామన్ బడ్జెట్ పూర్తి పాఠాన్ని విన్న తరువాత ఏపీకి కేటాయింపులు లేకపోవడం తమకు బాధేసిందని పేర్కొన్నారు. పేద విద్యార్థులకు అండగా నిలిచేందుకు వైసీపీ చేపట్టిన అనేక కార్యక్రమాలను రద్దు చేయడం వల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాజకీయ పార్టీలు తీసుకునే విధాన నిర్ణయాల్లో విభిన్న అభిప్రాయాలున్నా అంతిమంగా ప్రజలకు ఉపయోగపడేవిధంగా ఉండాలని అన్నారు. ప్రజలకు తలసరి ఆధాయం పెంచితే కొనుగొలు శక్తి పెరిగి రాష్ట్రానికి లాభం జరుగుతుందని వివరించారు. వాస్తవాలను వక్రీకరిస్తూ పబ్బం కడుపుకోవడం కూటమి ప్రభుత్వానికి సమంజసం కాదని హితవు పలికారు. జీవనప్రమాణంలో పెంచడంలో వైసీపీ సఫలికృతమయ్యిందని వెల్లడించారు. గత ప్రభుత్వాలకు మించి కార్యక్రమాలు చేపట్టి పోటీ పడాలని సూచించారు. వైఎస్ జగన్ నాయకత్వంలో 17 మెడికల్ కాలేజీలు తీసుకురాగా 5 కళాశాలలను ప్రారంభించామని వెల్లడించారు. మెడికల్ సీట్లు అవసరంలేదని చంద్రబాబు ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయడం దౌర్భాగ్యమని ఎద్దేవా చేశారు. పోలవరం ఎత్తును 41.5 మీటర్లకు కుదించారు.

## కేంద్ర ఎన్నికల సంఘానికి ఏపీ వైసీపీ లేఖ..



**అమరావతి, ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్) :** ఏపీలోని వైసీపీ పార్టీ కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాసింది. ఈనెల 5న అన్ని జిల్లా కేంద్రాల్లో నిర్వహిస్తున్న ఆందోళన కార్యక్రమానికి అనుమతి ఇవ్వాలంటూ లేఖలో పేర్కొంది. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన తరువాత విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంట్ కింద నిధులు విడుదల చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని వెల్లడించింది. గతంలోనే తీసుకున్న నిర్ణయం మేరకు ఈనెల 5న ఫీజుపోరుకు పర్మిషన్ ఇవ్వాలని కోరుతూ వైసీపీ జనరల్ సెక్రటరీ లేళ్ల అప్పిరెడ్డి ఈసీకి లేఖను రాశారు. రాష్ట్ర ప్రభుత్వం సుమారు 3,900 కోట్ల బకాయిలను విడుదల చేయాలని కోరారు. 2019-24వరకు వైసీపీ పాలనలో రెగ్యులర్‌గా ఫీజు రియింబర్స్‌మెంట్‌ను ఇచ్చి విద్యార్థుల తల్లిదండ్రులను ఆదుకుందని అప్పిరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పట్టభద్రులు, టీచర్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడంతో ధర్నాలు, ఆందోళనలు చేయరాదు. ఈ సందర్భంగా ఈసీకి వైసీపీ లేఖ రాస్తూ అనుమతి ఫీజుపోరుకు అనుమతివ్వాలని కోరింది. ఈసీ తీసుకునే నిర్ణయం మేరకు వైసీపీ తన షెడ్యూల్‌ను మార్చుకునే అవకాశముంది.

## లిఫ్ట్‌లో చిక్కుకున్న రైలు ప్రయాణికులు

- మూడు గంటలు నరకయాతన




**అమరావతి, ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్) :** గమ్యస్థానాలకు చేరుకోవడానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రైలు ప్రయాణికులు లిఫ్ట్‌లో చిక్కుకుని మూడు గంటల పాటు నరకయాతన అనుభవించారు. ఏపీలోని ప్రకాశం జిల్లా మార్కపురం రైల్వేస్టేషన్‌లో ఈ ఘటన ఆదివారం జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రయాణికులు ప్లాట్‌ఫారం మారేందుకు రైల్వేస్టేషన్‌లోని లిఫ్ట్ వద్దకు చేరుకున్నారు. ఒక్కసారిగా లిఫ్ట్‌లో పరిమితికి మించి 14 మంది ఎక్కడంతో లిఫ్ట్ మధ్యలో ఒక్కసారిగా ఆగిపోయింది. దాదాపు 3 గంటలు లిఫ్ట్‌లోనే ఉండిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ప్రయాణికులు గట్టిగా కేకలు వేయడంతో స్పందించిన రైల్వే పోలీసులు రంగంలోకి దిగారు. టెక్నీషియన్లు అందుబాటులో లేకపోవడంతో పోలీసులే శ్రమించి వారిని బయటకు తీసుకువచ్చారు. రైల్వే అధికారుల నిర్లక్ష్యం పట్ల ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ

- సర్వదర్శనానికి 8 గంటల సమయం




**తిరుమల, ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్) :** వారాంతపు సెలువు రోజుల కారణంగా తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు 6 కంపార్టుమెంట్లలో ఉండగా టోకెన్లు లేని భక్తులకు 8 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 80,871 మంది భక్తులు దర్శించుకోగా 24,257 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.78 కోట్లు ఆదాయం వచ్చిందని తెలిపారు.

**తిరుమలలో టీటీడీ ఛైర్మన్ ఆకస్మిక తనిఖీలు**

తిరుమలలోని బూందీపోటు, పరకామణి భవనంలో టీటీడీ ఛైర్మన్ బి.ఆర్.నాయుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పరకామణి భవనంలో నాణేలు, నోట్లు, బంగారు, వెండి, ఇతర కానుకల విభజన ప్రక్రియను అధికారులను అడిగి తెలుసుకున్నారు. హుండీ లెక్కింపులో పాల్గొనే సిబ్బందిని ఏవిధంగా తనిఖీ చేస్తారని ఆరా తీశారు. పరకామణి భవనంలో సీసీ టీవీ నిఘా, భద్రత ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని ఆదేశించారు. బూందీపోటులో బూందీ తయారీ, నెయ్యి టిన్లు , పిండి మిక్సింగ్, కన్వేయర్ బెల్ట్ ద్వారా ముడి పదార్థాలను ఆలయంలోకి తరలించే విధానాన్ని పరిశీలించారు. లడ్డూ విక్రయ కేంద్రాన్ని తనిఖీ చేసి పలువురు భక్తులతో మాట్లాడారు. లడ్డూ బరువును లడ్డూ కేంద్రంలో తూకం వేసి పరాశీలించారు.

## నువ్వు అడవి దొంగ.. పెద్దిరెడ్డి బండారం బయటపెట్టిన నాగబాబు



**చిత్తూరు, అమరావతి, ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్) ::** మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై జనసేన అగ్రనేత నాగబాబు సంచలన ఆరోపణలు చేశారు. పెద్దిరెడ్డి రూ.2 లక్షల కోట్ల అక్రమాస్తులు సంపాదించారని ఆరోపించారు.అడవి దొంగ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అని ఆరోపించారు. పెద్దిరెడ్డి రూ.2 లక్షల కోట్ల అక్రమాస్తులు సంపాదించారని విమర్శించారు. అసెంబ్లీకి రాని పెద్దిరెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తిరుపతిలో చెరువులు ఆక్రమించారని ఆరోపించారు. చిత్తూరు జిల్లాలోని పుంగనూరు నియోజకవర్గం సోమల దగ్గర ఇవాళ(ఆదివారం) "జనంలోకి జనసేన" పేరిట జనసేన భారీ బహిరంగ సభ నిర్వహించింది. ఈ సభలో నాగబాబు పాల్గొని వైసీపీ, పెద్దిరెడ్డిపై షాకింగ్ కామెంట్స్ చేశారు. అవినీతి చేసిన వైసీపీ నేతలను జైలుకు పంపిస్తామని నాగబాబు హెచ్చరించారు. వైసీపీ ఖాళీ అయిపోతోంది.. వచ్చే ఎన్నికల్లోపు వైసీపీలో ఎవరూ ఉండరని నాగబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు.

**పెద్దిరెడ్డి వారిని బెదిరించారు..**

పెద్దిరెడ్డిని ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపిస్తే అసెంబ్లీకి ఎందుకు రాలేదు. పెద్దిరెడ్డి ఎమ్మెల్యే పదవికి వెంటనే రాజీనామా చేయాలి. జగన్ రెడ్డితో పాటు 11మంది వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రావాలి. పెద్దిరెడ్డికి ఇక్కడెవరూ భయపడటం లేదు. పెద్దిరెడ్డి అన్యాయాలు, అక్రమాలు అన్నీఇన్నీ కావు. భూకబ్జాలు చేసి మదనపల్లె సబ్ కలెక్టరేట్‌లో ఫైళ్లను దగ్ధం చేయించారు. తిరుపతిలో చెరువులను ఆక్రమించారు. పాలను తక్కువ ధరకే విక్రయించాలని పాడి రైతులను బెదిరించారు. అటవీశాఖ భూములను ఆక్రమించి ప్రభుత్వ నిధులతో రోడ్లు వేయించారు. వైసీపీలో అక్రమాలకు పాల్పడిన ఏ ఒక్కరిని వదలం. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది. ప్రజా సంక్షేమంపైనే దృష్టి పెట్టాం. కాస్త సమయం ఇచ్చి వైసీపీ మాజీ మంత్రుల భరతం పడతాం. వైసీపీ నేతలు పగటికలలు కంటున్నారు. వైసీపీ ఖాళీ అవుతోంది..విజయసాయిరెడ్డి పార్టీ వదిలి వెళ్లిపోయాడు. వచ్చే ఎన్నికల్లోపు ఏ ఒక్కరూ వైసీపీలో ఉండే అవకాశం లేదు. అధికారంలోకి వచ్చి ఏడు నెలలు కాకముందే ఏమీ చేయలేదంటూ వైసీపీ నేతలు విమర్శలు చేయడం హాస్యాస్పదం. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరాయంగా కొనసాగిస్తున్నాం. పెన్షన్లను ఎలాంటి ఆటంకం లేకుండా ఇస్తున్నాం. ఎన్డీయే ప్రభుత్వంలో పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తున్నారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు తీసుకువచ్చాం. విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ కాకుండా చేశాం. గంజాయి, డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపాం. కర్నూలులో హైకోర్టు బెంజ్ ఏర్పాటు చేస్తున్నాం. అన్న క్యాంటీన్లను ప్రారంభించాం. వైసీపీ నేతలకు కళ్లు కనిపించడం లేదా..? ఏడునెలల్లో మేము చేసిన అభివృద్ధి వైసీపీకి కనిపించలేదా" అని నాగబాబు ప్రశ్నించారు.

## ముద్రగడ ఇంటిపై జనసేన కార్యకర్త దాడి..

- ట్రాక్టర్‌తో వచ్చి బీభత్సం

**కిర్లంపూడి, ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్) :** వైసీపీ నేత ముద్రగడ పద్మనాభ రెడ్డి ఇంటిపై జనసేన కార్యకర్త దాడికి దిగాడు. కిర్లంపూడిలోని ముద్రగడ నివాసానికి ఆదివారం తెల్లవారుజామున గంగాధర్ అనే జనసేన కార్యకర్త ట్రాక్టర్ తీసుకుని వచ్చి బీభత్సం సృష్టించాడు. ఇంటి ముందు ర్యాంప్‌పై పార్క్ చేసిన కారును ఆ ట్రాక్టర్‌తో ఢీకొట్టాడు. అక్కడే ఉన్న వైసీపీ జెండాలను పీకేసి, ఫ్లెక్సీలను చించేశాడు. అనంతరం జై జనసేన అంటూ నినాదాలు చేశారు. ఈ దాడిపై పోలీసులకు ముద్రగడ సమాచారం ఇచ్చారు. దీంతో ఘటనాస్థలికి వచ్చి పోలీసులు పరిశీలించారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిందితుడిని జగపతి నగరానికి చెందిన గంగాధర్‌గా గుర్తించారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. ఇది తాగిన మైకంలో చేసిన చర్యనా? లేదంటే ఎవరైనా కుట్రపూరితంగా చేయించారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. ముద్రగడ నివాసంపై దాడి జరిగిన విషయం తెలియగానే వైసీపీ శ్రేణులు, ముద్రగడ అభిమానులు హుటాహుటిన ఆయన ఇంటికి చేరుకున్నారు. దాడికి పాల్పడిన వ్యక్తిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కాసేపు అక్కడ ఉత్కంఠ వాతావరణం నెలకొంది.

## టీటీడీ బోర్డు ఎక్స్ అఫిషియో సభ్యునిగా దేవాదాయశాఖ కమిషనర్ ప్రమాణం



**తిరుమల, ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్) :** టీటీడీ ధర్మకర్తల మండలి ఎక్స్ అఫిషియో సభ్యునిగా దేవాదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్ ఆదివారం తిరుమల శ్రీవారి ఆలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం , శ్రీవారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, బోర్డు సెల్ డిప్యూటీ ఈవో ప్రశాంతి, పేష్కార్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి తొక్కిసలాట ఘటనపై రెండోరోజు కొనసాగిన విచారణ

**తిరుమల, ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్) :** తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనపై న్యాయ విచారణ ప్రారంభమైంది. విచారణ అధికారి రిటైర్డ్ జడ్జి, జస్టిస్ సత్యనారాయణ మూర్తి ఆదివారం తిరుపతిలో పర్యటించారు. తొలిరోజు జిల్లా కలెక్టర్, ఎస్పీ హర్షవర్ధన్ రాజా విచారణ ముందు హాజరై వివరాలు అందజేశారు. అనంతరం ఘటన జరిగిన పద్మావతి పార్కును రిటైర్డ్ జడ్జి సందర్శించారు. జరిగిన ఘటన వివరాలను, ప్రమాదానికి గల కారణాలను అక్కడి అధికారులతో క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. రెండో రోజు కలెక్టర్ కార్యాలయంలో టీటీడీ ఈవో శ్యామలరావు విచారణ అధికారి ముందు హాజరయ్యారు. రుయా, స్విమ్స్ వైద్యుల నుంచి నివేదికను తెప్పించుకుని పరిశీలించారు. జనవరి 10న వైకుంఠ ద్వారా దర్శనాల సందర్భంగా రెండు రోజుల ముందు నుంచి తిరుపతిలో దర్శనాల టోకెన్లను జారీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 8వ తేదీన జరిగిన తొక్కిసలాటలో 6గురు చనిపోగా 50 మంది గాయపడ్డారు. ఈ ఘటనపై స్పందించిన ప్రభుత్వం విచారణకు ఆదేశించింది.

## పక్కింటి యువతి స్నానం చేస్తుండగా వీడియో తీశాడు..

- చివరకు ప్రాణం తీసుకున్నాడు!

**అనంతరం, ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్) :** పక్కింటి యువతి స్నానం చేస్తుండగా ఓ యువకుడు వీడియో తీయడం పెను విషాదానికి దారి తీసింది. తనను వీడియో తీయడం గమనించిన యువతి.. కుటుంబసభ్యులకు చెప్పడంతో సదరు యువకుడిని చితకబాదారు. అతన్ని ఇంట్లోనే బంధించారు. దీంతో పరువు పోయిందని భావించిన సదరు యువకుడు అదే ఇంట్లో కేబుల్ వైర్లతో ఉరేసుకున్నాడు. ఏపీలోని విశాఖలో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. విజయనగరం జిల్లా పూల్‌బాగ్ ప్రాంతానికి చెందిన గొండేటి తాతారావు, పార్వతి దంపతుల రెండో కుమారుడు భాస్కరరావు (30).. వైజాగ్‌లోని ఫార్మాసిటీలోని ఒక కంపెనీలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నాడు. గాజువాక శ్రీనగర్ సమీపంలోని శ్రీరాంనగర్‌లో కిరాయికి ఉంటుడున్నాడు. పెళ్లి కాకపోవడంతో రూంలో ఒంటరిగానే ఉంటున్నాడు. ఈ క్రమంలోనే శనివారం ఉదయం పక్కింటి యువతి స్నానం చేస్తుండగా మొబైల్ ఫోన్‌లో వీడియో తీశాడు. ఇది గుర్తించిన యువతి కుటుంబసభ్యులు భాస్కర్‌రావును నిలదీశారు. వెంటనే అతని ఫోన్ లాక్కొని వీడియోను డిలీట్ చేయించారు. అనంతరం భాస్కరరావుపై యువతి కుటుంబసభ్యులు చేయి చేసుకున్నారు. అంతటితో ఆగకుండా అతని తల్లిదండ్రులను పిలిపించి సంగతి చూస్తామని బెదిరించారు. అతన్ని ఓ గదిలో నిర్బంధించారు. విజయనగరంలో ఉండే తల్లిదండ్రులకు ఫోన్ చేసి విషయం చెప్పి రప్పించారు. వారు వైజాగ్‌కు వచ్చిన తర్వాత తలుపులు తీసి చూడగా.. భాస్కరరావు నిర్జీవంగా కనిపించాడు. ఆ గదిలోని సీలింగ్ ఇనుపరాడ్డుకు కేబుల్ వైరుతో ఉరేసుకుని కనిపించాడు. దీంతో భాస్కరరావు తల్లిదండ్రులు హతాశులయ్యారు. తన కుమారుడి ముఖంపై గాయాలున్నాయని.. కావాలనే తన కుమారుడిని కొట్టి చంపేశారని భాస్కరరావు తల్లిదండ్రులు ఆరోపించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని విచారణ చేపట్టారు. భాస్కరరావు తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు యువతి సహా మరో నలుగురు కుటుంబసభ్యులపై పోలీసులు కేసు నమోదు చేశారు. గాయపరచడం, గదిలో నిర్బంధించడం నేరమని.. అందుకే ఘటనకు కారణమైన ఐదుగుర్ని అదుపులోకి తీసుకున్నామని పోలీసులు తెలిపారు.

## జగన్ చేసిన పాపం.. రాష్ట్రానికి శాపం

**అమరావతి, ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్) :** డబుల్ ఇంజన్ సర్కార్ వల్లే రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్ట్, స్టీల్ ప్లాంట్, జల జీవన్ మిషన్ పొడిగింపు తదితర ప్రయోజనాలు రాష్ట్రానికి కలిగాయని ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఆదివారం అమరావతిలో మంత్రి నిమ్మల రామానాయుడు విలేకర్లతో మాట్లాడుతూ.. గతంలో పోలవరం ప్రాజెక్టులో ఎప్పుడూ లేని పేజ్-1, పేజ్-2 లు లేవని.. కానీ 2019 అనంతరం గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీసుకు రావడం ద్వారా తీవ్రమైన తప్పిదం చేశారని విమర్శించారు. పోలవరం ప్రాజెక్ట్ చరిత్రలో 41.15 మీటర్లు.. 45.72 మీటర్లు అంటూ రెండు పేజ్‌లను కేంద్రానికి పంపి వైఎస్ జగన్ చేసిన పాపం నేడు రాష్ట్రానికి శాపంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సీఎం చంద్రబాబు హయంలో 18 నెలల పాటు శ్రమించి పూర్తి చేసిన డయాఫ్రమ్ వాల్‌ను ధ్వంసం చేసిన జగన్.. చరిత్ర హీనుడిగా మిగిలిపోతాడని మండిపడ్డారు. పోలవరం ప్రాజెక్ట్ విషయంలో గత సీఎం వైఎస్ జగన్ చేసిన తప్పిదాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సరిదిద్దుతున్నారని తెలిపారు.

# కేంద్ర బడ్జెట్‌లో మరోసారి తెలంగాణకు మొండిచేయి

- కార్పొరేట్లకు రాయితీలు పేదలకు భారాలు
- అందని ద్రాక్ష పండుల కేంద్ర బడ్జెట్
- కేంద్ర బడ్జెట్లో తెలంగాణ ప్రజలకు తీవ్ర అన్యాయం
- కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డ యూత్ మండల అధ్యక్షులు కాకా రమేష్



**దమ్మపేట, ఫిబ్రవరి 2(నినాదం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షులు కాకా రమేష్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనసులోయ్ అని చెప్పి కేంద్ర బడ్జెట్ ని ప్రారంభించిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ దేశ ప్రజల నోళ్ళల్లో మట్టి కొట్టినట్లు బడ్జెట్ కేటాయింపులు చేశారని ఎద్దేవా చేశారు. పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి ఒక్క పైసా కూడా కేటాయించకపోవడం సిగ్గుచేటని, తెలంగాణ రాష్ట్రం పట్ల కేంద్రం వివక్ష చూపిస్తుందని మండిపడ్డారు. ఎన్డీఏ మిత్రపక్షాలకు, ఎన్నికలు జరిగే రాష్ట్రాలకే అధిక మొత్తంలో నిధులు కేటాయించి తెలంగాణ రాష్ట్రాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం చాలా బాధాకరమైన విషయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వల్ల పేదవాళ్లకు సామాన్యులకు ఒరిగిందేమీ లేదన్నారు. పేదవాళ్లు సామాన్యులు గురించి ఆలోచించని బడ్జెట్ అవసరమా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం అడిగిన బడ్జెట్ లో ఎలాంటి కేటాయింపులు చేయకపోవడం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్రంలో గెలిచిన 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర సహాయ మంత్రులు ఉన్న రాష్ట్రానికి ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. అవాకులు చవాకులు మాట్లాడడం తప్ప రాష్ట్రానికి నిధులు అడిగి తెచ్చే ధైర్యం వారికి లేదన్నారు. చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం కేంద్రాన్ని గట్టిగా నిలదీసి నిధులు రాబట్టాలని అయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొండ్రు శ్రావణ్, వగ్గేలా వీరభద్రం, నందిగాం గౌతమ్, మోకాళ్ళ వితేజ్, వల్లెపు శివనాగరాజు, సిపిఎం నాయకులు పెనుబల్లి నానారావు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ టేకు కలప పట్టివేత



**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 2 నినాదం న్యూస్ :** మండల కేంద్రంలోని అక్రమంగా నిల్వ ఉన్న టేకు కలపను స్వాధీన పరుచుకున్న సంఘటన నడిమిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని లొద్దిగూడేం గ్రామంలో చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళితే ఆదివారం కాచనపల్లి రేంజి పరిధిలో గల నడిమిగూడెం గ్రామపంచాయతీ లొద్దిగూడెం గ్రామ చివరలో అక్రమంగా నిల్వ ఉన్న సుమారు 60 వేల రూపాయలు టేకు కలపను ఎఫ్ఆర్ఓ రేంజర్ చలపతిరావు ఆదేశాల మేరకు సెక్షన్ ఆఫీసర్ వెంకన్న ఆధ్వర్యంలో ఫారెస్ట్ సిబ్బందితో టేకు కలపను స్వాధీన పరుచుకున్నారు. ఇట్టి కలప సుమారు 60000 ఉంటుందని వారన్నారు. అనంతరం ఆ టేకు కలపను ట్రాక్టర్ సహాయంతో ఇల్లందు ఫారెస్ట్ డిపోకి తరలించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సిబ్బంది లక్ష్మణ్, నరేష్, జితేందర్, వీరేందర్ పాల్గొన్నారు.

## తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్న కేంద్ర ప్రభుత్వం

- తెలంగాణ ఉద్యమకారుడు ముళ్ళపూడి



**దమ్మపేట, ఫిబ్రవరి 2(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ పై కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని తెలంగాణ ఉద్యమ నాయకుడు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముళ్లపూడి వెంకటేశ్వరరావు విమర్శించారు. తెలంగాణ బడ్జెట్ కేటాయింపు పై కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, బిజెపిది స్వార్థపు బడ్జెట్ అని తెలంగాణ రాష్ట్రం అంటే ఆ పార్టీకి ద్వేషమని అన్నారు. తెలంగాణలో 8 మంది ఎంపీలు ఇద్దరు కేంద్ర సహాయ మంత్రులు ఉన్న రాష్ట్రానికి చేసింది ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై కక్ష సాధింపు చర్యలు మానుకొని బిజెపి ఎంపీలు, కేంద్ర మంత్రులు కేంద్రాన్ని నిలదీసి తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.

## కేంద్ర బడ్జెట్‌లో గిరిజనులకు తీవ్ర అన్యాయం

- భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్



**మహేశ్వరం, ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్):** పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ఏడాది బడ్జెట్ కేటాయింపుల్లో గతంలో ఎన్నడు లేని విధంగా గిరిజనుల అభివృద్ధి, సంక్షేమానికి తీవ్ర అన్యాయం జరిగిందని భారత్ గోర్ బంజారా ఒక ప్రకటనలో తీవ్రంగా ఆరోపించారు. వికసిత్ భారత్ అంటూ ప్రచారాన్ని ఊదరగొట్టిన కేంద్ర మంత్రులు బిజెపి ప్రభుత్వం గిరిజనులను మరింత పేదరికంలో నెట్టే విధంగా బడ్జెట్ కేటాయింపులున్నాయని విమర్శించారు.

# తన ఉనికిని కాపాడుకోవడం కోసమే రేగ పర్యటన

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామ నరసయ్య



**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 2 నినాదం న్యూస్:** ఆళ్లపల్లి మండలంలో మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తనకు రాజకీయ బిక్ష పెట్టిన కాంగ్రెస్ పార్టీ అని మరచి తన ఉనికిని కాపాడుకోవడం కొరకు పర్యటిస్తూ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న 6 గ్యారంటీలపై నిరాధారమైన వ్యాఖ్యలు చేయడం అది సరైనది కాదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామ నరసయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు రేగ చేసిన వాక్యాలపై ఖండిస్తూ ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... గత అధికారంలో 10 సంవత్సరాలలో దళితులకు మూడు ఎకరాల భూమి అని చెప్పి అర్హులైన వారికి ఒక్క రేషన్ కార్డు ఇవ్వకుండా తెలంగాణ ప్రజలపై లక్షల కోట్లు అప్పులు చేసి గత మంత్రులు ఎమ్మెల్యేలు పంచుకున్నారు. ఇకనైనా పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుపై, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై అనవసరంగా మాట్లాడితే ఎమ్మెల్యే ఎలక్షన్ తర్వాత బిఆర్ఎస్ పార్టీ పరిస్థితి ఇలా ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత మీ నాయకుల పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ప్రచార కమిటీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్, మండల కార్యదర్శి గుంతోజు సదానందచారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ హతహర్, తులం ముత్తిలింగం, చిరునవ్వుల శ్రీనివాసరావు, ఆళ్లపల్లి మండల యూత్ అధ్యక్షుడు వాసం శ్రీనాథ్, భరత్, గొగ్గెల భాస్కర్, ఎస్కే పర్వీన్, సునీత, మడత కుమారి, కోనేటి వీరభద్రాచారి, మోకల శేఖర్, భద్రం, చింత బాలకృష్ణ, బూర్ణరవి, వజ్జనరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్కుల అభివృద్ధి అందరి బాధ్యత





- పార్కులలో వృక్ష సంపద పెంచితే
- ఆరోగ్యకరమైన ప్రాణవాయు లభిస్తుంది
- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్):** కాలనీలలో పార్కుల అభివృద్ధికి అందరూ బాధ్యత వహించాలని ఎమ్మెల్యే కేపీ వివేకానందు తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ శ్రీవేణి ఎంక్లేవ్ లో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక డివిజన్ కార్పొరేటర్ బిజెపి నేత రావుల శేషగిరి తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పార్కును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కార్పొరేటర్ మాట్లాడుతూ పార్కులు అన్ని కాలాల్లోనూ పచ్చని వృక్ష సంపదలతో పాటు రంగురంగుల పూల మొక్కలు నడవడానికి ఇబ్బంది లేకుండా గడ్డిని పెంచుకోవాలని అప్పుడే మనిషి ఆరోగ్యంగా జీవించుటకు కావలసిన ప్రాణవాయువు పుష్కలంగా లభిస్తుందని పేర్కొన్నారు. పార్కులలో ఉదయం సాయంత్రం వేళల్లో స్థానికులు ఆరోగ్యంగా జీవించుటకు నడకతో పాటు తీరిక వేళల్లో పార్కులలో పెంచిన చెట్ల దగ్గర వద్ద బెంచీలపై కూర్చొని కాలక్షేపం చేయడానికి స్నేహితులతో మంచి చెడులు మాట్లాడుకోవడానికి ఎంతగానో దోహదపడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అభివృద్ధి కమిటీ సభ్యులు, నాయకులు కాలనీవాసులు పాల్గొన్నారు.

# జనహృదయనేతకు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ





- ఘనంగా డిసిసి ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి జన్మదిన వేడుకలు
- జన్మదిన వేడుకల్లో పాల్గొన్న చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ భీమ భరత్

**చేవెళ్ల, ఫిబ్రవరి02(నినాదం న్యూస్):** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చేవెళ్ళ మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగి రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఆదివారం చెవల పట్టణ కేంద్రంలోని మోడల్ కాలనీలో ఏర్పాటుచేసిన డిసిసి ఉపాధ్యక్షులు బండారి ఆగి రెడ్డి జన్మదిన వేడుకలకు చేవెళ్ల కాంగ్రెస్ అసెంబ్లీ రీచార్జ్ పామేన భీమ్ భరత్ వి ఎస్ ఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, ముడిమేల పిఎసిఎస్ గోనె ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. కేకు కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పేద ప్రజలకు అండగా ఉంటూ అండగా అండగా ఉండేందుకు ఆ భగవంతుడు మరింత శక్తిని చేకూరాలని చూడాలని ఆకాంక్షించారు. యూత్ కాంగ్రెస్ నాయకులు పెంట రెడ్డి, మద్దెల శ్రీనివాస్ , మధుసూదన్ గుప్తా ,మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ , సుశాంత్ శంకర్ పల్లీ సీనియర్ నాయకులు ఎం డీ ఎజాజ్ , ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**భీమదేవరపల్లి, ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ (సీతారాంపూర్) ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం భావోద్వేగాల నడుమ సాగింది. 2007 - 2008 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు అదే పాఠశాల ఆవరణంలో వేదిక ఏర్పాటు చేసుకొని కలిశారు. చదువుకున్న నాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు చదువులు చెప్పిన గురువులను శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. ఆటపాటలతో ఉదయం నుండి సాయంత్రం వరకు పాఠశాల ఆవరణంలో సందడి చేశారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సునీత రాణి, నాటి ఉపాధ్యాయులు తిరుపతి రెడ్డి, సదాశివరెడ్డి, వేణుగోపాల్, ఎల్లారెడ్డి, మల్లికార్జున్, శ్రీనివాస్, ఝాన్సీరాణి, ఉమాదేవి, రాజేశ్వరి, తదితరులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు



# 6న పాలేరు నియోజకవర్గ యాదవుల సమావేశం



**ఖమ్మం, ఫిబ్రవరి02(నినాదం న్యూస్):** అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఈనెల 6 వ తారీఖున ఎస్ ఆర్ బ్రదర్స్ ఫంక్షన్ హాల్, కూసుమంచిలో పాలేరు నియోజకవర్గం స్థాయి యాదవులు, గొర్రెల పెంపకం దారుల సమావేశం జరుగుతుందని, యాదవుల,గొర్రెల పెంపకం దారుల సమస్యల పరిష్కారం కొరకు జరిగే ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పిలుపునిచ్చారు. ఈరోజు ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరిలో పాలేరు నియోజకవర్గ స్థాయి యాదవుల విస్తృత స్థాయి సమావేశము కొరకు కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. అనంతరం అఖిల భారత యాదవ మహాసభ నాయకులు మాట్లాడుతూ ఏ పార్టీ అయినా అధికారంలోకి రాకముందు యాదవులకు అనేక హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకుంటున్నారే తప్ప యాదవులకు ఎప్పుడు న్యాయం చేయలేదని, యాదవుల కులవృత్తి అయిన గొర్రెల పెంపకం ను అభివృద్ధి చేస్తామని హామీలు ఇచ్చి, చివరికి మోసం చేస్తున్నారని మనం వాటిని భరించటం మనకు అలవాటైందని ముఖ్యంగా యాదవులు ఐక్యంగా నిలబడి సమస్యలకు పోరాటం చేయకపోవడం కూడా ఇందుకు ప్రధాన కారణం అని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లో యాదవులకు సముచిత ప్రాధాన్యత ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా గొర్రెల పెంపకం దారులకు న్యాయం చేయాలని, చేయని పక్షంలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి ఐక్యంగా సమస్యలపై యుద్ధాన్ని చేస్తామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా, రాష్ట్ర జాతీయ స్థాయి నాయకులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొరిమేకల నాగేశ్వరరావు, సోమనబోయిన లింగయ్య మారుతీ ఎట్టయ్య, పొదిలా సతీష్,గోనె వెంకటనారాయణ గజ్జి సూర్య నారాయణ, మెండెం వెంకటేశు గొల్లన వీరభద్రం, నాగన బోయిన నాగరాజు, మాలెపు కృష్ణయ్య, బుర్ర రాధాకృష్ణ, కాశయ్య బొల్లినేని నాగేశ్వరరావు, బట్టు మధు, మాగంటి చందర్ రావు, మాగంటి కేశవరావు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## లక్షడప్పులు వేల గొంతులు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**కొడంగల్ ఫిబ్రవరి 2(నినాదం న్యూస్):** ఈనెల 7న హైదరాబాద్‌లో ఎంఆర్పిఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించే లక్షగొంతులు-వేలడప్పులు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎంఆర్పిఎస్ నాయకులు సోమశేఖర్ మాదిగ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని ప్రతిగ్రామం నుండి మాదిగ ,మాదిగ ఉపకులాల బిడ్డలు డప్పుసంకనేసుకొని దండుగా బయలుదేరాలనీ కోరారు.ఎస్సీ వర్గీకరణ తో మాదిగ మాదిగ ఉపకులాలకు విద్య ఉద్యోగ సామాజిక, రాజకీయ లలో దక్కాల్సిన వాటా దక్కుతుందనీ అన్నారు.ఎస్సీ వర్గీకరణ కు రాష్ట్రంలోని మేధావులు కళాకారులు, ఇతర కుల సంఘాల నాయకులు సైతం మద్దతునిస్తున్నారనీ గుర్తుచేశారు. ఈకార్యక్రమంలో దస్తప్ప మాదిగ దాము మాదిగ అశోక్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర బడ్జెట్లో తెలంగాణపై వివక్ష



**మహేశ్వరం, ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ పట్ల వివక్షకు నిరసనగా టీపీసీసీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్, దేప భాస్కర్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దలు కమిటీ సభ్యులు పెద్దలు పాల్గొన్నారు.


## నూతన వధూవరులకు ఆశీర్వాదం



**చేవెళ్ల, ఫిబ్రవరి02(నినాదం న్యూస్):** చేవెళ్ల మండలం రావులపల్లి గ్రామ సీనియర్ నాయకులు సుదర్శన్ గౌడ్ గారి కూతురి వివాహ మహోత్సవంలో రంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి జ్యోతి భీమ్ భరత్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్ళు , యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్లో తెలంగాణకు మొండిచేయి

- మాజీ మంత్రి, మాజీ ఎంపీ రవీంద్ర నాయక్



**మహేశ్వరం, ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్):** ప్రధాని మోడీ తెలంగాణా ఏర్పాటుపై " తల్లిని చంపి బిడ్డను బతికించారని చెప్పిన రోజే తను తెలంగాణాకు బద్ద వ్యతిరేకినని చెప్పకనే చెప్పారని మాజీ మంత్రి, మాజీ ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేత రవీంద్రనాయక్ తెలిపారు. ఆదివారం యాకుత్ పురా నియోజకవర్గం సైదాబాద్ మండలం ఐఎస్ సదన్ డివిజన్ వినయ్ నగర్ పరిధిలోని భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్ కార్యాలయంలో మాజీ ఎంపీ ఈ సందర్భంగా మాట్లాడారు, కేంద్ర బడ్జెట్‌పై తెలంగాణా ప్రజలు నమ్మి 8 ఎనిమిది మంది యంపీలను గెలిపిస్తే ఈ బడ్జెట్టే కాకుండ, గతంలో రాష్ట్రానికి రావల్సిన నిధులను కూడా విడుదల చేయకుండ తెలంగాణ పట్ల సవతితల్లి ప్రేమను చాటిన మోడీ కేవలం సబ్కా సాత్, సబ్ వికాస్ అంటారు కానీ తెలంగాణ ప్రజలు, కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్కు అర్హులు కారా? లేక తెలంగాణ వికాస్, సాథ్ కావొద్దా మోడ జవాబివ్వాలన్నారు. తెలంగాణలో గతంలో 10 సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లో చేసిన ఆర్థిక విధ్వంసం, చేసిన అడ్డగోలు అప్పులు, భూములతో సహా అనేక కుంభ కోణాలు చేస్తుంటే కళ్ళు చెవులు మూసుకుని ఎలాంటి చర్యలు తీసుకోకుండా కేంద్ర బీజేపీ ప్రభుత్వం తాత్సారం చేసింది నిజంకాదా? అని ప్రశ్నించారు. మోడీ పదే పదే కల్వకుంట్ల కేసీఆర్ కుటుంబానికి తెలంగాణ ఏటీఎం అయ్యిందని కేంద్రం ఉచ్చు బిగుస్తుందని అనేక సార్లు అఫిషియల్గా, పబ్లిక్ మీటింగులలో అనేక మార్లు ఊటంకించి కనీసం భయంకరమైన ఫోన్ ట్యాపింగులపై కూడ చర్యలు తీసుకో లేదనేది నిజాంకాదా బీజేపీ నాయకులు సమాధానం చెప్పాలన్నారు. అభివృద్ధికి నోచుకోని, వెనకబడిన ప్రాంతాలు, ఉద్యోగ ఉపాధి లేక అశాంతి నెలకొన్న ప్రాంతాలలో కేవలం శాంతిభద్రతల సమస్యలని కేంద్ర ప్రభుత్వం వేలాది కోట్ల నిధులు కేటాయించే ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఆయా ప్రాంతాల్లోని యువతకు ఉద్యోగ ఉపాధికి ప్రత్యేక బడ్జెట్, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి అక్కడి ప్రాంతం ప్రజలను భరోసాలో తీసుకొని అశాంతి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్, తమిళనాడు బంజారా సంఘం అధ్యక్షులు రామావత్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన తండాల రోడ్ల పనులను నిలిపివేసిన కాంగ్రెస్

## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి





**నర్సంపేట ఫిబ్రవరి 2 ( నినాదం న్యూస్ ) :**
గిరిజన తండాల రోడ్ల పనులు రద్దు చేయడం ప్రజాస్వామ్యంలో హేయమైన చర్య అని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మండిపడ్డారు. వరంగల్ జిల్లా ఖానాపురం మండలం మంగళవారిపేటలోని గిరిజన తండాలకు గ్రామాల లింక్ రోడ్ల దుస్థితిని అదివారం నర్సంపేట మాజీ ఎమ్మె ల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ పాలనలో తాను నర్సంపేట శాసనసభ్యుడిగా ఉన్న సమయంలో నర్సంపేట నియోజకవర్గంలో ఖానాపురం మండలంలో మంగళావారిపేట గిరిజన గ్రామాలతో పాటు ఇతర మండల పరిధిలోని మారుమూల గిరిజన తండాలకు , గ్రామాలకు లింకు రోడ్లను మంజూరు చేయటం జరిగిందని తెలిపారు. సదరు పనులు బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే టెండర్లు పూర్తి కాగా కంకర పోసి పనులు ప్రారంభించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక నర్సంపేట శాసనసభ్యులు ముందుచూపు లేకుండా ఒక విజన్ అంటూ లేకుండా పనులను రద్దు చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. పనుల నిలుపుదలతో తండాల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలతో గిరిజన గ్రామాల లింక్ రోడ్లు సుమారు 100 కి.మి మేర రోడ్ల పనులు నిలిచిపోవడంతో కంకర తేలి ప్రజలు కనీసం నడవలేని దుస్థితిలో నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కంకర తేలిన రోడ్లతో ప్రమాదాలు జరిగి గాయాల పాలవటం ,మృత్యువాత పడ్డ సంఘటనలు ఇటీవల నియోజకవర్గంలో చూసామన్నారు.అభివృద్ధి అనేది నిరంతరమైందని అలాంటిది రోడ్ల పనులు రద్దు చేయడం ప్రజాస్వామ్యంలో హేయమైన చర్య అని మండిపడ్డారు.పంచాయతీ ఎన్నికల పేర కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామాకు తెరలేపిన విషయాన్ని ప్రజలు పసిగట్టారని స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ తగిన గుణపాఠం చెబుతారని విమర్శించారు.గ్రామాల్లో, తండాల్లో రోడ్ల పనులను రద్దు చేసి ఏ మొహం పెట్టుకుని రేపు గ్రామాల్లో ఓట్లకు వస్తారో గ్రామ ప్రజలే తేల్చుకుంటారన్నారు. రోడ్ల పనులు అర్ధాంతరంగా ఆపేసి , నిధులు మళ్ళించి సొంత కాంట్రాక్ట్ పనుల కోసం వాడుకుంటున్నారని ఆరోపించారు.గిరిజన గ్రామాల్లోకి వచ్చి ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో పాకాల మున్నేరు వాగు మీద మూడు బ్రిడ్జిలు మంజూరు ఇచ్చి టెండర్లు పూర్తి చేస్తే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినాక తట్టెడు మట్టి తీయలేదని దుయ్యబట్టారు.ఈకార్యక్రమంలో బీఆర్ ఎస్ ఖానాపురం మండల పార్టీ అధ్యక్షులు మహలక్ష్మి వెంకటనర్సయ్య ,మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు , ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి , మాజీ జెడ్పీటీసీ స్వప్న - బత్తిని శ్రీనివాస్ గౌడ్ , బీఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర కళ్యాణంలో పాల్గొన్న పెద్ది

**నర్సంపేట, ఫిబ్రవరి 2(నినాదం న్యూస్):**



నర్సంపేట నియోజకవర్గం లోని ధర్మరావుపేట గ్రామం లో శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ పగడాల వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంఆదివారం జరిగింది. ఈ చతుర్దశి వార్షికోత్సవం లో భాగంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ పగడాల వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యార్థం, 1 కోటి 50 లక్షలతో బీటీ రోడ్డును మరియు సీసీ రొడ్డును మంజూరు చేయడం జరిగిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓడిసిఎంఎస్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి, మాజీ వైస్ ఎంపీపీ,మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మండల పార్టీ నాయకులు, క్లస్టర్ బాధ్యులు గ్రామ పార్టీ అధ్యక్షులు,నాయకులు,భక్తులుపాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్లో కార్మిక వర్గానికి మొండిచేయి

**నర్సంపేట,ఫిబ్రవరి 2(నినాదం న్యూస్):**



2025-26 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక వర్గానికి మొండి చేయి చూపిందని బీఆర్ టీయు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం తీసుకురావడానికి అనేక సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేయాల్సిన తరుణంలో ఆ దిశగా బడ్జెట్లో కేటాయింపులు, కేటాయించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికే ఉన్న భవన నిర్మాణ కార్మిక 1996 చట్టం లో అనేక సంక్షేమ పథకాలకు నిధుల కేటాయింపు లేక నిర్మాణరంగంలో పనిచేస్తున్న కార్మికులు లబ్ధి పొందలేకపోతున్నారని పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా స్కీం వర్కర్లుగా ఉన్న ఐసిడిఎస్ ,ఎన్ఆర్ఎచ్ఎం , సర్వ శిక్ష అభియాన్ లలో పనిచేస్తున్న చిరు ఉద్యోగులకు కూడా నిధులు కేటాయించలేదని ఫలితంగా పిఎఫ్, ఈఎస్ఐ, కనీస వేతనం లాంటి కనీస సౌకర్యాలు పొందలేకపోతన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు నష్టం జరిగే నాలుగు లేబర్ కోడ్ లకు ఊతం ఇచ్చే విధంగా కార్పొరేట్ శక్తులకు మరోసారి మోడీ ప్రభుత్వం అండగా నిలబడ్డదని దుయ్యబట్టరు. ఉద్యోగ కార్మికులు సంఘటితమై కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

## రాజశేఖరశర్మకు అవార్డు

### -తెలుగు వెలుగు నంది పురస్కారం

**మంగపేట, ఫిబ్రవరి 2 ( నినాదం న్యూస్ ) :**



రెండో యాదగిరిగుట్టగా ప్రసిద్ధి చెందిన ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరులోని శ్రీహేమాచల లక్ష్మీ నృసింహస్వామి ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖర శర్మకు తెలుగు వెలుగు నంది అవార్డు దక్కింది. జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ (ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, ఒరిస్సా, మహారాష్ట్ర, పాండిచ్చేరి) ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు, తెలుగు వెలుగు నంది పురస్కారాల మహోత్సవ కార్యక్రమాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చక రంగంలో విశిష్టమైన కృషి చేసినందుకు హృదయపూర్వకంగా అభినందిస్తూ బ్రహ్మశ్రీ ముక్కామల రాజశేఖర శర్మకు తెలుగు వెలుగు నంది అవార్డు పురస్కార సన్మాన పత్రం అందచేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం తెలుగు వెలుగు సాహితీ వేదిక నిర్వాహకులు మాట్లాడుతూ మానవ జన్మ ఎత్తినందుకు ఎంతో కొంత సార్థకత ఉండాలని, ఏదో సాధించాలని, తాను కొందరికైనా మార్గదర్శకంగా ఉండాలని ఏ కొందరిలోనో ఈ తపన ఉంటుందన్నారు. అలాంటి వారే చరిత్రలో నిలిచిపోతారని, అటువంటి అణి మేలి ముత్యాలాంటి అతిరధ మహరధులు బ్రహ్మశ్రీ ముక్కామల రాజశేఖర శర్మ అన్నారు. బ్రహ్మశ్రీ ముక్కామల రాజశేఖర శర్మ ప్రతిభా పాటవాలను, కృషిని ప్రశంసిస్తూ ఇంకా ఎన్నో అద్భుతాలను, విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. బ్రహ్మశ్రీ ముక్కామల రాజశేఖర శర్మకు అవార్డు అందించడం, సన్మానించడం తమకు అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. కాగా ముక్కామల రాజశేఖర శర్మకు తెలుగు వెలుగు నంది అవార్డు దక్కడంపై శ్రీహేమాచల లక్ష్మీ నృసింహస్వామి ఆలయ అర్చకులు, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, మంగపేట మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ముక్కామల రాజశేఖర శర్మకు అభినందనలు తెలిపారు.

## నేటి నుండి జిల్లాలోని వివిధ శాఖలతో పోలీసు శాఖ క్రికెట్ టోర్నమెంట్

### -పోలీసు అధికారులకు, సిబ్బందికి పలు క్రీడలు

**భూపాలపల్లి, ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్):**



నేటి నుంచి జిల్లాలోని వివిధ శాఖలతో క్రికెట్ టోర్నమెంట్ తో పాటు పోలీసు అధికారులు సిబ్బందికి పలు క్రీడలు నిర్వహించనున్నట్లు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రీడలు ఈ నెల 3 నుంచి 6 వరకు కొనసాగనున్నా యని, పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో రెవె న్యూ శాఖ, జెన్కో, జ్యుడిషరీ, సింగరేణి, మీడియా, ఎక్సైజ్, అటవీ శాఖ జట్లు పాల్గొననున్నా యని, ఈ క్రీడలు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంతో పాటు, కాకతీయ స్టేడియంలో జరగనున్నాయని ఎస్పి పేర్కొన్నారు. పోలీసు అధికారులు, సిబ్బందికి 10 ఈవెంట్స్ లలో క్రీడలు నిర్వహించనున్నామని, క్రికెట్, 100 మీటర్స్, 400 మీటర్స్, 4ఐ400 రిలే, హై జంప్, లాంగ్ జంప్, టగ్ ఆఫ్ వార్, బ్యాడ్మింటన్, షట్టిల్ వాలీబాల్ తో పాటు పలు క్రీడలు నిర్వహించనున్నామని ఎస్పి కిరణ్ ఖరే తెలిపారు.

## మోకు దెబ్బ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్

**మహబూబాద్ ఫిబ్రవరి 2 ( నినాదం న్యూస్ ) :**



గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ క్యాలెండర్ ను మహబూబాద్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అది వారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా మహబూబాద్ ఎమ్మె ల్యే మురళి నాయక్ మాట్లాడు తూ బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వారసత్వం కొనసాగించాలన్నారు. బహుజనులు అందరూ ఏకమై బహుజన రాజ్యం తేవాలని సూచించారు. అనంతరం మోకు దెబ్బ మహబూబాద్ జిల్లా అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ గౌడ్ లు ఎస్ సీ , ఎస్ టీ , బీసీ , మైనార్టీ వర్గాలను కలుపుకొని గౌడ్ లు రాజ్యాధికార చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మోకు దెబ్బ అధికార ప్రతినిధి లింగాల వీరభద్రం గౌడ్ , కార్యదర్శి గడ్డం సమ్మయ్య గౌడ్ , ప్రధాన కార్యదర్శి బూడిగే భద్రసేన గౌడ్ , గౌరవ అధ్యక్షులు మద్యల శ్రీనివాస్ గౌడ్ , వర్కింగ్ ప్రెసిడెంట్ గాడిపెల్లి శేఖర్ గౌడ్, బీసీ రాజ్యాధికార సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గండి వీరేందర్ గౌడ్ , ప్రధాన కార్యదర్శి కొడుపుగంటి శ్రీధర్ , కాంగ్రెస్ పార్టీ ఎస్ టీ సెల్ స్టేట్ కో అర్డినేటర్ గుగులోత్ వెంకట్ నాయక్ , ఎస్ టీ టౌన్ సెల్ అధ్యక్షులు శంకర్ నాయక్ , రైతు సంఘం జిల్లా అధ్యక్షులు యుగేందర్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ అధ్యక్షులు సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు వేల గొంతుకలు పోస్టర్ ఆవిష్కరణ

**మహాదేవపూర్ ఫిబ్రవరి 2, ( నినాదం న్యూస్ ):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో లక్ష డప్పులు వేల గొంతుకల పోస్టర్ను ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ ఆవిష్కరించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరనే ధ్యేయంగా ఈనెల 7న జరగబోయే లక్ష డప్పుల వేల గొంతుల మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 7వ తేదీలోపు వర్గీకరణ అమలు చేయాలని ప్రదర్శనలు ఆనందోత్సవంతో మహాప్రదర్శన విజయవంతం చేసుకునే విధంగా ప్రభుత్వం చోరువ తీసుకోవాలని లేనిపక్షంలో లక్షలాది డప్పులు చావు డప్పులు గా మ్రోగుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు నాగరాజు, మండల యువసేన అధ్యక్షుడు రవితేజ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నల్లబూగ ధర్మయ్య,




లేతకారి రాజయ్య, లేతకారి రాజబాబు, బెల్లంపల్లి రాజయ్య, చకినారపు గణపతి, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణపై వివక్ష

**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):**
కేంద్ర బడ్జెడ్ కేటాయింపులో తెలంగాణపై వివక్ష చూపారని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య అన్నారు. ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రం తెలంగాణకు అన్నీ రంగాల్లోనూ తీరని అన్యాయం చేసిందన్నారు. ఏ రంగానికి కూడా ఆశించిన మేర నిధులు కేటాయించకుండా వివక్ష చూపించిందని, ములుగు జిల్లాలోని గిరిజన యూనివర్శిటీకి కేంద్ర బడ్జెట్ లో నిధులు కేటాయించలేదన్నారు. రెండు బీఏ కోర్సులతో తాత్కాలిక భవనంలో నడుస్తున్న యూనివర్శిటీకి బడ్జెట్ లో నిధులు కేటాయించలేదన్నారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఆశించిన మేర తెలంగాణకు నిధులు కేటాయించకపోవడం విడ్డూరంగా ఉందని, ఈ పథకాన్ని కేంద్రం పట్టించుకోవడం లేదని అర్థం అవుతోందన్నారు. అనేక రకాలుగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిందని ఆయన అన్నారు. 8 మంది ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి రాష్ట్రానికి తెచ్చిందేమిటని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు మల్లాడి రాంరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ , కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ , బీసీ సెల్ అధ్యక్షుడు వంగ రవి యాదవ్ , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్



పార్టీ అధ్యక్షుడు ఇస్సార్ ఖాన్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారం సుమన్ రెడ్డి , జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు పల్లె జైపాల్ రెడ్డి , పీఏసీఎస్ చైర్మన్ బొక్క సత్తి రెడ్డి, వైస్ చైర్మన్ మర్రి రాజు యాదవ్ , యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జక్కుల రేవంత్ యాదవ్ , జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కుమార్ గౌడ్ ,యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి నేపాల్ రావు ,బీసీ సెల్ మండల పార్టీ అధ్యక్షుడు ఓం ప్రకాష్ ,వెంకటాపూర్ మండల పార్టీ అధ్యక్షుడు చెన్నోజు సూర్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీను, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అభినయ్ చారీ, సీనియర్ నాయకులు శంకర్ చారి, మండల యూత్ ఉపాధ్యక్షుడు రాజు , జిల్లా నాయకులు మాదరపు రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదలకు ఉపయోగం లేదు

### కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి

**కోదాడ /అనంతగిరి ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్):**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ సంస్థలకు అండగా ఉండేలా ఉంది ఈ బడ్జెట్లో పేద ప్రజలకు, వ్యవసాయ రంగానికి ఎలాంటి ఉపయోగం లేదు అని కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి ఆదివారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆయన నినాదంతో మాట్లాడారు ..పెట్రోల్ డీజిల్ ధరలు భారీగా పెరిగే అవకాశం ఉంది అని, చిన్న మధ్య తరహా పరిశ్రమలపై కఠినంగా వ్యవహరించి కార్పొరేట్లకు లక్ష కోట్ల రూపాయల రాయితీ ఇవ్వటం బాధాకరం అన్నారు. ఇప్పటివరకు పెరిగిన ధరలతో సామాన్యుడు అల్లాడుతుంటే ఈ బడ్జెట్ ద్వారా మరింత భారం పెరిగిందని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పెట్రోల్ డీజిల్



ధరలు అదేవిధంగా గ్యాస్ ధరలను ఇష్టానుసారంగా పెంచుతూ సామాన్యుల ప్రజల నడ్డి విరుస్తుందని గడిచిన ఆరు సంవత్సరాలుగా కేంద్రం తెచ్చిన ప్రతి బిల్లుకు రాష్ట్రంలో ఉన్న టీఆర్ఎస్ మద్దతు ఇస్తుందని అదేవిధంగా కేంద్రంలో ఉన్న బిజెపి రాష్ట్రంలో అవినీతి జరుగుతుంది అని ఆరోపణలు చేస్తున్న కూడా ఎక్కడ కూడా వాటిపై విచారణ ఆదేశించటం లేదు అని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవాలని లేకపోతే ధర్నాలు చేస్తామన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):**
పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళనం అందరిని ఆకట్టుకుంది. ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 2005- 2006 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులంతా ఒకచోట కలుసుకొని ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకొని తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. రాబోయే రోజుల్లో ఒకరికొకరం అండగా ఉండాలని తీర్మానం చేసుకున్నారు. అనంతరం పిల్లాపాపలతో కలిసి పాఠశాల ఆవరణలో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వరూపరాణి, శేషగిరి సుదర్శన చారి, వెంకటాచలం, నవీన్ తోపాటు పూర్వ విద్యార్థులు



పాల్గొన్నారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

**నర్సంపేట, ఫిబ్రవరి 2(నినాదం న్యూస్):**
నర్సంపేట స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ కేక్ కటింగ్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొల్లూరి మధుకర్ దేగల కృష్ణ, పంబీ వంశీ, మహేందర్ రెడ్డి,పురుషోత్తం సురేష్ , బత్తిని మహేష్, మీదం రాకేష్,బేతి భరత్, మండల రితీష్ తదితరులు పాల్గొన్నారు.



## బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట, ఫిబ్రవరి 2(నినాదం న్యూస్):**
నర్సంపేట డివిజన్ లోని ఖానాపూర్ మండలం పర్శనాయక్ తండా గ్రామ బొడ్రాయి హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తండా ప్రజలకు వారి బంధుమిత్రులకు బొడ్రాయి, హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పూజలు నిర్వహించారు. తండా అభివృద్ధికి బీటీ రోడ్డుని, సిసి రోడ్లను మంజూరు చేసి తండా ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓడిసిఎంఎస్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి, మాజీ వైస్ ఎంపీపీ,మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మండల పార్టీ నాయకులు, క్లస్టర్ బాధ్యులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట ప్రకారం సీసీ రోడ్డు మంజూరు



**కోదాడ/అనంతగిరి, ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్):**
అనంతగిరి మండలం పాలారం ఆవాస గ్రామమైన రంగయ్యగూడెం గ్రామంలో కబ్రస్తాన్ కి సిసి రోడ్డు మంజూరు చేయాలని గతంలో గ్రామస్తులు స్థానిక ఎమ్మెల్యేను కోరినట్లు పాలారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మట్టపల్లి రామ కోటయ్య తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..ఇచ్చిన మాట ప్రకారం కోదాడ శాసన సభ్యులు ఉత్తమ్ పద్మావతి రెడ్డి సీసీ రోడ్డు మంజూరు రోడ్డుకు నిధులు మంజూరు చేయించినట్లుగా తెలిపారు. నిత్యం అభివృద్ధి కోసం అహర్నిశలు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శ్రమిస్తున్నారని, రంగయ్యగూడెం గ్రామం ప్రజలందరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సిసి రోడ్డు మంజూరు చేయించడంలో అనంతగిరి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి కి సైతం కృతజ్ఞతలు తెలిపారు. పెద్దలు షేక్ ఖాసిం రాజి,సయ్యద్ సిరాజ్, సయ్యద్ నజీర్, సయ్యద్ షరీఫ్, సయ్యద్ యాకూబ్, సయ్యద్ హుస్సేన్, సైదా, ఖాసిం మహమ్మద్ రఫీ ఉన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న శాసనమండలి చైర్మన్ గుత్తా, స్థానిక ఎమ్మెల్యే బాలునాయక్



**చింతపల్లి, ఫిబ్రవరి 2 ( నినాదం న్యూస్):**
రాష్ట్ర బీఆర్ఎస్ నాయకుడు కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి ల కూతురు కంకణాల సౌమ్య, అనిల్ వెంకట్ రెడ్డి ల వివాహ వేడుకల్లో ఆదివారం శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

### - జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ములుగు ప్రతినిధి, (నినాదం):**
జిల్లా కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని ఫిబ్రవరి 03న రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో జిల్లా అధికారులు, సిబ్బంది ఎన్నికల విధులలో ఉన్నందున ప్రజల సౌకర్యార్థం వారికి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లా ప్రజలు గమనించి ప్రజావాణి దరఖాస్తులతో సోమవారం కార్యాలయంకు రావద్దని ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రజా అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. అందుకు ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. పలు కార్యక్రమాలలో పాల్గొనాలని ఎమ్మెల్సీకి ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## చేవెళ్ల మున్సిపల్ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలి

- మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి
- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్



**చేవెళ్ల ఫిబ్రవరి 02( నినాదం న్యూస్):** మున్సిపల్ కార్మికుల జీవో నెంబర్ 60 ప్రకారం వేదనలు చెల్లించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అలీ దేవేందర్ అన్నారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలో చేవెళ్ల నూతన పురపాలక సంఘంగా ఏర్పడిన సందర్భంగా మున్సిపల్ కార్మికుల సమావేశం సిఐటియు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతు నూతనంగా ఏర్పడిన చేవెళ్ల మున్సిపల్ లో కార్మికులకు జోవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలనీ,ఈఎస్ఐ, పీఎఫ్, అమలు చేయాలనీ, బీమా సౌకర్యం కల్పించాలని, మున్సిపల్ కార్మికులకు యూనిఫామ్స్, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, విద్య అర్హులు అయినా వారికీ కంప్యూటర్ ఆపరేటర్స్ గా, జవాన్స్ గా అవకాశం కల్పించాలని,తదితర సమస్యలపై చర్చించడం జరిగింది.అదేవిదంగా మున్సిపల్ కార్మికులకు ఏ సమస్య ఉన్న వారికీ సీఐటీయూ అండగా ఉంటుందని అన్నారు అలాగే గత 30 సంవత్సరాలనుండి నుండి కార్మికులు పరిశుధ్య పనులు చేస్తున్నారని వారి శ్రమ ను ప్రభుత్వం గుర్తించి పర్మనెంట్ చేయాలనీ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎల్లయ్య, నరేష్, దస్తగిరి,జనార్దన్, నర్సింహా, కిష్టయ్య, బుచ్చయ్య,యేసమ్మ, వెంకటయ్య, మల్లమ్మ, లక్ష్మి,అన్ని వార్డుల కార్మికులు పాల్గొన్నారు

## గాజులరామారం బాలాజీ లేఔట్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తా..


- కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ను గాజులరామారం బాలాజీ లేఔట్ అపార్ట్మెంట్ ప్రజలు కలిసి వారి లేఔట్ లో ఉన్న సమస్యలను కూన శ్రీశైలం గౌడ్ కు వివరించారు. బాలాజీ లేఔట్ లో నెలకొన్న సమస్యలను స్థానికుల ద్వారా తెలుసుకున్న శ్రీశైలం గౌడ్ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తానన్నారు. నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. అనుక్షణం ప్రజాహితం కోసం ప్రతిక్షణం ప్రజాశ్రేయస్సు కోసం పనిచేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి,అంజన్న, వెంకట్, శ్రీనివాసులు, వేణు,రాజు, సుకుమార్, విజయరెడ్డి,కిషోర్ కుమార్, ప్రదీప్, తీర్మాల్, చైతన్య, ఇంద్రాసేనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## "శుభమస్తు" బ్యాంకెట్ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వివేకానంద్





**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజుల రామారం డివిజన్ మహదేవ్ పురంలో నిర్వాహకులు కోటగడ్డ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "శుభమస్తు" బ్యాంకెట్ హాల్ ను ఆదివారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభాగు అనుగుణంగా ఇంట్లో శుభకార్యాలు నిర్వహించుకోలేని వారికి బ్యాంకెట్ హాల్ లు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. మహదేవపురంలో ఇలాంటి బ్యాంకెట్ హాల్ సరసమైన ధరలకు అందిస్తున్న కొట్టగడ్డ శ్రీనివాస్ ని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి ఓ బి సి మోర్చా ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్, కార్పొరేటర్లు కొలుకుల జగన్, మంత్రి సత్యనారాయణ, హేమలత సురేష్ రెడ్డి, జగద్గిరిగుట్ట ఇన్స్పెక్టర్ నరసింహ, టి యు డబ్ల్యూ జే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, టియుడబ్ల్యూజే ఐజేయు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజ్, పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్రా అశోక్, యువ నాయకులు కొలుకుల జైహింద్, జగద్గిరి గుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, నాయకులు మూసా ఖాన్, చిన్నా చౌదరి, మల్లేష్, శశిధర్, ఇమ్రాన్, అసిఫ్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# వ్యాయామంతో మానసిక ప్రశాంతత

- ఎమ్మెల్యే కెపి. వివేకానంద్

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల 132 డివిజన్ వసంత్ విహార్ కాలనీ పార్కులో నూతనంగా ఏర్పాటుచేసిన ఓపెన్ జిమ్ ను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓపెన్ జిమ్ ల వినియోగం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య నేత, నరేందర్ రెడ్డి, తోకల నగేష్ రెడ్డి, ఎల్లా గౌడ్, సామ మాధవరెడ్డి, నదీమ్ రాయ్, విజయ హరీష్, సత్ జ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ లయన్ చింతల మల్లేశం,



ప్రముఖ పారిశ్రామికవేత్త జి. శ్రీనివాస్ రెడ్డి, చంద్రారెడ్డి, వసంత్ విహార్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దేవేందర్ బాబు,



ప్రధాన కార్యదర్శి వేణు, ఉపాధ్యక్షులు రాజేశ్వర్ రావు, రవీందర్, దుర్గా స్టేట్స్ కాలనీ ప్రెసిడెంట్ విఠల్, సభ్యులు మధు కృష్ణ పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డిని విమర్శించే నైతికహక్కు కేసీఆర్‌కు లేదు

- కేసీఆర్‌పై మండిపడిన సీనియర్ కాంగ్రెస్ నేత రవీంద్ర నాయక్



**మహేశ్వరం, ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్):** రేవంత్ రెడ్డిని విమర్శించే హక్కు కేసీఆర్‌కు లేదని మాజీ ఎంపీ, మాజీ మంత్రి సీనియర్ కాంగ్రెస్ నాయకులు రవీంద్రనాయక్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై మండిపడ్డారు. శనివారం రవీంద్ర నాయక్ ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణా ఉద్యమంలో ప్రాణ త్యాగాలు చేసిన అమరుల కుటుం బాలను సైతం మోసంచేసి, ఉద్యమంలో పదవులు, ఆస్తులు త్యాగం చేసిన నాలాంటి వారనేక మంది రాజకీయ జీవితాలను నాశనం చేసి, నీ కుటుంబం, నీ స్వంత సామాజికవర్గం వారికే పదవులు ఇచ్చుకున్న తెలంగాణ ద్రోహివి. దళితుడు ముఖ్యమంత్రి, మూడెకరాల భూమి, డబుల్ బెడ్రూం ఇండ్లు, ఇంటికో ఉద్యోగం అని నమ్మబలికి తెలంగాణాను ఏడున్నర లక్షలకోట్ల అవినీతిలో ముంచావంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ నీవు చేసిన ఆర్థిక విధ్వంసాన్ని సరిచేస్తూ, చేసిన లక్షల కోట్ల అప్పులకు మిత్తి కడుతూ నీ దుర్మార్గపు పరిపాలనను గాడిలో పెట్టి, ఎన్నికల్లో ఇచ్చిన ఆరు హామీలను అమలు పరుస్తూ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా పరిపాలన సాగిస్తుంటే నీవు, నీ మంది మాగదలు ఓర్వలేక ప్రజాపాలనకు వ్యతిరేకంగా గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు.. మరి నివ్వేమో ప్రతిపక్ష నాయకుడిగా నీ పాత్ర పోషించకుండ, నీవు ముఖ్యమంత్రిగా చేసిన మోసపు పాలన మాదిరిగానే ఇప్పుడు కూడ క్యాబినెట్ మంత్రి ర్యాంకులో సకల సౌకర్యాలు అనుభవిస్తూ ప్రతి పక్షపాత్ర, పోషిం చకుండా తెలం గాణకు గుదిబండగా, భారంగా మారావంటూ హెద్దేవా చేశారు. భారత రాష్ట్రపతి పార్లమెంట్ ప్రసంగంపై కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు సోనియా గాంధీ మాట్లా డింది తప్పు కాదని. రాష్ట్రపతి నేమీ సోనియా గాంధీ కించ పరిచలేదని అన్నారు. కేవలం బీజేపీ కేంద్రబడ్జెట్ గురించి రాష్ట్రపతి చదివినదాని గురించి మాత్రమే మాట్లాడారు. కేంద్రం ప్రభుత్వం వెంటనే ఫోన్ ట్యాపింగ్పై విచారణ జరిపి, కేసీఆర్ ముఖ్యమంత్రిగా చేసిన లక్షలాది కోట్ల అవినీతి, వేలాది ఎకరాల భూ కుంభ కోణాలపై వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జగన్ విస్లావత్, తమిళనాడు బంజారా సంఘం అధ్యక్షులు రామావత్ రవి నాయక్, కార్యకర్తలు సభ్యులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సెరినిటీ మోడల్ హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు

- అనేకమంది భవిష్యత్తును తీర్చిదిద్దిన ఘనమైన చరిత్ర
- పేద విద్యార్థులకు ఉచితంగా విద్యనందించిన గొప్ప యాజమాన్యం




**మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి2(నినాదం న్యూస్):** పేద విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో నాగారం సెరినిటీ హై స్కూల్ ఎంతో ముందంజలో ఉందని భావితరాలకు బంగారు భవిష్యత్తును ఇచ్చేందుకు సెరినిటీ మోడల్ హై స్కూల్ తనదైన పాత్రను మరువలేమని డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం రాత్రి నాగారం సెరినిటీ మోడల్ హై స్కూల్ నిర్వహించిన వర్షకోత్సవానికి ముఖ్య అతిథిగా వచ్చి తాను మాట్లాడుతూ రాష్ట్రంలోనే తమదైన గుర్తింపు తెచ్చుకున్నదని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఫీజులు లేకుండా ఉచితంగా విద్యనందించడంలో సెరినిటీ స్కూల్ చేస్తున్న కృషిని అభినందించారు. రానున్న రోజుల్లో సెరినిటీ మోడల్ హై స్కూల్ ఇంత అంతా అంతై మరింత ముందుకు సాగాలన్నారు. నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రరెడ్డి మాట్లాడుతూ నాగారం మున్సిపాలిటీలో సెరినిటీ స్కూల్ నాణ్యమైన విద్యను అందించడంలో కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ముందుకు నడుస్తుందని అన్నారు. సెరినిటీ మోడల్ హై స్కూల్ వర్షకోత్సవానికి హాజరైన సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, తోటకూర జంగయ్య యాదవ్ కౌకుంట్ల చంద్ర రెడ్డి మల్లేష్ యాదవ్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లకు నోముల జంగి రెడ్డిలు సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్ అనంతరెడ్డి మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్ సెరినిటీ మోడల్ హై స్కూల్ స్పెషల్ కరస్పాండెంట్ నోముల జంగి రెడ్డి సెక్రటరీ వసంత రెడ్డి అడ్మినిస్ట్రేటె ఆఫీసర్ సుబ్బారావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి అధ్యాపకుల బృందం తదితరులు పాల్గొన్నారు.


## విద్యార్థులు ఆసక్తి ఉన్న క్రీడా పోటీలలో రాణించాలి

- దుండిగల్ ప్రీమియర్ లీగ్‌ను ప్రారంభించిన శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ లో ఏర్పాటు చేసిన దుండిగల్ ప్రీమియర్ లీగ్ ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆసక్తి ఉన్న క్రీడల్లో సైతం రాణించాలని ఆకాంక్షించారు. ప్రతిరోజు ఒక గంట సేపు వారికి ఇష్టమైన క్రీడల్లో పాల్గొనాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, అమరం గోపాల్ రెడ్డి, జక్కుల శ్రీనివాస్ యాదవ్, కొర్ర శంకర్ నాయక్, మాజీ సర్పంచ్ కావలి గణేష్, మాజీ ఎంపీటీసీ బందర్ మహేష్, పిఎసిఎస్ డైరెక్టర్ జితయ్య, సీనియర్ నాయకులు కొర్ర రవి నాయక్, యువకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కొలన్ నీలా గోపాల్ రెడ్డికి అభినందనలు



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్గా కార్పొరేషన్ అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన కోలన్ నీలా గోపాల్ రెడ్డి పదవీ కాలం బాధ్యతలు విజయవంతంగా ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం మేయర్ దంపతులను సీనియర్ నాయకులు సాంబశివారెడ్డి 22వ డివిజన్ నాయకులు రమాకాంత్ రెడ్డి చంద్రయ్య మహేష్ కురుమూర్తి రవీందర్ నరసింహులు, రమణారెడ్డి మోహన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తొలి మేయర్ మాట్లాడుతూ కార్పొరేషన్ అభివృద్ధిలో భాగస్వామ్యులైన ప్రజాప్రతి నిధులకు,నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ,కార్పొరేషన్ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

## కేంద్ర బడ్జెట్ విద్యారంగానికి మొండిచేయి

- కార్పొరేటీకరణ ప్రైవేటికరణ కోసం బాటలు వేస్తున్న బిజెపి
- ఆర్ఎస్ఎస్ వ్యూహాలు విద్యలో అమలుచేస్తున్న బీజేపీ
- ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్‌కుమార్



**చేవెళ్ల, ఫిబ్రవరి02(నినాదం న్యూస్):** కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో దేశ విద్యారంగానిక మొండి చేయి ప్రదర్శిస్తూ విద్యను కార్పొరేట్, ప్రైవేటీకరణకు దగ్గర చేస్తున్న విధంగా బడ్జెట్ ను ప్రవేశపెట్టిందని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ మండపడ్డారు. శనివారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ను నిరసిస్తూ చేవెళ్ల పట్టణ కేంద్రంలో నినాదం పాత్రికేయునితో మాట్లాడుతూ,గతం కంటే విద్యారంగానికి బడ్జెట్లో నామమాత్రంగా 0.2% మాత్రమే పెరిగింది 12467.39 కోట్ల నుండి 12500 మాత్రమే విద్యారంగానికి నిధులు పెరిగాయి.ఈ నిధులు విద్యారంగా అభివృద్ధికి ఏమాత్రం సరిపోవు ఇప్పటికే పాఠశాల విద్యకు దేశంలో నిధుల కొరత తీవ్రగా ఉంది ఈ నేపథ్యంలో పాఠశాల విద్యకు 73008 కోట్ల నుండి 78572 కోట్లకు నిధులు కేటాయించారు. 500 కోట్లు మాత్రమే పెంచారు ఇలా బడ్జెట్ లో పేద విద్యార్థులను విద్యకు దూరం చేసే విధంగా ఈ బడ్జెట్ ఉందని వారు అన్నారు.ఉన్నత విద్య కోసం నామమాత్రంగానే 2025-2026 బడ్జెట్ కనిపిస్తుంది రూ 47619.77 కోట్ల నుండి రూ 50077.95 కోట్లకు కేవలం 5% మాత్రమే పెరుగుదల చూడవచ్చు. కాబట్టి విద్యారంగానికి నిధులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది మండిపడ్డారు.

## ఎస్సీ వర్గీకరణకు మైనారిటీ హక్కుల పోరాటసమితి మద్దతు

- లక్షగొంతులు-వేల డప్పులు పోస్టర్ విడుదల



**కొడంగల్, ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్):** ఈనెల 7వ తేదీ హైదరాబాద్ లో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించే లక్షడప్పులు-వేలగొంతులు కార్యక్రమానికి రాష్ట్ర ముస్లిం మైనారిటీ హక్కుల పోరాట సమితి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆసంఘం నాయకులు తెలిపారు. ఈసందర్భంగా బొంరాస్ పేట్ మండల కేంద్రంలో వాల్ పోస్టర్ విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ న్యాయమైన డిమాండ్ గా పేర్కొన్నారు. వర్గీకరణ జరిగితే ఎస్సీ లలో ఉన్న ఉపకులాలో అందరికీ ఎవరికి దక్కాల్సిన వాటా వారికి దక్కుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ అబ్దుల్ వహాబ్ జనరల్ సెక్రటరీ సయ్యద్ అసిఫ్ హుస్సేన్ , రాష్ట్ర కో-కన్వీనర్ ముస్తఫా , రాష్ట్ర అధికార ప్రతినిధి మహమ్మద్ వసీమ్ వికారాబాద్ జిల్లా కన్వీనర్ ఎఫ్.ఎస్. సలాం కార్యవర్గ సభ్యులు నవాజ్ మరియు ఇలియాజ్ తదితరులు పాల్గొన్నారు ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో బొంరాస్ పేట్ మండల కేంద్రంలోని భూలక్ష్మీ కూడలిలో ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు సి.విజయ్ కుమార్ మాదిగ, నాజ్ ఖాన్ పల్లి గ్రామంలో ఎంఆర్పిఎస్ జిల్లా నాయకులు మల్కన్న మాదిగ, అందిమాదిగ ఆధ్వర్యంలో ఆదివారం వాల్ పోస్టర్ విడుదల చేశారు.ప్రతి పల్లె నుంచి మాదిగ సోదరులు డప్పుసంకనేసుకొని తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎంఆర్పిఎస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వసంతపంచమి వేడుకలు



**అల్వాల్, ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్):** అల్వాల్ పరిధిలోని శ్రీచంద్రమౌళీశ్వర ఆలయం అల్వాల్ లో వసంత పంచమి పురస్కరించుకుని చిన్నారులకు అక్షరాభ్యాసం గావించారు. వసంత పంచమి పురస్కరించుకుని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## సిపియస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఇల్లూరి క్రాంతికుమార్



**కొడంగల్, ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్):** సిపియస్ జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి గా కొడంగల్ కు చెందిన ఉపాధ్యాయుడు ఇల్లూరి క్రాంతి కుమార్ నియామయినట్లు ఆయన తెలిపారు. ఆదివారం వికారాబాద్ లో జరిగిన నూతన కమిటీ నియామకం లో తనకు ఈ అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు.ఈకార్యక్రమానికి టిజిసిపిఎస్ ఈయు రాష్ట్ర అధ్యక్షుడు లింగమొల్ళాదర్శన్ గౌడ్, టిపియుఎస్ జిల్లా అధ్యక్షుడు అంజిరెడ్డి బసప్ప, ఎస్టీటియు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**అల్వాల్, జనవరి 2( నినాదం న్యూస్)**
మల్కాజిగిరి నియోజక వర్గంలోని యాప్రాల్ డివిజన్‌లో , జాతి రత్న శ్రీ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్. జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ కాసాని వీరేష్ ముదిరాజ్ నాయకత్వం లోని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహా సభ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు శ్రీ తొట్ల సురేందర్ ముదిరాజ్ ,రాష్ట్ర యువత అధ్యక్షులు శ్రీ శ్రీకాంత్ ముదిరాజ్ సూచన మేరకు మల్కాజిగిరి నియోజక వర్గం అధ్యక్షులు శ్రీ ఈట లక్ష్మి నారాయణ ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి శ్రీ చింతల శ్రీశైలం ముదిరాజ్ ,అధ్యక్షతన యాప్రాల్ శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం లో ముదిరాజ్ సంగం క్యాలెండర్ ఆవిష్కరణ నిర్వహించారు.ఈ కార్యక్రమం యాప్రాల్ డివిజన్ అధ్యక్షులు,కావాలి చంద్రశేఖర్, ఆధ్వర్యంలో జరిగింది ,నియోజక వర్గం ఉపాద్యాయులు సాయిబాబా,నియోజక వర్గం కోశాది కారి ఆకుల నరేష్ ముదిరాజ్,134, డివిజన్ అధ్యక్షులు,వెంకన్న ముదిరాజ్,135, డివిజన్ అధ్యక్షులు అనంత్ ముదిరాజ్,137, అధ్యక్షురాలు సుజాత,138, డివిజన్ ప్రధాన కార్యదర్శి శ్రీ శేఖర్, చంద్రయ్య ముదిరాజ్ ,కనక రాజు ముదిరాజ్ ,కొండయ్య ముదిరాజ్ తో పాటు భారీ సంఖ్యలో ముదిరాజ్ సంగం పెద్దలు ,ముదిరాజ్ మహిళా కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రణవ్



**జమ్మికుంట, ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్) :** వీణవంక మండలం లస్మక్క పల్లె గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేత యువ నాయకుడు మద్దుల ప్రశాంత్ పటేల్ మల్లీశ్వరిల వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్. కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటు గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడి పని చేసే మనస్తత్వం గల ప్రశాంత్ పటేల్ వివాహ జీవితం నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మిడి రాకేష్ రెడ్డి పలువురు కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు

## మాదిగ దండోరా చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ



**మల్యాల ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్):** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ అమలు కొరకై ఫిబ్రవరి 7న తలపెట్టిన మహాసభను విజయవంతం చేసేందుకు ఆదివారం మల్యాల బ్లాకు చౌరస్తా అంబేద్కర్ విగ్రహం ముందు పోస్టరు ఆవిష్కరించారు .ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు నలవాల సంజీవ్, అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు మల్యాల ఈశ్వర్ ,మణుగూరు లక్ష్మణ్ ,శంకర్, బెజ్జంకి గంగాధర్ మాజీ ఎంపీటీసీ సురుగు శ్రీనివాస్ అడువాల సురేష్ తడగొండ శ్రీను, విజేందర్ ,సంజీవ్ ,కిరణ్ , పోడేటి గంగాధర్ , నివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తాజా మాజీ డిప్యూటీ మేయర్ దంపతులకు ఘనంగా సన్మానం



**కరీంనగర్, ఫిబ్రవరి 2(నినాదం న్యూస్ ):** నగరంలోని 37 వ డివిజన్ కు చెందిన రాజీవ్ మెమోరియల్ క్లబ్ మరియు 37వ డివిజన్ కు చెందిన డివిజన్ వాసులు ఇటీవల పదవీ విరమణ పొందిన మాజీ డిప్యూటీ మేయర్ చల్ల- స్వరూప రాణి- హరి శంకర్ దంపతులను డివిజన్లో ఘనంగా సన్మానించారు. గజమాలవేసి, శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందించి సన్మానించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ డివిజన్ కు చేసిన సేవలను డివిజన్ వాసులు కొనియాడారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి - హరిశంకర్ మాట్లాడుతూ, నగరంలోని 37వ డివిజన్ అంటే నగరంలో ప్రత్యేక స్థానం ఉండే విధంగా కృషి చేసినట్టు తెలిపారు. అదేవిధంగా రానున్న రోజుల్లో ప్రజల ఆశీర్వాదం కావాలని కోరారు. డివిజన్ కు చెందిన సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే వాటి సమస్య పరిష్కారానికి ఎప్పటికప్పుడు కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

## టీఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫూల్ దేశాయ్ జన్మదిన వేడుకలు



**కరీంనగర్, ఫిబ్రవరి 2(నినాదం న్యూస్ ):** అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ క్యాంప్ ఆఫీసులో అడిషనల్ కలెక్టర్ ప్రఫూల్ దేశాయ్ జన్మదిన వేడుకలు టీఎన్జీవోల సంఘం అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ను శాలువా తో సత్కరించి పుష్పగుచ్ఛం ఇచ్చి కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. రాబోయే రోజుల్లో వారు మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని టీఎన్జీవోల సంఘం తరపున కోరుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు ఎంప్లాయిస్ జేసి చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, డిపిఓ పవన్ కుమార్, కార్యదర్శి సంగేం లక్ష్మణరావు, కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహ స్వామి, గూడ ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హర్మేందర్ సింగ్, రాగి శ్రీనివాస్, టౌన్ అధ్యక్షులు మారుపాక రాజేష్, భరద్వాజ్, ఉమెన్ ఎంప్లాయిస్ చైర్మన్ ఇరుమల్ల శారద,జిల్లా నాయకులు అనిల్ కుమార్, జల్లాలోద్దిన్, అక్బర్, ఎంపీఓల సంఘం అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి,కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి,పంచాయితీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షులు అజయ్, రూరల్ ఉపాధ్యక్షులు మహేందర్, మధుమిత, మమత,పంచాయతీ సెక్రెటరీలు, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

## వేయి గొంతులు లక్ష డప్పుల సభను విజయవంతం చేయండి

### -గాంధీ చౌక్‌లో వాల్ పోస్టర్ ఆవిష్కరించిన దళిత నేతలు



**జమ్మికుంట, ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్):** జమ్మికుంట గాంధీ చౌరస్తాలో ఈనెల 7వ తేదీన హైదరాబాదులో నిర్వహించే వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహాసభ ను విజయవంతం చేయాలని వాల్పోస్టర్ ఆవిష్కరణ చేసిన దళిత నేతలు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ గ్రహీత మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు ఫిబ్రవరి 7 న హైదరాబాదులో జరగబోయే వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహా కళా ప్రదర్శన పోస్టర్ మండల ప్రధాన కార్యదర్శి వేయి గొంతులు లక్షప్పులు కళా ప్రదర్శన నిర్మాణ కమిటీ వాసాల సారయ్య మాదిగ ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి వేయి గొంతులు లక్ష డప్పులు మహా కళా ప్రదర్శన తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి రామంచ భారత్ హాజరైనారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ 30 ఏళ్లుగా ఏబిసిడి వర్గీకరణ కోసం చేసిన పోరాటం ఫలితంగా అత్యున్నత న్యాయస్థానం ఆగస్టు ఒకటి 2024 నాడు ఏబిసిడి వర్గీకరణకు అనుకూలంగా తీర్పునిస్తూ ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు జనాభా దామాషా ప్రకారం ఏబిసిడి వర్గీకరణ అమలు చేసుకోవచ్చని తీర్పునిస్తే ఒకే ఒక్క మాల సామాజిక వర్గం లో ఉన్నటువంటి సంపన్నులు సుప్రీంకోర్టు తీర్పును రద్దు చేయాలని ఏబిసిడి వర్గీకరణకు వ్యతిరేకంగా సభలు సమావేశాలు పెట్టి మాదిగ జాతి వర్గీకరణ ను అడ్డుకుంటున్నారని ఇది న్యాయం కాదని ఆయన తెలిపారు. ఫిబ్రవరి 7న నిర్వహించే ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దళితులందరూ హాజరవుతున్నారని ప్రతి ఒక్కరూ తప్పకుండా హాజరై విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఎర్ర ఆదిత్య మాదిగ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆకినపల్లి శిరీష పలువురు దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపికి ఒకసారి అవకాశం ఇవ్వండి

- గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొంరయ్య లను గెలిపించండి
- కరీంనగర్ ఎమ్మెల్సీ ఎన్నికల కార్యాలయ ప్రారంభోత్సవ సందర్భంగా
- ఎమ్మెల్సీ ఎన్నికల స్టేట్ కోఆర్డినేటర్ రామచందర్ రావు, ఎమ్మెల్యే పాయల్ శంకర్



**కరీంనగర్, ఫిబ్రవరి 2(నినాదం న్యూస్ ):** పట్టభద్రుల , టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో లోగడ గెలిచిన కాంగ్రెస్ , బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థులు ఏనాడైనా పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం కొట్లాడారా..? టీచర్స్ సమస్యల కోసం పోరాడారా.? గెలుపు కోసమే ఆ రెండు పార్టీలు ఎప్పుడు ఆరాటపడ్డాయే తప్ప , ఏనాడూ సమస్యల పరిష్కారం కోసం కొట్లాడింది , మాట్లాడింది ఏమీ లేదని , ఆ రెండు పార్టీలకు జరగబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని, బిజెపి అభ్యర్థులకు ఒకసారి అవకాశం ఇవ్వాలని మాజీ ఎమ్మెల్సీ , ఎమ్మెల్సీ ఎన్నికల స్టేట్ కోఆర్డినేటర్ రామచందర్ రావు, ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆదివారం రోజున కరీంనగర్లోని విద్యానగర్ రోడ్ లో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థుల కార్యాలయాన్ని ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్ జి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ రామ చందర్ రావు, ఎమ్మెల్యే పాయల్ శంకర్ లు మాట్లాడుతూ గత పది ఏళ్లు రాష్ట్రాన్ని ఏలిన బిఆర్ఎస్ , నేడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్, కాంగ్రెస్ లకు పెద్ద తేడా ఏమీ లేదని , ఆ రెండు పార్టీలకు పట్టభద్రుల , టీచర్ల సమస్యలపై పట్టింపు లేదని , వాళ్లను గోస పెట్టిన చరిత్ర గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఉంటే నేడు కాంగ్రెస్ కూడా అదే బాటలో పయనిస్తుందన్నారు.. ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు బుద్ధి చెప్పే అవకాశం వచ్చిందని, పట్టభద్రులు, టీచర్లు జరగబోయే ఎన్నికల్లో ఈ రెండు పార్టీలకు సరైన గుణపాఠం చెప్పాలన్నారు. అధికారంలో లేకపోయినా పట్టభద్రుల, టీచర్ల సమస్యల కోసం, జీవో 317 పై కొట్లాడింది బిజెపి యే ననే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. పట్టభద్రులకు, టీచర్లకు బిజెపి ఎప్పుడు అండగా ఉంటుందని , శాసనమండలిలో ప్రభుత్వం మీద పోరాటం చేయాలంటే బిజెపి అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. , జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డిని, టీచర్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య లను భారీ మెజారిటీతో గెలిపించాలని వారు ఈ సందర్భంగా కోరారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొ%శీ%రయ్యలు మాట్లాడుతూ సమస్యలపై అవగాహన ఉందని, పరిష్కారం కోసం కొట్లాడే ధైర్యం ఉందని , జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులుగా తమకు అవకాశం ఇవ్వాలని వారు ఈ సందర్భంగా కోరారు.అనంతరం ఎమ్మెల్సీ ఎన్నికల పై బిజెపి ముఖ్య నాయకులతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పార్టీ ముఖ్య నేతలు , ప్రముఖులు , అభ్యర్థులు హాజరై శ్రేణులకు తగిన దిశా నిర్దేశం చేశారు. ఇట్టి సమావేశంలో మాజీ శాసనసభ్యులు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఇంచార్జ్ , ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ , జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు , డి.శంకర్, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు పాల్గొన్నారు.

# ఘనంగా టిపిటిఎల్ఏ సభ్యుల సన్మానం





- సంఘ సభ్యుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తా
- సభ్యులందరికీ హెల్త్ కార్డులు, పీఎఫ్ అందేలా ప్రయత్నిస్తా
- సంఘాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విస్తరింప చేస్తా

**జమ్మికుంట, ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్):** హుజురాబాద్ డివిజన్ ప్రాంతంలో కరోనా సమయంలో 2020 సంవత్సరంలో ప్రైవేటు టీచర్స్ లెక్చరర్స్ వారి సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటైన టి పి టి ఎల్ ఎ ( తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ అసోసియేషన్ )అనే సంఘం మొదట 40 మంది సభ్యులతో ప్రారంభమై నేడు 570 మంది సభ్యులకు చేరుకొని ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తున్నటువంటి సంఘంగా గుర్తించబడింది. గత ఆదివారం జరిగినటువంటి ఎన్నికల్లో సంఘ అధ్యక్షులుగా రహమాన్ ఖాన్ భారీ మెజారిటీతో గెలుపొందారు. దీనికి సంబంధించి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం జమ్మికుంట లోని స్థానిక పివిఆర్ గార్డెన్ లో నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా టిపిటిఎల్ఏ అధ్యక్షులుగా రహమాన్, ఉపాధ్యక్షులుగా శ్రీధర్ రెడ్డి, రాజేందర్, సతీష్, ప్రధాన కార్యదర్శిగా సదయ్య, రాజశేఖర్, కోశాధికారిగా ఆకుల పద్మ,మీడియా కన్వీనర్ గా మహమ్మద్ అంకూస్, సలహాదారుగా కిషన్ తో పాటు ప్రతి పాఠశాల నుండి ఒక్కొక్కరిని ఎగ్జిక్యూటివ్ బాడీలోకి తీసుకోవడం జరిగింది.

# బాలక్క ఆశయ సాధనలో కలిసి పయనిద్దాం





- బాల వికాస సేవలు అభినందనీయం...
- వికాస బాలల పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నా
- కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్

**జమ్మికుంట, ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్):** బాలక్క ఆశయ సాధనలో కలిసి పయనిద్దామని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ యార్డులో వికాస(అనాథ) బాలల పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. వికాస బాలల పుట్టినరోజు వేడుకలకు ప్రణవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయనకు బాల వికాస కోఆర్డినేటర్లు సభ్యులు కోలాట నృత్యాలతో పూలు చల్లుతూ బతుకమ్మలతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ బాల వికాస స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సమాజ సేవలు అభినందనీయమని అన్నారు. వికాస బాలల పుట్టినరోజు వేడుకలకు హాజరు కావడం నా అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. కన్నతల్లిని ఉన్న ఊరును మర్చిపోకూడదనే నానుడిని నిజం చేస్తూ బాలక్క విదేశాల్లో ఉండి ఇక్కడ చేస్తున్న సమాజసేవలో ప్రతి ఒక్కరం పాలు పంచుకొనీ వారి ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని ఆయన అన్నారు. కాలుష్యం పెరిగిపోయి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని దానిని నివారించడానికి ప్రతి ఒక్కరు చెట్లు నాటాలని ఆయన కోరారు. ప్లాస్టిక్ నిషేధించాలని బాల వికాస పేరుతో బట్ట బ్యాగులు తయారు చేయించి అందరికీ అందజేయాలని వికాస బాలలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు. వికాస బాలలకు అందరూ తన వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు.వికాస బాలల పుట్టినరోజుకు తమ తమ పనులు విడిచిపెట్టుకొని ఇంత పెద్ద మొత్తంలో హాజరైన బాల వికాస తల్లులకు అభినందనలు తెలియజేశారు. కేక్ కట్ చేసి వికాస పిల్లలకు తినిపించి వారి ఉదార స్వభావాన్ని ప్రేమను చాటుకున్నారు. బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ 8 రాష్ట్రాలలో 7000 మంది సభ్యులతో విస్తరించి సేవలందించడం గర్వకారణం అన్నారు.కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్లు ఎగ్గేటి సదానందం దీక్షిత్ గౌడ్ పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక శారీరక ప్రశాంతత





- అట్టహాసంగా ఆర్ ఆర్ క్రికెట్ టోర్నీ ప్రారంభం..
- టాస్ వేసి ఆటలను ప్రారంభించిన ప్రణవ్..
- క్రీడాకారులతో క్రికెట్ ఆడిన నియోజకవర్గం ఇంచార్జ్

**జమ్మికుంట, ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్) :** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఆర్ ఆర్ క్రికెట్ టీం ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను ఏర్పాటు చేయగా నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ బాబు టాస్ వేసి ఆటలను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్న ప్రణవ్ బాబు క్రీడాకారుల తో కలిసి సరదాగా క్రికెట్ ఆడి క్రీడాకారుల లో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం ప్రణవ్ బాబు మాట్లాడుతూ, జమ్మికుంట పట్టణానికి చెందిన గ్రౌండ్ 11 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు యువతలో ఉత్సాహాన్ని నింపుతున్నాయని ఇలాంటి మంచి కార్యక్రమాలను ఎప్పుడు నా సహకారం ఉంటుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంటూ గ్రౌండ్ కు దగ్గరగా ఉంటే ఇటు ఆరోగ్యం బాగుంటుందని మీలో ఉన్న క్రీడా స్ఫూర్తి బయటకు వస్తుందని ఆయన తెలిపారు. ఈ మధ్యకాలంలో ఎక్కువ మంది యువకులు ఇంటర్నెట్ వాడకాన్ని వినియోగించుకుంటూ మైదానంలో ఆటలకు దూరం అవుతున్నారని అది మంచి పరిణామం కాదని కచ్చితంగా ఆటల పోటీలలో పాల్గొని క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ పలువురు క్రీడాకారులు స్థానిక కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

**ప్రణవ్ బాబు సహకారంతోనే క్రీడలు....**

**ఆర్ ఆర్ క్రికెట్ టీం సభ్యులు....**

ఆర్ ఆర్ క్రికెట్ టీం పోటీలను ఏర్పాటు చేయడానికి నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు సహకారం మరువలేనిదని ఆయన సహకారంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆర్ ఆర్ క్రికెట్ టీం ఇన్చార్జీలు మాచర్ల రాజు వేల్పుల రాజు నివాస్ అభి శశి రాకేష్ తెలిపారు. ఈ ఆటల పోటీలలో నాలుగు జిల్లాల నుండి మొత్తం 32 టీములు పాల్గొంటున్నాయని వారు పేర్కొన్నారు. ఈ ఆర్ ఆర్ టోర్నీలో గెలిచిన విజేతలకు 50 వేల రూపాయల నగదు పురస్కారం ఉంటుందని అలాగే రన్నర్ గా నిలిచిన టీంకు 25వేల రూపాయల బహుమతి అందచేస్తామని వారు తెలిపారు. ఆదివారం ప్రారంభమైన ఈ పోటీలలో ఆరు టీములు పాల్గొన్నారని అందులో మూడు టీములు గెలుపొందాయని అందులో ఒకటి కెన్ని 11 టీం గెలుపొందగా రెండవ మ్యాచ్లో హుజూరాబాద్ టీం గెలుపొందిందని అలాగే మూడవ మ్యాచ్లో బిజిగిరి షరీఫ్ సిరిసిడు టీములు పోటీ పడగా బిజిగిరి షరీఫ్ టీం గెలుపునిందని వారు తెలిపారు. క్రీడా కారులు అందరు కూడా గెలుపోటములు సహజంగా తీసుకొని ఎ లాంటి గొడవలకు తావు లేకుండా ఈ టోర్నీ జయప్రదం చేయాలన్నారు.


## మాదిగ, మాలలతో మమ్మల్ని కలపొద్దు



- బేడ బుడగ జంగాల ఉప కులాలకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలి
- బేడ బుడగ జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు
- రెవెన్యూ మంత్రి పొంగులేటికి వినతి..

**జమ్మికుంట, ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం త్వరలో కుల గణన నివేదిక రాబోతున్న సందర్భంగా. మాల మాదిగల తో కలపకుండా. బేడ బుడగ జంగాల ను ఉప కులాలు గా చేర్చి.5 శాతం రిజర్వేషన్ కేటాయించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందించి వివరించినట్లు బేడ బుడగ జంగాల రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హుజూరాబాద్ పట్టణంలో గత ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ బుడగ జంగాల స్మశాన వాటిక కొరకు. 9 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని వీటి స్థలం ఏర్పాటు కొరకు ఎమ్మార్వో ని. ఆర్డీవో ని. కలెక్టర్ ని వివిధ కార్యక్రమాల ద్వారా కలవడం జరిగిందనీ అయినప్పటికీ స్థలం ఇవ్వలేదని మంత్రి దృష్టికి తీసుకు వెళ్లినట్లు వారు తెలిపారు. ఇట్టి విషయంలో కలెక్టర్ కి స్మశాన వాటిక స్థలం ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేయాలని మంత్రి ని కోరినట్లు తెలిపారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగంబి జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు. జాయింట్ సెక్రెటరీ కళ్లెం ముత్తు. తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజమే



**జమ్మికుంట, ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్):** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం ఇందుర్తి గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయురాలు జెట్టి రాధా రాజేశం పదవి విరమణ ఆత్మీయ సభ ఆదివారం జమ్మికుంట పట్టణంలోని సువర్ణ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు జెట్టి రాధ రాజేశములను తోటి ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘం నాయకులు మిత్రులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ జానయ్య మాట్లాడుతూ జట్టి రాధా ఉపాధ్యాయుల వృత్తిలో ఉండి ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దారని చదువుకున్న కాలం నుండే మంచి క్రమశిక్షణతో ఉండేది అన్నారు మేము రాధ తో కలిసి చదువుకున్న వాళ్ళమని ఆమె అంటే ఎంతో గౌరవం ఉందన్నారు ప్రొఫెసర్ గా కాకుండా చిన్ననాటి మిత్రురాలు రాధా రిటైర్మెంట్ అవుతుందని అందరం కలుసుకుంటామనే ఉద్దేశంతో రావడం జరిగిందన్నారు .

## కేంద్ర బడ్జెట్ అంకెల గారడి

**చౌటుప్పల్ ఫిబ్రవరి 2(నినాదం న్యూస్ ):** ఈ సంవత్సరానికి గాను కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడి తప్ప ప్రజలకు ఒరిగేది ఏమీ లేదని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ అన్నారు. కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా సిపిఎం చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ బస్టాండ్ ముందు బడ్జెట్ పేపర్లను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఈ సందర్భంగా గోశిక కరుణాకర్ మాట్లాడుతూ కష్టించి పనిచేసే ప్రజలకు కష్టాలు శ్రమను దోచుకునే కార్పొరేట్ శక్తులకు బడా పెట్టుబడిదారులకు రాయితీలు సబ్సిడీలు కేంద్రం ఇవ్వడం జరిగిందని అన్నారు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుండి బిజెపి ప్రవేశపెట్టిన బడ్జెట్లో ప్రజలకు ఎంత మాత్రం ప్రయోజనం జరగలేదని అన్నారు పేదలు వినియో గించి పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను నియంత్రించడంలో ఎలాంటి చర్యలు తీసుకున్నా రో వివరించటం లేదన్నారు వెనుకబడిన ప్రాంతాలు మైనార్టీల అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకున్నా రో చెప్పలేదన్నారు వేతన జీవులకు టాక్సీ కట్టే వారికి ఎలాంటి రిలాక్సేషన్ ఇవ్వలేదని అన్నారు కార్పొరేట్ శక్తులకు మాత్రం టాక్స్ మినహాయింపు ఇవ్వడం ఆశ్చర్యంగా ఉందన్నారు ప్రజలు ఇండ్లు నిర్మించడానికి బ్యాంకుల్లో రుణాలు తీసుకుంటే వడ్డీ మీద వడ్డీ వేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు లాభాలలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మి నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తుందని అన్నారు ఈ పదేళ్ల కాలంలో నిరుద్యోగుల సంఖ్యను పెంచింది తప్ప తగ్గించ లేదని అన్నారు గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని దినాలు కనీస వేతనాలు పెంపునకు కృషి లేదని అన్నారు బడ్జెట్ పరిశీలిస్తే నిర్మలా సీతారామన్ బడ్జెట్ దేశ ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేసే విధంగా ఉందన్నారు పేద మధ్యతరగతి ప్రజలకు ఈ బడ్జెట్ తో ఏమీ ఒరిగేది లేదన్నారు.

అవని

# ఓట్స్‌ను నేరుగా తినడం ఇష్టం లేదా.. ఇలా తినండి..

## మీ గుండె సేఫ్‌గా ఉంటుంది..!





మన శరీరంలోని అన్ని భాగాలకు రక్తాన్ని సరఫరా చేసేందుకు గుండె నిరంతరాయంగా పనిచేస్తూనే ఉంటుంది. గుండె పంప్ చేసే రక్తం వల్ల మన శరీరంలోని అవయవాలకు సక్రమంగా ఆక్సిజన్, పోషకాలు రవాణా అవుతాయి. అయితే బీపీ పెరగడం, పలు ఇతర కారణాల వల్ల గుండె ఆరోగ్యం దెబ్బ తింటుంది. దీన్ని నిర్లక్ష్యంగా వదిలేస్తే రక్త నాళాల్లో అడ్డంకులు ఏర్పడి గుండె పోటు వచ్చే అవకాశాలు ఉంటాయి. కనుక బీపీ ఉన్నా లేకపోయినా గుండె ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించాల్సి ఉంటుంది. ముఖ్యంగా మనం తీసుకునే ఆహారాల విషయంలో అనేక మార్పులు చేసుకోవాలి. ఈ క్రమంలోనే గుండె ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు ఓట్స్ ఎంతగానో సహాయం చేస్తాయి. ఓట్స్‌ను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

**ఉప్మాలాగా..**

ఓట్స్‌ను ఉదయం ఉప్మా లాగా చేసి తినవచ్చు. లేదంటే పాలు పోసి కలిపి ఓట్ మీల్‌లా చేసి తినవచ్చు. ఓట్స్‌లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండిన భావనను కలగజేస్తుంది. ఆకలి వేయకుండా చేస్తుంది. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు ఎంతగానో సహాయం చేస్తుంది. ఓట్స్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు గుండె ఆరోగ్యాన్ని సంరక్షిస్తాయి. శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. దీంతో బీపీ తగ్గుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అయితే ఓట్స్‌ను నేరుగా తినలేమని అనుకునేవారు వాటిని పలు రకాలుగా తయారు చేసి తినవచ్చు. దీంతో రుచికి రుచి, పోషకాలకు పోషకాలను పొందవచ్చు.

**పండ్ల ముక్కలను కలిపి..**

ఓట్స్‌ను కాస్త ఉడకబెట్టి వాటిల్లో పలు రకాల పండ్ల ముక్కలను కలిపి తింటే ఎంతో రుచిగా ఉంటుంది. బెర్రీలు, అరటి పండ్లు, యాపిల్స్, మామిడి పండ్లు, స్ట్రాబెర్రీలు, కివిలు వంటి పండ్లను ముక్కలుగా చేసి ఓట్స్‌తో కలిపి తింటే రుచిగా ఉండడమే కాదు, అనేక పోషకాలను పొందవచ్చు. దీంతో గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. అలాగే ఓట్స్‌ను ఉడకబెట్టి వాటి మీద బటర్ వేసి కూడా తినవచ్చు. ఆల్మండ్ బటర్, పీనట్ బటర్, కాజు బటర్ ఈ కోవకు చెందుతాయి. ఇవి క్రీమీ టెక్చర్‌ను కలిగి ఉంటాయి. ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి కనుక మనకు హాని చేయవు. వీటిని ఓట్స్‌తో కలిపి తింటే గుండెకు ఎంతో మేలు జరుగుతుంది.

**డార్క్ చాకొలెట్..**

ఓట్స్‌తో కలిపి డార్క్ చాకొలెట్‌ను కూడా తినవచ్చు. డార్క్ చాకొలెట్లలో కొకొవా అధికంగా ఉంటుంది. ఇది రుచిగా ఉండడమే కాదు అనేక యాంటీ ఆక్సిడెంట్లను మన శరీరానికి అందజేస్తుంది. ఓట్స్‌ను ఉడకబెట్టి డార్క్ చాకొలెట్లతోనూ కలిపి తినవచ్చు. దీంతో పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి. గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. అదేవిధంగా ఓట్స్‌పై మన వంట ఇంట్లో ఉండే మసాలా దినుసులను చల్లి కూడా తినవచ్చు. దాల్చిన చెక్క, జాజికాయ, యాలకులు, లవంగాలు వంటి వాటిని పొడి చేసి ఓట్స్‌పై చల్లి తింటే చెప్పలేనన్ని లాభాలు కలుగుతాయి. ఈ మిశ్రమంలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచడంతోపాటు హైబీపీని తగ్గిస్తాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇలా పలు రకాల ఆహారాలను ఓట్స్‌తో కలిపి తింటే అనేక లాభాలను పొందవచ్చు. గుండెను సంరక్షించుకోవచ్చు.

## ఏ పాలు మంచివి



పాలు.. అద్భుతమైన పౌష్టికాహారం. చిన్నప్పటి నుంచీ తాగుతూనే ఉంటాం. ఎక్కువగా ఆవు, గేదె, మేక పాలను తీసుకుంటాం. అయితే, వీటిలో ఏ పాలు మంచివి? అనేవిషయంలో ఇప్పటికీ అయోమయమే! ఈ విషయంపై ఆయుర్వేద నిపుణులు స్పష్టత ఇస్తున్నారు. ఏ పాలలో ఎలాంటి పోషకాలు ఉంటాయో.. ఆరోగ్యానికి ఎలాంటి మేలు చేస్తాయో వివరిస్తున్నారు.

శిశువుకు తల్లి పాలే ఉత్తమం. ఆ తర్వాతి స్థానం ఆవు పాలదేనని చెబుతున్నారు ఆయుర్వేద వైద్యులు. కొవ్వు తక్కువగా ఉండే ఆవుపాలు.. జీర్ణక్రియకు మంచివి. నవజాత శిశువులకూ ఇట్టే జీర్ణమవుతాయి. గేదె పాలలో కొవ్వు ఎక్కువగా ఉంటుంది. దాంతో అవి జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. అందుకే, చిన్నారులకు ఆవుపాలు తాగించడమే మంచిది. ఆవు పాల తర్వాత ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు అందించేవి.. మేక పాలు. ఇందులో యాంటి ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. శరీరంలోని వాపును తగ్గించడంలో సహాయపడుతాయి. మేక పాలు తాగడం వల్ల టీబీ, డెంగ్యూ, కొన్నిరకాల పేగు వ్యాధుల నుంచీ ఉపశమనం లభిస్తుంది. మేక పాలు సంతోషకరమైన హార్మోన్లను విడుదల చేస్తాయి.

## ఇడ్లీ, దోశ, పూరీలకు బదులుగా

# వీటిని తినండి.. బరువు తగ్గుతారు..

అధిక బరువును తగ్గించుకోవడం అన్నది ఎంత కష్టంగా మారిందో అందరికీ తెలిసిందే. బరువు సులభంగా పెరుగుతారు. కానీ పెరిగిన బరువును తగ్గించడమే చాలా కష్టం. ఇందుకు గాను చాలా మంది అనేక రకాల పద్ధతులను పాటిస్తుంటారు. వ్యాయామం చేయడం, సరైన డైట్‌ను పాటించడం, యోగా వంటివి చేస్తుంటారు. అయితే బరువు తగ్గేందుకు డైట్ ముఖ్య పాత్ర పోషిస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. డైట్‌ను కంట్రోల్ చేయడం, సమతుల ఆహారాన్ని తింటే అధిక బరువును సులభంగా తగ్గించుకోవచ్చని వారు అంటున్నారు. ముఖ్యంగా ఉదయం తీసుకునే ఆహారంలో ప్రోటీన్లు ఉండాలని, ఇవి శరీరానికి శక్తిని అందించడంతోపాటు అధిక బరువు తగ్గేలా చేస్తాయని అంటున్నారు. ఉదయం తీసుకునే ఆహారం చాలా బలవర్ధకమైంది అయి ఉండాలని వారు సూచిస్తున్నారు.

**ఉలవలు..**

ఉలవలను ఆహారంలో భాగం చేసుకుంటే ప్రోటీన్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి శరీరంలో వేడిని పెంచుతాయి. దీంతో కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఉలవతో చేసే వడలను ఉదయం ఆహారంలో తినవచ్చు. ఉలవలు, శనగ పిండి లేదా శనగ పప్పు, కూరగాయలు, మసాలాలతో వడలను తయారు చేసి తింటే మేలు జరుగుతుంది. ఇవి ప్రోటీన్లను అందిస్తాయి. బరువు తగ్గేందుకు సహాయం చేస్తాయి. అలాగే ఉదయం బ్రేక్ ఫాస్ట్‌లో మూంగ్ దాల్ చిల్లాను కూడా తినవచ్చు. పెసలతో తయారు చేసే ఈ వంటకంలో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. పెసలను నానబెట్టి దీన్ని తయారు చేయాల్సి ఉంటుంది. ఇందులోనే మిరియాల పొడి, కూరగాయలు కలిపి చేసుకోవచ్చు. ఈ వంటకాన్ని తినడం వల్ల మెటబాలిజం పెరుగుతుంది. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు.







**మొలకల సలాడ్..**

మొలకలతో సలాడ్ తయారు చేసి కూడా ఉదయం బ్రేక్ ఫాస్ట్‌లో తినవచ్చు. పెసలు, శనగలు తదితర మొలకలను సలాడ్ లా తయారు చేసి ఉదయం బ్రేక్ ఫాస్ట్‌లో తినవచ్చు. ఇది ఆరోగ్యాన్ని అందించడమే కాదు.. శక్తిని ఇస్తుంది. పోషకాలను అందజేస్తుంది. బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. శనగపిండితో చిల్లా అనే వంటకాన్ని తయారు చేసి కూడా ఉదయం అల్పాహారంలో భాగంగా తినవచ్చు. ఇందులో గ్లూటెన్ ఉండదు. కనుక సులభంగా జీర్ణమవుతుంది. ఎవరైనా సరే సులభంగా తినవచ్చు. శనగ పిండి, ఉప్పు, మిరియాల పొడి, కూరగాయలతో దీన్ని తయారు చేసి తింటే ఆరోగ్యంగా ఉంటారు. శక్తి లభిస్తుంది. అధిక బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది.

**పనీర్..**


పాలతో తయారు చేసే పనీర్‌లో ఎన్నో పోషకాలు ఉంటాయి. పనీర్‌తో ఉదయం వంటకాలను చేసి కూడా తినవచ్చు. దీంతో ప్రోటీన్లు సమృద్ధిగా లభిస్తాయి. పనీర్‌తో ఉదయం పనీర్ భుర్జిని తయారు చేసి తినవచ్చు. ఉల్లిపాయలు, టమాటా, శనగపిండితో దీన్ని తయారు చేయాల్సి ఉంటుంది. ఇది కూడా మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అలాగే ఉదయం అల్పాహారంలో దాలియా ఉప్మాను కూడా తీసుకోవచ్చు. ఇది ఎంతో ఆరోగ్యకరమైన, బలవర్ధకమైన ఆహారం. గోధుమ రవ్వతో దీన్ని తయారు చేస్తారు. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ప్రోటీన్లు కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి జీర్ణక్రియను మెరుగు పరుస్తాయి. అధిక బరువు తగ్గేందుకు ఉపయోగపడతాయి. ఇలా పలు రకాల ఆహారాలను ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో భాగంగా తింటే శరీరానికి శక్తి లభించి ఆరోగ్యంగా ఉంటారు. రోజంతా ఉత్సాహంగా పనిచేస్తారు. చురుగ్గా ఉంటారు. దీంతోపాటు కండరాలు నిర్మాణం అవుతాయి. అలాగే అధిక బరువును కూడా తగ్గించుకోవచ్చు.

నినాదం మార్కెట్

NINADAM MARKET

# నెలకు లక్ష సంపాదిస్తే ఇన్‌కమ్ ట్యాక్ ఫైల్ చేయాలా

**బడ్జెట్ ప్రకటనలో కీలక అంశం అదే**




ప్రస్తుతం భారతదేశం మొత్తం బడ్జెట్ ఫీవర్ నడుస్తుంది. శనివారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మధ్య తరగతి ఉద్యోగులకు భారీ ఊరట కల్పించేలా ప్రకటన చేశారు. రూ.12 లక్షల వార్షిక ఆదాయం ఉన్న వారికి ఎలాంటి పన్నులు విధించబోమని తెలిపారు. రూ.12 లక్షల వరకు ఆదాయం ఉన్నవారు ఒక్క రూపాయి కూడా ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఆర్థిక మంత్రి సీతారామన్ శనివారం ఎనిమిదోసారి కేంద్ర బడ్జెట్‌ను సమర్పించి మధ్యతరగతి వర్గాల్లో ఆనందం నింపారు. రూ. 12 లక్షల వరకు సాధారణ ఆదాయం కలిగిన పన్ను చెల్లింపుదారులకు (మూలధన లాభాలు వంటి ప్రత్యేక రేటు ఆదాయం మినహా), స్లాబ్ రేటు తగ్గింపుల నుంచి ప్రయోజనంతో పాటు పన్ను రాయితీ అందిస్తామని తెలిపారు. దీంతో వారు ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కొత్త ఆదాయపు పన్ను విధానంలో రూ. 75,000 స్టాండర్డ్ డిడక్షన్ కూడా అందుబాటులో ఉంది. ఈ మార్పును ప్రవేశపెట్టడంతో రూ. 12.75 లక్షల వరకు వార్షిక ఆదాయం కలిగిన జీతం పొందే వ్యక్తులు కొత్త పన్ను విధానంలో జీరో ట్యాక్స్ శ్లాబ్‌లో ఉంటారు అయితే వారు పన్ను బాధ్యత లేని ఇతరులతో కలిసి ఆదాయపు పన్ను రిటర్న్ (ఐటీఆర్) దాఖలు చేయవలసి ఉంటుందా? అనే విషయంలో చాలా మంది అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పాత పన్ను విధానంలో రూ. 2.5 లక్షలు, కొత్త పన్ను విధానంలో రూ. 4 లక్షలు, ప్రాథమిక మినహాయింపు పరిమితిని మించి ఆదాయం ఉన్న వ్యక్తులకు ఐటీఆర్ దాఖలు తప్పనిసరి నిబంధనలు చెబుతున్నాయి. ఆదాయపు పన్ను రిటర్న్ ఫైలింగ్ బాధ్యతలు ఆదాయ స్థాయిపై ఆధారపడి ఉంటాయి. పన్ను బాధ్యతపై కాదని ట్యాక్స్ నిపుణులు అంటున్నారు. మరో మాటలో చెప్పాలంటే రాయితీలు లేదా తగ్గింపుల కారణంగా పన్ను చెల్లింపుదారుల బాధ్యత సున్నాకి వచ్చినప్పటికీ వారు తప్పనిసరిగా వారి జీరో ట్యాక్స్‌ను చూపిస్తూ ఐటీఆర్ ఫైల్ చేయాల్సి ఉంటుంది. ఐటీఆర్ ఫైల్ చేయడం అనేది క్లీన్ ఫైనాన్షియల్ రికార్డ్‌ను నిర్వహించడంలో సహాయపడుతుంది. అలాగే రుణాలు, వీసాలు లేదా ఇతర ఆర్థిక సేవలను పొందడంలో ప్రయోజనకరంగా ఉంటుంది.

# యూట్యూబ్‌లో అదిరిపోయే కొత్త ఫీచర్లు..

**- వీటిని ఎలా యాక్సెస్ చేసుకోవాలంటే..?**




ప్రముఖ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్ ఫాం అయిన యూట్యూబ్ కు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ఆదరణ ఉంది. స్మార్ట్ ఫోన్ వినియోగించే ప్రతి ఒక్కరికీ ఇది సుపరిచితమే. దీనిలో ప్రతి ఒక్కరూ వీడియోలు షేర్ చేయవచ్చు. వీక్షించవచ్చు. తమకు నచ్చిన అంశాన్ని ఇతరులకు అందజేయవచ్చు. చదువు, ఉద్యోగం, విద్య, పర్యాటకం.. ఇలా ప్రతి విషయాన్ని దీని ద్వారా ఇతరులతో పంచుకోవచ్చు. యూట్యూబ్ కూడా తన యూజర్లకు కొత్త ఫీచర్లు అందజేస్తూ మరిన్ని మెరుగైన సేవలు అందిస్తోంది. దీనిలో భాగంగా ప్రీమియం సబ్ స్క్రైబర్లకు కొన్ని కొత్త ఫీచర్లను యాక్సెస్ చేసుకునే అవకాశం కల్పించింది. సాధారణంగా యూట్యూబ్ ను యూజర్లలందరూ ఉచితంగా వీక్షించవచ్చు. అయితే ప్రీమియం సబ్ స్క్రిప్షన్ తీసుకుంటే అదనపు ప్రయోజనాలు కలుగుతాయి. ఆసక్తి గల వారి కోసం నెల, మూడు నెలలు, వార్షిక ప్లాన్లు అందుబాటులో ఉన్నాయి. ఈ ప్రీమియం సబ్ స్క్రైబర్లకు కొన్ని ప్రయోగాత్మక ఫీచర్లను యాక్సెస్ చేసుకునే అవకాశం కల్పించింది. అవి ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

**యూట్యూబ్ నయా ఫీచర్లు**

జంప్ ఏ హెడ్ వెబ్ ఫీచర్ ద్వారా ప్రీమియం వినియోగదారులు తమ కావాల్సిన కంటెంట్ కోసం వేగంగా ఫార్వార్డ్ చేసుకునే అవకాశం ఉంటుంది దీన్ని ఫిబ్రవరి 5వ తేదీ వరకూ యాక్సెస్ చేసుకునే అవకాశం ఉంది. అధిక నాణ్యత కలిగిన ఆడియోతో సంగీతాన్ని వినే అనుభవాన్ని మెరుగుపర్చుకోవచ్చు. ఫిబ్రవరి 22వ తేదీ వరకూ దీన్ని యాక్సెస్ చేసుకోవచ్చు. షార్ట్ పిక్చర్ ఇన్ పిక్చర్ అనే ఫీచర్ ద్వారా యాప్ లను మార్చేటప్పుడు కనిపించే విండోలో యూట్యూబ్ షార్ట్స్ ను ప్లే చేసుకోవచ్చు. దీని యాక్సెస్ కు ఫిబ్రవరి 19 వరకూ అవకాశం ఉంది. షార్ట్ స్మార్ట్ డౌన్ లోడ్ ద్వారా ఆఫ్ లైన్ వీక్షణ కోసం సిఫారసు చేసిన షార్ట్ లను స్వయంచాలకంగా డౌన్ లోడ్ చేసుకోవచ్చు. ఫిబ్రవరి 19వ తేదీ వరకూ ఈ అవకాశం ఉంటుంది. దీంతో మీ పరికరంలోకి ఆటోమేటిక్ గా సేవ్ అవుతాయి. మరింత కచ్చితమైన నియంత్రణ కోసం ప్లేబ్యాక్ స్పీడ్ ఎంపికలను 4 ఎక్స్ వరకూ విస్తరించుకోవచ్చు. ఫిబ్రవరి 26 వరకూ ఈ ఫీచర్ అందుబాటులో ఉంటుంది. యూట్యూబ్ ప్రీమియం సబ్ స్క్రైబర్లు ఇప్పుడు మద్దతు ఉన్న మ్యూజిక్ వీడియోలలో 256 కేబీపీఎస్ వరకూ అధిక నాణ్యత కలిగిన ఆడియోను ఆస్వాదించవచ్చు. యూట్యూబ్ లో నేరుగా సంగీతాన్ని ప్రసారం చేయడానికి ఇష్టపడే వారికి ఇది చాలా ఉపయోగంగా ఉంటుంది. అలాగే స్క్రీన్ ఆఫ్ లో ఉన్నా ఆడియోను వినే అవకాశం ఉంటుంది. యూట్యూబ్ ప్లే బ్లాక్ స్పీడ్ ఎంపికలను క్రమంగా విస్తరించుకుంటూ పోతోంది. ఈ ప్లాట్ ఫాం ప్రస్తుతం 2 ఎక్స్ వరకూ వేగానికి మద్దతు ఇస్తోంది. ఇక నుంచి దాన్ని 4 ఎక్స్ వరకూ పెంచనున్నారు. అలాగే వెబ్ లో అందుబాటులో ఉన్న జంప్ ఏ హెడ్ ఫీచర్ ద్వారా వీడియోలోని ముఖ్య భాగాలను నేరుగా వీక్షించడానికి వీలు కలుగుతుంది. యాక్టివేషన్ పేజీని సందర్శించిన యూట్యూబ్ ప్రీమియం సబ్ స్క్రైబర్లు ఈ ఫీచర్లను పొందవచ్చు. అయితే ఇవి పరిమిత సమయం వరకూ మాత్రమే అందుబాటులో ఉన్నాయి.

# ఆ బ్యాంకుల ఖాతాదారులకు గుడ్ న్యూస్..

**- ఎఫ్‌డీలపై వడ్డీ రేట్లు భారీగా పెంపు**

భారతదేశంలో ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఏళ్లుగా నమ్మకమైన పెట్టుబడి సాధనంగా మారాయి. ముఖ్యంగా రిటైరైన వాళ్లు మంచి రాబడి కోసం కచ్చితంగా ఎఫ్‌డీల్లో పెట్టుబడిని ఇష్టపడుతున్నారు. అయితే మరికొన్ని రోజుల్లో దేశంలోని కొన్ని బ్యాంకులు ఎఫ్‌డీలపై వడ్డీ రేట్లను తాజాగా సవరించాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఎఫ్‌డీలపై వడ్డీ రేట్ల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. ఫిబ్రవరి 7న జరిగే ద్రవ్య విధాన కమిటీ (ఎంపీసీ) సమావేశంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) రెపో రేట్ల తగ్గింపుపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అయితే ఈ నిర్ణయం కంటే ముందు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, యాక్సిస్, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, కర్ణాటక బ్యాంక్, ఫెడరల్ బ్యాంక్‌లతో సహా అనేక బ్యాంకులు జనవరిలో ఆర్‌బీఐ ద్రవ్య విధాన కమిటీ సమావేశానికి ముందు ఫిక్స్‌డ్ డిపాజిట్ రేట్లను మార్చాయి. జనవరిలో తమ ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను మార్చి ఇప్పటికే ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చాయి. ఈ నేపథ్యంలో ఏయే బ్యాంకుల్లో ఎఫ్‌డీలపై ఏ స్థాయిలో వడ్డీ రేట్లు పెరిగాయో? తెలుసుకుందాం.

**పంజాబ్ నేషనల్ బ్యాంక్**

ఏడు శాతం వడ్డీ రేటుతో పంజాబ్ నేషనల్ బ్యాంక్ 303 రోజుల కొత్త ఎఫ్‌డీ స్కీమ్‌ను లాంచ్ చేసింది.



సాధారణ పౌరులకు 6.7 శాతం వడ్డీ రేటుతో అందుబాటులో ఉండే ఈ స్కీమ్ ఈ ఏడాది జనవరి 1 నుంచి అమల్లోకి వచ్చాయి. ఏడు రోజుల నుంచి పదేళ్ల వరకు ఫిక్స్‌డ్ డిపాజిట్ కాలపరిమితి కలిగిన సాధారణ పౌరులకు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ 3.50 శాతం నుంచి 7.25 శాతం వరకు వడ్డీ రేట్లను అందిస్తుంది. 400 రోజుల పదవీకాలం అత్యధిక వడ్డీ రేటు 7.25 శాతం అందిస్తుంది.

**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ అధికారిక వెబ్‌సైట్ బ్యాంక్ తన ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను అప్‌డేట్ చేసినట్లు పేర్కొంది. బ్యాంక్ అందించే ఎఫ్‌డీలపై వడ్డీ రేట్లు సాధారణ పౌరులకు 3.50 శాతం నుంచి 8.80 శాతం వరకు, సీనియర్ సిటిజన్లకు 4 శాతం నుండి 9.30 శాతం వరకు ఉంటాయి. ఈ ఎఫ్‌డీ వడ్డీ రేట్లు జనవరి 22 నుండి అమలులోకి వచ్చాయి.

నినాదం
నిఖార్సైన జర్నలిజం



## కృషి, పట్టుదలకు నిదర్శనాలు ఈ అవార్డులు

- పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదు
- మాజీ కౌన్సిలర్ ఉప్పు రాజన్న



**పెద్దపల్లి,ఫిబ్రవరి02(నినాదం న్యూస్):** కృషి,పట్టుదల ఉంటే సాధించలేనిది ఏమీ లేదని మాజీ కౌన్సిలర్ ఉప్పు రాజ్ కుమార్ అన్నారు. పెద్దపల్లి మున్సిపల్ 22 వ వార్డు ప్రగతినగర్ కు చెందిన మహమ్మద్ సిరాజుద్దీన్ తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలోని వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తూ లివ న్వాన్సింగ్ సెక్యూరిటీ ఇన్ వైర్లెస్ సెన్సార్ నెట్వర్క్ త్రూ మలేషియాస్ ఫ్రీ డేటా ఫార్వర్డింగ్ స్ట్రాట్ జిలి అనే అంశంపై చేసిన పరిశోధన గాను జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్సిటీ హైదరాబాద్ వారు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. ఆదివారం సీనియర్ సివిల్ జడ్జి అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరు ఏజిపి,మాజీ కౌన్సిలర్ ఉప్పు రాజన్న ఆధ్వర్యంలో మహమ్మద్ సిరాజుద్దీన్ కు జ్ఞాపిక అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి,అభినందించారు. ఈ సందర్భంగా ఉప్పు రాజన్న మాట్లాడుతూ మహమ్మద్ సిరాజుద్దీన్ అతి చిన్న వయసులోనే ఎంతో కష్టపడి ప్రొఫెసర్ గా పని చేస్తూనే రీసెర్చ్ చేసి డాక్టరేట్ పొందడం వారి తల్లిదండ్రులకు,వార్డు ప్రజలకు, పెద్దపల్లి పట్టణానికి చాలా గర్వకారణం అన్నారు.వారు ఇకముందు కూడా ఆ భగవంతుని ఆశీస్సులతో మరిన్ని అవార్డులు పొంది మంచి ఉన్నత స్థాయిలో ఉండాలని కోరుకుంటూ వారికి అందరి తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ భవనం సుబ్బారెడ్డి, నాగుల ఓదెలు,ఉప్పు.రాంచందర్, గౌసుద్దీన్,ఎండి ఆరిఫ్,మహిముద్దీన్, సయ్యద్ ఆరిఫ్,ఆసిఫ్,సయ్యద్ కాలిద్, సలీముద్దీన్,అఫ్జల్ పాషా, ఉదయ్,యాదగిరి,కట్ట మనోహర్, ఎండి జాహిద్ అలీ,ఇంతియాజ్ ,జావిద్,జహీర్,సమీర్,తాళ్ల కళ్యాణ్, మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## నిరుపేద మహిళకు కుట్టు మిషన్ వితరణ



**పెద్దపల్లి,ఫిబ్రవరి 02(నినాదం న్యూస్):** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపల్లి డిస్ట్రిక్ట్ చైర్మన్ కావేటి రాజగోపాల్, సుధ వివాహ వార్షికోత్సవ సందర్భంగా పాలకుర్తి గ్రామానికి చెందిన నిరుపేద మహిళ మాదాసు శివాని కి కుట్టు మిషన్ అందజేశారు.శివాని భర్త రాజ్ కుమార్ చనిపోవడంతో జీవనోపాధి కొరకు ఒక కుట్టు మిషన్ ను పెద్దపల్లి భూంనగర్ లో వారి నివాసంలో ఆదివారం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కావేటి రాజగోపాల్,సుధా,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డిస్ట్రిక్ట్ సెక్రటరీ సాదుల వెంకటేశ్వర్లు,జిల్లా కార్యవర్గ సభ్యులు డి.వి.ఎస్,మూర్తి,పంపాటి శ్రీకాంత్, రేకులపల్లి శశాంక,జిల్లా మహిళా సాధికారత కేంద్రం కో ఆర్డినేటర్ డా.దయా అరుణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ చైర్మన్‌కి సన్మానం




**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్):** నస్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ సుర్మిల్ల వేణును మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆది వారం శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వేణు మాట్లాడుతూ మాల సంక్షేమ సంఘం అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ అంశంలో సుప్రీంకోర్టు తీర్పును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గోశిక మనోజ్, నాయకులు గరిసే రామస్వామి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల అభివృద్ధికి నిరంతర కృషి

### -మహాప్రస్థానం పనులు వేగవంతం చేయాలి



**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్):** మంచిర్యాల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పేర్కొన్నారు. ఆదివారం మంచిర్యాల గోదావరి నది తీరాన నిర్మిస్తున్న మహా ప్రస్థానం నిర్మాణ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహా ప్రస్థాన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మహాశివరాత్రి రోజు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిట్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## మాజీ కౌన్సిలర్‌కి ఘన సన్మానం



**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 2(నినాదం న్యూస్):** నస్పూర్ మున్సిపాలిటీలో 14వ వార్డు కౌన్సిలర్ గా 5 ఏళ్ల పాటు పనిచేసి పదవి కాలం ముగియడంతో ప్రకాష్ రెడ్డిని నస్పూర్ రెడ్డి పరివార్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆది వారం ఘనంగా సన్మానిం చారు. రెడ్డి సంఘం కార్యాల యంలో సంఘం అధ్యక్షుడు మోతే రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శి పాకాల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కేడిక ప్రకాష్ రెడ్డికి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రకాష్ రెడ్డి వార్డు సభ్యుడుగా ప్రజలకు ఎనలేని సేవలు అందించారని, నిరంతరం ప్రజాసేవలో తరించారని కొనియాడారు. ఆయన రాజకీయ జీవితంలో మరిన్ని పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు అనుమాండ్ల వెంకట్ రెడ్డి, సలహాదారు కేతిరెడ్డి సురేందర్ రెడ్డి. కోశాధికారి చెరుకు చంద్రశేఖర్ రెడ్డి, నోముల నరేందర్ రెడ్డి, ఆళ్ల రాజేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన జివి రామకృష్ణ రావు



**కరీంనగర్, ఫిబ్రవరి 2(నినాదం న్యూస్ ):** మానకొండూర్ మండలం అన్నారం గ్రామంలో మాజీ ఎంపీటీసీ గొల్లిపెల్లి రాజనర్సు తండ్రి గొల్లిపెల్లి వెంకటయ్య , పూదరి శ్రీకాంత్ గౌడ్ తండ్రి పూదరి పూర్ణయ్య గౌడ్ , రుద్రోజు శ్రీనివాస్ సతీమణి రుద్రోజు గౌతమి ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, మాజీ సుడా చైర్మన్ జి వి రామకృష్ణారావు ఈ పరామర్శలో వీరితోపాటు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు రాయికంటి కిరణ్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు పురం అనిల్ కుమార్, దాడి సతీష్, మార్క శ్రీనివాస్ గౌడ్, శెంకర్, చిట్యాల శ్రీనివాస్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, బొద్దిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అట్ల ఆంజనేయులు ఉన్నారు.

# ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తా

- ఎమ్మెల్సీగా గెలిచి సోనియాగాంధీకి గిఫ్ట్ ఇస్తా.
- పట్టభద్రుల సమస్యలు పరిష్కరించేందుకు తాను ఎల్లవేళలా ముందుంటాను
- తనకు సహకరించిన ఢిల్లీ పెద్దలకు రాష్ట్ర నాయకత్వానికి రుణపడి ఉంటా
- కాంగ్రెస్ పట్టభద్రుల ఏం ఎల్ సి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి




**కరీంనగర్, ఫిబ్రవరి 2(నినాదం న్యూస్ )** కరీంనగర్ రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తాను ఎమ్మెల్సీగా గెలిచి కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి గిఫ్ట్ గా ఇస్తానని పట్టభద్రులు ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ తనపై నమ్మకం ఉంచి పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసిందని.. తనకు సహకరించిన ఢిల్లీ పెద్దలకు రాష్ట్ర నాయకత్వానికి రుణపడి ఉంటానని వెల్లడించారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు మరో 23 రోజులే మిగిలి ఉన్నందున ప్రతి కాంగ్రెస్ కార్యకర్తతో మమేకమై ముందుకు సాగుతానని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ఉత్తర తెలంగాణ చరిత్రను మార్చే విధంగా ఉండాలని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తన గెలుపులో పాలుపంచుకోవాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఈ ఎమ్మెల్సీ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని ఉచితంగా తాను విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. గత 34 సంవత్సరాలుగా తాను విద్యారంగంలో తెలంగాణ అయితే రాణించానో ఏడాది కాలంలో సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. ఉత్తర తెలంగాణలో కరీంనగర్ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని.. ప్రభుత్వం మెడికల్ కళాశాల మంజూరు చేసిందని మౌలిక సదుపాయాలు మాత్రం మరిచిపోయిందని ఎద్దేవా చేశారు. గత ఐదు నెలలుగా ఎమ్మెల్సీ పరిధిలోని 42 నియోజకవర్గాలు పర్యటించాలని.. సమస్యలు తన దృష్టికి వచ్చాయని పట్టభద్రుల సమస్యలు పరిష్కరించేందుకు తాను ఎల్లవేళలా ముందుంటానని పేర్కొన్నారు. కాంగ్రెస్ కారం లోకి వచ్చిన ఏడాదిలోనే 55000 ఇచ్చి యువతకు భరోసా కల్పించిందని గుర్తు చేశారు. కరీంనగర్ వాహన యూనివర్సిటీ పరిధిలో లా కాలేజ్ తోపాటు ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేస్తానని ప్రభుత్వం ప్రకటించడం ఆనందంగా ఉందని అన్నారు.. ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తారని అన్నారు.. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకార భాస్కర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ మాజీ కార్పొరేటర్లు చాడగొండ బుచ్చిరెడ్డి కాశిరెడ్డి శ్రీనివాస్ శ్రావణ్ నాయక్ మునిగంటి అనిల్, ఫహాద్ గండి రవీందర్ వెన్నం రజిత రెడ్డి షబానా శరణ్య పలువురు నాయకులు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు వెయ్యి గొంతుల లాంగ్ మార్చ్ పోస్టర్ ఆవిష్కరణ



**పెద్దపల్లి,ఫిబ్రవరి 02(నినాదం న్యూస్):** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయాలని పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప డిమాండ్ చేశారు.సామాజిక ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో లక్ష డప్పులు వేల గొంతులతో మాదిగల సంస్కృతిగా ప్రదర్శన పోస్టర్ పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈర్ల స్వరూప మాట్లాడుతూ,ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని కోరారు. మాదిగ ఇతర ఎస్సీ కులాలకు తీరని ద్రోహం, మోసం జరుగుతుందని,రాష్ట్ర ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకోవ డానికి ఈనెల 7న హైదరాబాదులో లక్ష డబ్బులు లాంగ్ మార్చ్ జరగబోతున్నదని,ఇది ప్రపంచ చరిత్రలో మునుపెన్నడు జరగని అతిపెద్ద సంస్కృతిక ఉద్యమమని పేర్కొన్నారు. ఇందులో మాదిగలు ఇతర ఎస్సీ కులాలు డప్పులు ఇతర వాయిద్యాలతో సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. 30 ఏళ్లుగా సామాజిక న్యాయం కోసం మాదిగలు చేస్తున్న పోరాటానికి అన్ని కులాలు తమ సంఘీభావం ప్రకటించడమే కాకుండా పాలుపంచుకుంటామని ఇకనైనా స్వార్థపరులు మాటలు నమ్మకుండా ప్రభుత్వం వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి సిరిసిల్ల శంకర్, ఉపాధ్యక్షులు తాండ్ర శ్రీనివాస్, ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు కలవల మల్లేష్,మండల అధ్యక్షులు అరకిల్ల లక్ష్మణ్,టౌన్ అధ్యక్షులు కుక్క రవి,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బొసల్లి మహేష్, మాటూరు దుర్గయ్య,పుల్లూరి మధు, మల్యాల రవీందర్,కాంపల్లి మల్లేష్, ముప్పిడి శ్రీనివాస్, మారపల్లి రాజు, కుమ్మరి అనిల్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్





**జమ్మికుంట, ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్):** తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జమ్మికుంట మండలం నాలుగో మహాసభలు పాత వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో నిర్వహించడం నిర్వహించారు. ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ పాల్గొని మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఉద్యోగ భద్రత కనీస వేతనం అమలు చేసేంతవరకు పోరాడుతామని తెలిపారు గత అనేక సంవత్సరాలుగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం చేయాలని అన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాల కోసం అనేక పోరాటాలు నిర్వహిస్తున్న ప్రభుత్వాలు పెడచెవిన పెడుతున్నాయని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని చరిస్తున్నామని అన్నారు. రానున్న రోజుల్లో మండల స్థాయిలో సంఘాలను బలోపేతం చేసుకుని భవిష్యత్తు ఆందోళన పోరాటాలను చేస్తామని తెలిపారు ఈ మహాసభలలో పలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొని సంఘీభావం తెలియజేశారు తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెల్పూరి రాము, హమాలి సంఘం మండల అధ్యక్షులు జక్కుల రమేష్ యాదవ్, పట్టణ కార్యదర్శి దండిగారి సతీష్, జిపి యూనియన్ జిల్లా అధ్యక్షులు రాచర్ల మల్లేశం, నాయకులు ఏ సారయ్య, రవీంద్రరావు, శనిగరపు కొమరయ్య, పెరుగు అశోక్, మహంకాళి కొమురయ్య, ఈ మహాసభలలో జిపి నాయకులు పాల్గొన్నారు.

# విశ్వనాథ్ సినిమాలు సమాజానికి గుణపాఠాలు









కాశీనాధుని విశ్వనాథ్ (కె. విశ్వనాథ్) భారతీయ చలనచిత్ర పరిశ్రమలో అపారమైన కీర్తిని పొందిన వ్యక్తి. తెలుగు చిత్రసీమలో సంగీతం, నృత్యం, సాంఘిక అంశాల సమ్మేళనంతో ఆయన సినిమాలు ప్రేక్షకుల మనసులను కట్టి పడేసాయి. కథా రచన, దర్శకత్వం, నటన ఇలా పలు రంగాల్లో విశ్వనాథ్ తన ప్రతిభను చూపించి ఒక స్థిరమైన గుర్తింపును సంపాదించారు.కాశీనాధుని విశ్వనాథ్ 1930 ఫిబ్రవరి 19న ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాలోని రేపల్లెలో జన్మించారు. చిన్నతనం నుంచే కళలపట్ల ఆసక్తిని పెంపొందించుకున్న ఆయన, ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేసినప్పటికీ, తన హృదయం ఎల్లప్పుడూ కళా రంగాల పట్ల ఆకర్షితమై ఉండేది.విశ్వనాథ్ తన సినీ ప్రస్థానాన్ని సహాయ దర్శకుడిగా ప్రారంభించారు. 1965లో విడుదలైన ఆత్మ గౌరవం చిత్రంతో దర్శకుడిగా తొలి అడుగు వేశారు. ఆ చిత్రం మంచి విజయాన్ని సాధించి, విశ్వనాథ్ గారికి దర్శకుడిగా ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చింది.విశ్వనాథ్ సినిమాల్లో సంగీతం కేంద్రస్థానంగా ఉంటుంది. ముఖ్యంగా భారతీయ శాస్త్రీయ సంగీతాన్ని ప్రధానాంశంగా తీసుకుని, ఆ కళకు గౌరవాన్ని పెంచే విధంగా సినిమాలను రూపొందించారు. శంకరాభరణం, సిరివెన్నెల, సాగర సంగమం వంటి చిత్రాలు సంగీత ప్రాధాన్యతను ప్రతిబింబించే అద్భుత సృష్టులు. విశ్వనాథ్ సినిమాలు కేవలం వినోదం అందించేవిగా కాకుండా, సమాజానికి సంబంధించిన ప్రధాన సమస్యలపై చర్చించేవిగా ఉంటాయి. కుల వ్యవస్థ, పేదరికం, వరకట్న సమస్యలు వంటి అంశాలను ఆయన సినిమాలు ముడి. పెట్టాయి. ఈ సామాజిక సందేశాలను ఆయన హృద్యంగా చెప్పడంలో విజయం సాధించారు.ఆయన ముఖ్య చిత్రాలలో...శంకరాభరణం (1979): భారతీయ శాస్త్రీయ సంగీతానికి అంకితమైన చిత్రంగా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. సాగర సంగమం (1983) నృత్య కళలపై మక్కువ, త్యాగం, ప్రేమను చూపించే ఈ చిత్రం విశ్వనాథ్ గౌరవాన్ని పెంచింది. స్వాతి ముత్యం (1986) సమాజంలోని అమాయకత్వాన్ని, మానవ సంబంధాలను చక్కగా ప్రతిబింబించిన చిత్రం. సిరివెన్నెల (1986): సంగీతం, ప్రేమ, పేదరికం మధురంగా కలసిన ఈ చిత్రం క్లాసిక్‌గా నిలిచిపోయింది. శుభలేఖ (1982): కుల వివక్షను ఆధారంగా తీసుకుని రూపొందించిన అద్భుత చిత్రం.కేవలం దర్శకుడిగానే కాకుండా నటుడిగానూ విశ్వనాథ్ తన ప్రతిభను చూపించారు. ఆయన నటన సహజంగా ఉంటూ, పాత్రలకు జీవం పోస్తుంది. ఆయన పాత్రలు సినిమాల్లో నిండుదనాన్ని తీసుకువస్తాయి.విశ్వనాథ్ కు పలు జాతీయ మరియు అంతర్జాతీయ పురస్కారాలు లభించాయి. దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు (2017), పద్మశ్రీ పురస్కారం, అనేక నంది అవార్డులు, జాతీయ చలనచిత్ర పురస్కారాలు. 2023 ఫిబ్రవరి 2న విశ్వనాథ్ తుదిశ్వాస విడిచారు. ఆయన మరణం తెలుగు సినిమాకు తీరని లోటు. అయితే, ఆయన రుచి, కళా దృక్పథం, మరియు సినిమాలకు అందించిన విలువలు సార్వకాలికంగా నిలిచిపోతాయి.కాశీనాధుని విశ్వనాథ్ తెలుగు సినిమా చరిత్రలో ఒక ప్రథమ శ్రేణి కళాస్రష్ట. ఆయన సినిమాలు సమాజానికి గుణపాఠాలు, సంగీతానికి అభివృద్ధి పాఠాలు. జీవితమంతా కళలకే అంకితం చేసిన పేరు ఎప్పటికీ నిలిచి పోతుంది.

-రామకిష్టయ్య సంగన భట్ల

## రజకులు ఆర్థిక, విద్యా రాజకీయంగా అభివృద్ధికి కృషి చేయాలి

### -రజక సంఘం నేతల పిలుపు



**కరీంనగర్, ఫిబ్రవరి 2(నినాదం న్యూస్ ):** కరీంనగర్ మడేల్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రోజున ప్రెస్ భవన్లో మడేల్ వికాస ప్రస్థాన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన,రజక సంఘాలకు కోఆర్డినేటర్ కొల్లూరి మలేష్ కుమారు మాట్లాడుతూ, రజకులు ఆర్థిక సామాజిక విద్యా రాజకీయపరమైన అభివృద్ధి కొరకు చర్యలు చేపట్టాలి డ్రైక్లీనింగ్ మరియు లాండ్రి దుకాణాల పెండింగ్ విద్యుత్ బిల్లు తక్షణమే ప్రభుత్వమే చెలించాలి అని మడేల్ వృత్తి కార్మికునికి పించిని మరియు ఇన్సురెన్స్ సౌకర్యం కల్పించాలి అన్నారు.ఇతర కులాలు భహుళ జాతి కంపెనీలు దుకాణాలు పెట్టకుండా ప్రబుత్వం చట్టం చేయాలని అన్నారు.. త్వరలో జిల్లా వ్యాప్తంగా రజకుల సమస్యల పైన నూతన కమిటీని నియమిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా అధ్యక్షుడు పూసల శ్రీకాంత్, డ్రై క్లీనింగ్ అసోసియేషన్ అధ్యక్ష్యులు భూత్కురి శివ కృష్ణ,రజక సంఘం నేతలు కొత్తకొండ శ్రీనివాస్, పంతగి రవి, మునిగంటి అశ్విన్, జంగాలపల్లి శ్రీనివాస్,గంగిపెల్లి శ్రీనివాస్, నడిగొట్టు రమేష్ కోయిడ్ బాలయ్య , అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొమురం భీం విగ్రహావిష్కరణ

**ములుగు ప్రతినిధి, (నినాదం):** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల కేంద్రంలో ఈ నెల 03న ఆదివాసి నాయకుడు పోరాటయోధుడు కొమరం భీమ్ విగ్రహ ఆవిష్కరణ చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ విగ్రహవిష్కరణకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి నీటి సరఫరా, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయసీతక్క తనయుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి ధనసరి సూర్య హాజరుకానున్నారని, మండలంలోని జిల్లా మండల నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి. అప్సర్ పాషా, మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జాడి రాంబాబు కోరారు.

## ఏఆర్ఎం ఇండస్ట్రీస్ రైస్ మిల్ ప్రారంభం



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** వెంకటాపూర్ మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన మహిపాల్ రెడ్డి నూతనంగా నిర్మించిన ఏఆర్ఎం ఇండస్ట్రీస్ రైస్మిల్ ను రాష్ట్ర మంత్రి సీతక్క తనయుడు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైస్ మిల్‌తో ఆర్థికాభివృద్ధి సాధించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ , టీపీసీసీ సభ్యులు మల్లాడి రామ్ రెడ్డి , జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ కుమార్ ,కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ , బీసీ సెల్ అధ్యక్షుడు వంగ రవి పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి



**చింతపల్లి, ఫిబ్రవరి 2 ( నినాదం న్యూస్) :** బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి ల కూతురు కంకణాల సౌమ్య, అనిల్ వెంకట్ రెడ్డి ల వివాహ వేడుకల్లో ఆదివారం మాజీ మంత్రి, సూర్యాపేట ఎంఎల్ఏ గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట వివిధ నియోజక వర్గాల మాజీ ఎమ్మెల్యేలు , వివిధ మండలాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ

**కరీంనగర్, జనవరి 2(నినాదం న్యూస్) :** మనం వికలాంగులం కాదు. వికలాంగులు అంటే ఏ మాత్రం చేతకాని వ్యక్తులు అని కాని మనం చేతకాని వ్యక్తులం కాదు అనే సత్తా ఉన్న వ్యక్తులం అని నిరుపించుకోవాల్సిన సమయం వచ్చిందని కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అసిస్టెంట్ ప్రొఫెషర్, డాక్టర్ ప్రసన్న హరికృష్ణ అన్నారు. ఆధివారం కరీంనగర్ కళాభారతిలో తెలంగాణ ఆదర్శ దివ్యాంగుల సంఘ ఆధ్వర్యంలో దివ్యాంగ పట్టభద్రుల ఆత్మీయ అభినందన సభ జరిగింది. ఈ సభలో ముఖ్యఅతిధిగా పాల్గోన్న ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు అనే పదానికి ముందు వికలాంగులు అనే పదాన్ని ఎక్కువ మొత్తంగా వాడే వారు దీన్ని తీవ్రంగా వ్యతిరేకించిన వారిలో ఎక్కువగా పోరాటం చేసిన వారిలో నేను ఒక్కడినన్నారు. నేటి అవినీతి రాజకీయాలను మార్పు చేయడంలో దివ్యాంగ పట్టభద్రుల ఓటు కీలకం కావాలన్నారు. దివ్యాంగులు వారి భవిష్యత్తుకు పునాధి వేసుకునే అవకాశం వచ్చిందని దాన్ని వృధాచేసుకోవద్దాని తమ సత్తా చాటాలన్నారు. ప్రస్తుత రాజకీయ క్రీనీడలో దివ్యాంగులు నిర్లక్ష్యానికి గురుఅవుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఎన్నికల ఓట్ల కోసమే నాయకులు వారి గురించి మాట్లాడుతూ అందలం ఎక్కుతు




తరువాత వారిని విస్మరిస్తున్నరన్నారు. దివ్యాంగులు ఏకతాటిపైకి వచ్చి తమ భాధలను పట్టించుకునే వారికి అవకాశం ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో దివ్యాంగులకు సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదని, రిజర్వేషన్లు అమలులో పారదర్శకత పాటించడం లేదన్నారు. మార్పు కోసం ప్రతి ఒక్క దివ్యాంగ పట్టభద్రుడు పిడికిలి భిగించే సమయం ఇదేన్నారు. దివ్యాంగ పట్టభద్రుల కోసం, యువత భవిష్యత్తు కోసం తన 19 సంవత్సరాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాన్ని తృణప్రాయంగా వదులుకుని మీ ముందుకు వచ్చిన తనను ఆధరించి ఆశీర్వదించాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ ఆదర్శ దివ్యాంగులసంఘ ప్రతినిధులతో పాటు వివిధ విద్యాసంస్థల ప్రతినిధులు, పట్టభద్రులు, దివ్యాంగ పట్టభద్రులు పాల్గోని ప్రసన్న హరికృష్ణకు సంపూర్ణ మద్దతు ఇచ్చి ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం నాయకులు పాల్గోన్నారు.

## పట్టభద్రుల సమస్యల పరిష్కారానికై మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి

- **పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు**

**కరీంనగర్, ఫిబ్రవరి 2(నినాదం న్యూస్) :** ఎమ్మెల్సీ ప్రచారంలో భాగంగా సిరిసిల్ల జిల్లా గాంభీరావుపేటలో ప్రచారం నిర్వహించిన పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు పట్టబద్రులని ఉద్దేశించి మాట్లాడుతూ, పట్టభద్రుల ఓటు అనేది వజ్రాయుధం కంటే పదునైనదని ఆగం కాకండి ఆలోచించి ఓటు వేయండి అని పిలుపునిచ్చారు.మనం



చదువుకున్న విజ్ఞులమని పట్టభద్రుల శ్రేయస్సు కోరుకునేవాడినని ముఖ్యంగా ప్రజలలో ఉండేవాడిని ఎన్నుకోవాలని అన్నారు. 22 సంవత్సరాలుగా ప్రజాసేవకే అంకితమైన వాడినని తెలంగాణలోని ప్రతి మండలంలో తిరిగనాని పట్టభద్రులు సమస్యను తెలిసినా వాడిగా వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. గత ప్రభుత్వాలు ఎన్నో హామీలు ఇచ్చి ఇటు ప్రజలను పట్టబద్రులను మోసం చేశాయని అన్నారు పట్టభద్రులకు అందుబాటులో ఉండేవాడినని ప్రతి సమస్యకు తనదైన శైలిలో పరిష్కారానికి కృషి చేస్తానని వేల కోట్లు సంపాదించడానికి సంపాదించిన దాచిపెట్టుకోవడానికి రావడం లేదని అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీగా తనని గెలిపిస్తే, తన జీతం తీసుకోబోనని తనకు వచ్చే జీతం మొత్తాన్ని పట్టభద్రులకే ఖర్చు చేస్తానని అన్నారు. మార్పు చేసి చూపెడతానని ప్రణాళిక బద్ధంగా ఒక లక్ష్యంతోనే ముందుకు వస్తున్నానని యువత ఒక్కసారి ఆలోచన చేసి పట్టభద్రుల ఎలక్షన్లలో అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

### దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం

# చిత్తశుద్ధితో కృషి చేస్తుంది

- **వైకల్యాన్ని జయించే దివ్య శక్తి దివ్యాంగులకే ఉంటుంది**
- **ప్రభుత్వం ఇవ్వబోయే ఇందిరమ్మ ఇండ్లలో దివ్యాంగులకు ప్రాధాన్యత కల్పిస్తుంది**
- **దివ్యాంగ పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, ఫిబ్రవరి2 (నినాదం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తుందని, దివ్యాంగులకు దైవం తరఫున దివ్య శక్తి ఉంటుందని, వైకల్యాన్ని జయించి రెట్టింపైన ఆత్మవిశ్వాసంతో బ్రతకడం కేవలం దివ్యాంగులకే సాధ్యమని సూడా చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నగరంలోని కళాభారతిలో ఆదివారం జరిగిన దివ్యాంగుల పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్యతో కలిసి సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని పరిస్థితుల్లో అంగవైకల్యం కలిగినప్పటికీ దానిని భర్తీ చేసేందుకు ఆత్మవిశ్వాసం తో పాటు ఏదో ఒక రంగంలో ప్రతిభను భగవంతుడు ప్రసాదిస్తాడన్నారు. పాటలైనా ఆటలైన ఎలాంటి నైపుణ్యాలను ప్రదర్శించిన ప్రకృతి ప్రసాదించిన వరం లాగా సకలాంగులను మైమరిపించే విధంగా అబ్బురపరిచే ప్రతిభ ఉంటుందన్నారు. అన్ని ఉండి కూడా ఆత్మవిశ్వాసం లేకుంటే శూన్యమన్నారు. ఆత్మవిశ్వాసంతో బ్రతికే వారిలో దివ్యాంగులు ముందంజలో ఉంటారని వైకల్యాన్ని జయించి సమాజంలో దివ్యాంగుల పాత్ర గొప్పదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్న నేపథ్యంలో ఇందులో దివ్యాంగులకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించడం ప్రభుత్వ పారదర్శకతకు సంకేతమన్నారు. దివ్యాంగులను అన్ని రంగాల్లో ఆదుకోవడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అన్ని సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యతనిస్తూ, సమాన హక్కులు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. సంక్షేమ పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలను కడుపులో పెట్టుకొని తల్లి వలె చూసుకుంటుందన్నారు. వికలాంగులకు రూ.4000పెన్షన్ సౌకర్యంతో పాటు ఉచిత ప్రయాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన మాదిరిగా త్వరలో అమలు చేయబోతుందన్నారు. మీకు ఏఇబ్బంది వచ్చినా..ఎలాంటి సమస్యలు ఉన్నా నేనున్నానంటూభరోసా కల్పించి, సుడా కార్యాలయానికి వచ్చి తన సేవలను వినియోగించు కోవాలని, చైర్మన్ నరేందర్ రెడ్డి చెప్పగానే దివ్యాంగులు కరతాల ధ్వనులతో ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# రాంచరణ్ అభిమానులకు ఎస్ థమన్ సారీ..

### - గేమ్ ఛేంజర్ గురించి ఏం చెప్పాడంటే..?



గ్లోబల్ స్టార్ రాంచరణ్ టైటిల్ రోల్ పోషించిన చిత్రం గేమ్‌ఛేంజర్ శంకర్ దర్శకత్వం వహించిన ఈ మూవీలో బాలీవుడ్ భామ కియారా అద్వానీ, రాజోలు భామ అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషించారు. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు నిర్మించగా.. ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించాడు. జనవరి 10న ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాల మధ్య గ్రాండ్‌గా విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. గేమ్ ఛేంజర్ ఓఎస్టీ కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు సారీ చెప్పాడు థమన్ . దీనిక్కారణం ముందుగా ప్రకటించిన ప్రకారం గేమ్ ఛేంజర్ ఓఎస్టీ (ఒరిజినల్ సౌండ్ ట్రాక్) ఫిబ్రవరి 1న విడుదల కావాల్సింది.. కానీ ఆలస్యమైంది. ఈ నేపథ్యంలో ఆశగా చూస్తున్న అభిమానులకు థమన్ సారీ చెబుతూనే.. ఓఎస్టీ ఎప్పుడొస్తుందో చెప్పేశాడు. గేమ్ ఛేంజర్ ఓఎస్టీని ఇవాళ సాయంత్రం 6 :30 గంటలకు లాంచ్ చేయనున్నట్టు ప్రకటించాడు. అంతేకాదు ఓఎస్టీ 16 ట్రాక్స్‌తో ఉంటుందని, వాటిలో అప్పన్న పాత్ర చుట్టూ వచ్చే ట్రాక్ తనకు చాలా ఇష్టమని కూడా చెప్పాడు. ఈ అప్‌డేట్‌తో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు అభిమానులు. ఈ చిత్రంలో నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ యాక్టర్ హ్యారీ జోష్, ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రల్లో నటించారు.

# అబ్బాయిల్లో .. ఏం నచ్చుతుందంటే..



అక్క జాహ్నవి కపూర్ నాకు ఒకరకంగా తల్లిలాంటిది. ఆమె నా పట్ల అనుక్షణం ప్రేమతోనే ఉంటుంది. చిన్నదాన్ని కాబట్టి నేను కాస్త అల్లరి చేసినా అదే ప్రేమను కనబరుస్తుంది. నా ఆలోచనలు, ఆనందాన్ని ఎప్పుడూ ప్రోత్సహిస్తుంది  అలనాటి అందాలతార శ్రీదేవి పెద్ద కూతురు జాహ్నవి కపూర్ మాత్రమే కాదు.. ఇప్పుడు ఆమె రెండో కూతురు ఖుషీకపూర్ కూడా హీరోయిన్‌గా అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు రంగం సిద్ధం చేసుకుంది. ఇప్పటికే ఆమె తొలి చిత్రం 'ది ఆర్చీస్' (2023) విడుదల కాగా, తాజాగా 'లవ్‌యప' విడుదలకు సిద్ధమయ్యింది. ఇది తమిళంలో సూపర్‌హిట్ అయిన 'లవ్ టుడే'కు రీమేక్. ఈ సందర్భంగా కపూర్ బ్యూటీ చెబుతున్న కబుర్లివి... ప్రేమను పంచుతుంది... అక్క జాహ్నవి కపూర్ నాకు ఒకరకంగా తల్లిలాంటిది. ఆమె నా పట్ల అనుక్షణం ప్రేమతోనే ఉంటుంది. చిన్నదాన్ని కాబట్టి నేను కాస్త అల్లరి చేసినా అదే ప్రేమను కనబరుస్తుంది. నా ఆలోచనలు, ఆనందాన్ని ఎప్పుడూ ప్రోత్సహిస్తుంది. బోలెడు సలహాలిస్తుంది. మా నాన్న (బోనీ కపూర్) కూడా ఎల్లవేళలా మమ్మల్ని సురక్షితంగా, సంతోషంగా ఉండేలా చూస్తాడు. అసాధ్యా లను సుసాధ్యా లుగా ఎలా మార్చు కోవచ్చో నేను ఆయన నుంచే నేర్చుకున్నా.



## కార్తీ, అరవింద్ స్వామి సత్యం సుందరంను థియేటర్‌లో మిస్సయ్యారా..?



కోలీవుడ్ స్టార్ యాక్టర్లు కార్తీ అరవింద్ స్వామి లీడ్ రోల్స్‌లో నటించిన కోలీవుడ్ ప్రాజెక్ట్ మెయ్యళగన్ 96 ఫేం ప్రేమ్ కుమార్ సీ దర్శకత్వం వహించిన ఈ మూవీ తెలుగులో 'సత్యం సుందరం' పేరుతో విడుదలైంది. తమిళంలో 2024 సెప్టెంబర్ 27న విడుదల కాగా.. తెలుగు రాష్ట్రాల్లో సెప్టెంబర్ 28న గ్రాండ్‌గా విడుదలైంది. విడుదలైన చాలా కేంద్రాల్లో సూపర్ హిట్ టాక్‌తో స్క్రీనింగ్ అయింది. ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. థియేటర్లు, ఓటీటీలో సినిమా చూడలేకపోయిన వారి కోసం ఆసక్తికర అప్‌డేట్ తెరపైకి వచ్చింది. ఈ మూవీ ఇక టీవీలో సందడి చేసేందుకు రెడీ అయింది. తాజా సమాచారం ప్రకారం సత్యం సుందరం స్టార్ మాలో ఫిబ్రవరి 9న (ఆదివారం) సాయంత్రం 6 గంటలకు ప్రీమియర్ కానుంది. ఇక సినిమా ప్రేక్షకులకు ఎలా కనెక్ట్ అవుతుందనేది ఆసక్తికరంగా మారింది. కార్తీ, అరవింద్‌స్వామి మధ్య అనుబంధం నేపథ్యంలో భావోద్వేగపూరిత, సరదా సన్నివేశాలతో సాగే సినిమా మరి టీవీలో ఎలాంటి స్పందన రాబట్టుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. ఈ మూవీని హోం బ్యానర్ 2డీ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై సూర్య- జ్యోతిక రాజశేఖర్ కర్పూరసుందరపాడ్యన్‌తో కలిసి సంయుక్తంగా నిర్మించారు. ఈ మూవీలో రాజ్ కిరణ్, శ్రీదివ్య, స్వాతి, దేవదర్శిణి, జయప్రకాశ్, శ్రీరంజిని ఇతర కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి 96 ఫేం గోవింద్ వసంత సంగీతం అందించాడు.


# ఇంటివాడైన విక్రమ్ వీర ధీర సూరన్ డైరెక్టర్

**- వెడ్డింగ్‌లో సందడి చేసిన టాప్ సెలబ్రిటీలు వీళ్లే**



సిద్దార్థ్ నటించిన చిన్నా సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యాడు కోలీవుడ్ యంగ్ డైరెక్టర్ ఎస్‌యూ అరుణ్ కుమార్ ప్రస్తుతం విక్రమ్ హీరోగా నటిస్తోన్న వీర ధీర సూరన్ సినిమాను డైరెక్ట్ చేస్తున్నాడు. ప్రొఫెషనల్‌గా నిలదొక్కుకునే ప్రయత్నంలో ఉన్న ఈ టాలెంటెడ్ డైరెక్టర్ వ్యక్తిగత జీవితంలో కీలక ముందడుగు వేశాడు. ఎస్‌యూ అరుణ్‌కుమార్ వివాహం మధురైలో ఏర్పాటు చేసిన ఈవెంట్‌లో ఘనంగా జరిగింది. కుటుంబసభ్యులు, స్నేహితులు, ఇండస్ట్రీ ప్రముఖుల సమక్షంలో సతీమణితో కలిసి ఏడడుగులు వేశాడు ఎస్‌యూ అరుణ్ కుమార్. ఈ వేడుకకు తెలుగు, తమిళంలో సూపర్ ఫ్యాన్ బేస్ ఉన్న టాప్ సెలబ్రిటీలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. విక్రమ్, సిద్దార్థ్, విజయ్ సేతుపతి, ఎస్ జే సూర్య, వీర ధీర సూరన్ హీరోయిన్ దుషారా విజయన్, డైరెక్టర్ విఘ్నేశ్ శివన్‌తోపాటు పలువురు ప్రముఖులు ఈవెంట్‌కు హాజరయ్యారు. ఈ సెలబ్రిటీలంతా ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తున్న ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతున్నాయి. వీర ధీర సూరన్ మార్చి 27న విడుదల కానుంది. ఈ చిత్రాన్ని ఏపీలో శ్రీలక్ష్మి మూవీస్, తెలంగాణలో ఎన్‌వీఆర్ బ్యానర్లు విడుదల చేయనున్నాయి. ఈ చిత్రంలో కోలీవుడ్ భామ దుషారా విజయన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ ఎస్‌జే సూర్య, పాపులర్ మలయాళ నటుడు సూరజ్ వెంజరమూడు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## ఫిబ్రవరి.. జిమ్ సెషన్ స్టిల్‌తో నాని ఇచ్చిన హింట్ ఇదే



టాలీవుడ్ న్యాచురల్ స్టార్ నాని బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి దసరా ఫేం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో నటిస్తోన్న ది ప్యారడైజ్ టైటిల్‌తో వస్తోంది. హింస, రక్తపాతం, తుపాకులు. గ్లోరీ, ఒక మనిషి.. అంటూ ఇప్పటికే నాని- శ్రీకాంత్ ఓదెల టీం విడుదల చేసిన లుక్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. తాజాగా జిమ్ సెషన్‌లో చెమటోడుస్తున్నాడు నాని. ఈ స్టిల్‌ను షేర్ చేస్తూ ఫిబ్రవరి అంటూ క్యాప్షన్ ఇచ్చాడు. లాంగ్ హెయిర్, కండలు తిరిగిన దేహంతో కనిపిస్తున్న నాని ది ప్యారడైస్ సినిమా కోసం ఇలా వర్కవుట్ సెషన్‌లో ఉన్నాడంటూ అందరూ తెగ చర్చించుకుంటున్నా రు.ఈ మూవీని ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌లో దసరా ఫేం సుధాకర్ చెరుకూరి తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు మెయిన్ విలన్‌గా కనిపించబోతున్నాడని వార్తలు రాగా.. దీనిపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఇంతకీ ఈ చిత్రంలో నాని ఎలాంటి పాత్రలో చూపించబోతున్నది మాత్రం ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది. నాని మరోవైపు హిట్ ఫేం శైలేష్ కొలను డైరెక్షన్‌లో మూడో పార్ట్ హిట్ 3 కూడా చేస్తున్నాడని తెలిసిందే. ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది.

# నాగచైతన్య తండేల్ మాస్ జాతర

**ఫోకస్ అంతా అల్లు అర్జున్ స్పీచ్‌పైనే.. !**



టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య కాంపౌండ్ నుంచి వస్తోన్న తాజా ప్రాజెక్ట్ తండేల్ చందూమొండేటి డైరెక్షన్‌లో రొమాంటిక్ డ్రామా ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రంలో సాయిపల్లవి హీరోయిన్‌గా నటిస్తోంది. ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. తండేల్ మాస్ జాతర ఈవెంట్ నేడు హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో జరుగనుందని తెలిసిందే. ఈవెంట్‌కు అల్లు అర్జున్ ముఖ్య అతిథిగా రాబోతున్నాడు. కాగా గతేడాది డిసెంబర్ 4న రాత్రి ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్‌లో పుష్ప 2 ది రూల్ బెనిఫిట్ షో నేపథ్యంలో అల్లు అర్జున్ రాక సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ (9)కు గాయలయ్యాయని తెలిసిందే. ఈ ఘటనలో అరెస్టైన అల్లు అర్జున్ బెయిల్‌పై విడుదల కూడా అయ్యాడు. మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం కూడా ప్రకటించి అండగా ఉంటామని హామీ కూడా ఇచ్చింది బన్నీ టీం. కాగా తండేల్ మాస్ జాతర ఈ ఘటన తర్వాత జరుగుతున్న ఈవెంట్ కావడం.. అందులోనా అల్లు అర్జున్ చీఫ్ గెస్ట్‌గా వెళ్తుండటంతో బన్నీ స్పీచ్ ఎలా ఉండబోతుందని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా వస్తోన్న ఈ మూవీని గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తండేల్ నాగచైతన్య-చందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో సినిమా ఇది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741